WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

Telangana

తెలుగు దినపత్రిక

హైదరాబాద్
శనివారం 22 మార్చి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 80
పేజీలు: 08 | వెల: రూ.2:00



## ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

తొలిరోజే అధికారుల నిర్లక్ష్యం
ఒక ప్రశ్నా పత్రానికి బదులు మరో పత్రా పత్రం
పదో తరగతి విద్యార్థులు షాక్..
రెండుగంటల సమయం వృథా
విచారణకు ఆదేశించిన కలెక్టర్
మంచిరాల జిల్లాలో ఘటన

హైదరాబాద్,మార్చి21(సాక్ష్యం): రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా

మిగతా 2 లో..



## ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ప్రారంభం
సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,మార్చి21(సాక్ష్యం): రాష్ట్రంలోని తెల్ల రేషన్‌కార్డుదారులకు ఉగాది నుంచి రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. ఉగాది రోజున హుజూర్ నగర్ నియోజకవర్గంలో సన్నిబియ్యం

మిగతా 2 లో..

# ఆర్థిక క్రమశిక్షణ లేకుండా అడ్డగోలు అప్పులు

### గత పది సంవత్సరాలు అప్పులు చేసింది

- మొత్తం రూ.16.70లక్షల కోట్లు ఖర్చు చేసింది
- అసెంబ్లీ ఆమోదం లేకుండా రూ.2.30లక్షల కోట్లు ఖర్చు
- పదేళ్లలో రుణమాఫీని పూర్తి చేయలేదు
- 4 నెలల్లోనే రూ.27 వేల కోట్లు రుణాలు మాఫీ చేశాం
- ఆరు గ్యారంటీలకే రూ.56.80 వేల కోట్లు
- అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చకు సమాధానం ఇచ్చిన భట్టి



హైదరాబాద్,మార్చి21(సాక్ష్యం): మాజీ సీఎం కేసీఆర్ సారథ్యంలోని గత ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ లేకుండా అడ్డగోలుగా అప్పులు తెచ్చిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం మొత్తం రూ. 16.70లక్షల కోట్లు ఖర్చు చేసిందని, ఆ మొత్తంతో ఏం నిర్మించారని ప్రశ్నించారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా శాసన సభలో ప్రసంగించిన ఆయన గత ప్రభుత్వ పాలనా తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రూ. 16.70లక్షల కోట్లతో నాగార్జున సాగర్ నిర్మించారా? ఎస్ఆర్ఎస్పీ నిర్మించారా? ఓఆర్ఆర్ నిర్మించారా? ఎయిర్‌పోర్టు నిర్మించారా? అని భట్టి విక్రమార్క ప్రశ్నించారు. కాళేశ్వరానికి మాత్రమే రూ.లక్ష కోట్లు ఖర్చు చేశారని, అదీ

మిగతా 2 లో..



# మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వండి

### ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు నాబార్డ్ చైర్మన్‌ను కోరిన సీఎం రేవంత్

హైదరాబాద్,మార్చి21(సాక్ష్యం): మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాబార్డ్ చైర్మన్‌ను కోరారు. కో-ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలని, కొత్తగా మరిన్ని కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని నాబార్డు చైర్మన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శుక్రవారం నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ భేటీ అయ్యారు. ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని నాబార్డు చైర్మన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. స్వయంసహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని సీఎం కోరారు. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి అడిగారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నాబార్డు స్కీమ్స్ నిధులు మార్చి 31వ తేదీలోగా ఉపయోగించుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబార్డు చైర్మన్ ప్రతిపాదించారు. ఈ సమావేశంలో నాబార్డు ప్రతినిధులతో పాటు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

# అబద్ధాలతో పాలన సాగిస్తున్న రేవంత్ సర్కార్

### ఉచితంగా ఎల్ఆర్ఎల్ చేస్తామని మాటతప్పిన రేవంత్

- రైతు రుణమాఫీలోనూ మోసాలు
- అందరికీ అందని రైతు భరోసా సాయం
- శాసనసభ చర్చల్లో మాజీమంత్రి హరీశ్‌రావు
- అప్పులు ఘనం.. అభివృద్ధి శూన్యం
- మండల వద్ద ప్లకార్డులతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన



హైదరాబాద్,మార్చి21(సాక్ష్యం): రేవంత్‌రెడ్డి సర్కార్ చెప్పేవన్నీ అబద్ధాలేనని, వారు ఒకటి చెప్తే ఇంకోటి చేస్తారని.. రాష్ట్రంలో గందరగోళ పరిస్థితి ఉందని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఎన్నికల ముందు మార్పు పేరుతో వాగ్దానాలు ఇచ్చారని, ఎన్నికల తర్వాత ఆ వాగ్దానాలను ఏమార్చరని అన్నారు. ఎన్నికల ముందు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామన్నారని, ఇప్పుడేమో ఎల్ఆర్ఎస్ కోసం ప్రజల నుంచి ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రుణమాఫీకి రూ. 31 వేల కోట్లు సమీకరించుకున్నట్లు చెప్పారని, రూ. 20 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసినట్లు ఒప్పుకున్నారని వెల్లడించారు. శాసన సభలో బడ్జెట్‌పై చర్చను హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ఏడాది బడ్జెట్ రూ. 2 లక్షల 91 వేల 159 కోట్లు అని గొప్పగా చెప్పుకున్నారు. ఇవి అవాస్తవిక అంచనాలని నేను ఆనాడే చెప్పాను. వారు కాదు పొమ్మన్నరు. రివైజ్డ్ ఎస్టిమేషన్‌లో రూ. 27 వేల కోట్లు తక్కువ చేసి చూపారు. ముఖ్యమంత్రేమో రూ. 60 నుంచి రూ. 70 వేల కోట్లు తక్కువగా వస్తాయని స్వయంగా చెప్పారు. అంటే అంచనా అవాస్తవం అని తేలిపోయింది. ఈ కొటేషన్ ఎవరు చెప్పారోగానీ కాంగ్రెస్ కోసమే చెప్పారు.

మిగతా 2 లో..

## రోడ్లపై హరీష్‌రావు గొప్పలు

బీఆర్ఎస్ హయాంలో గ్రామాలకు పెద్ద ఎత్తున రోడ్లు
వికారాబాద్ జిల్లాలో రోడ్లు లేక పిల్లను ఇవ్వడం లేదన్న స్పీకర్
దిమ్మతిరిగి షాక్‌కు గురైన హరీష్‌రావు
గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లకే రోడ్లు వేశారన్న కోమటిరెడ్డి
బడ్జెట్‌పై చర్చలో పరస్పర విమర్శలు
హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు

హైదరాబాద్,మార్చి21(సాక్ష్యం): వికారాబాద్ జిల్లాలో రోడ్లు లేక, గ్రామాల్లో పిల్లలు ఇవ్వలేని దస్థితి ఉందని స్పీకర్ ప్రసాదరావు ముక్తసరిగా చేసిన వ్యాఖ్య.. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోడ్ల గురించి మాట్లాడిన హరీష్ రావుకు షాక్ తగిలినట్లు అయ్యింది. బడ్జెట్ చర్చలో హరీష్ రావు మాట్లాడుతూ..బిఆర్ఎస్ హయాంలో ప్రతి గ్రామానికి, మండలానికి రోడ్డుల వేశామని అన్నారు. తమ ప్రభుత్వం గ్రామీణ రోడ్లకు అధికంగా ఖర్చుచేసిందని

మిగతా 2 లో..

## సీఎంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల భేటీ

- అభివృద్ధి పనుల గురించి మాట్లామన్న హరీష్‌రావు
- మెడికల్ సీట్లు పెంచాలని కోరిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

హైదరాబాద్,మార్చి21(సాక్ష్యం): తెలంగాణ అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు, పద్మారావు కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో అరగంటకు పైగా ఇద్దరు భేటీ అయ్యారు. ఇక, సమావేశం తర్వాత మాజీ మంత్రి హరీష్ రావు, పద్మారావు మీడియాతో చిట్ చాట్ చేశారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఉన్న సమస్య కోసం సీఎం దగ్గరకు వెళ్ళాం.. మేము వెళ్లేసరికి సీఎం రూమ్ నిండా మంది ఉన్నారు.. 15 నిమిషాల పాటు రేవంత్ రెడ్డితో ఏమి మాట్లాడలేదు.. ఆ తర్వాత పద్మారావు నియోజకవర్గంలో కేసీఆర్ మంజూరు చేసిన హై స్కూల్, కాలేజీ పనులను

మిగతా 2 లో..

# రాజకీయ లబ్దికోసమే హిందీ వివాదం

- హిందీ ఏ భాషకూ వ్యతిరేకం కాదు
- తమిళంలో మెడికల్, ఇంజనీరింగ్ విద్య మా లక్ష్యం
- కాశ్మీర్‌లో పరిస్థితులు దారికొస్తున్నాయి
- ఉగ్రవాద నిర్మూలనలో రాజీపడే ప్రసక్తిలేదు
- రాజ్యసభలో హోంమంత్రి అమిత్ షా వెల్లడి



న్యూఢిల్లీ,మార్చి21(సాక్ష్యం): రాజకీయంగా లబ్ధి పొందేందుకు, అవినీతిని దాచి పెట్టేందుకే కొన్ని పార్టీలు భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా దుయ్యబట్టారు. భాష పేరిట ఇప్పటికే దేశంలో చాలా వరకు విభజన వచ్చిందని, ఇకపై ఎంతమాత్రం జరగబోదని రాజ్యసభలో వ్యాఖ్యానించారు. దక్షిణాది భాషలకు కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకమని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అమిత్‌షా మండిపడ్డారు. అలాగైతే తాను గుజరాత్ నుంచి, నిర్మలా సీతారామన్ తమిళనాడు నుంచి

మిగతా 3 లో..

## తెలంగాణలో ఆన్‌లైన్ గేమింగ్ బ్యాన్

సైబర్ సెక్యూరిటీ అడిషనల్ ఎస్పీ వెల్లడి
133 బెట్టింగ్ ప్లాట్‌ఫామ్స్‌కు నోటీసులు
బెట్టింగ్ ప్రమోషన్‌లో దూకుడుపెంచిన పోలీసులు
108 బెట్టింగ్ యాప్స్ బ్లాక్

హైదరాబాద్,మార్చి21(సాక్ష్యం): తెలంగాణలో ఆన్‌లైన్ గేమింగ్‌ను బ్యాన్ చేశారు. బెట్టింగ్ యాప్స్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్యపై సరైన క్లారిటీ లేదని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అడిషనల్ ఎస్పీ ప్రసాద్ అన్నారు. 2017 గేమింగ్ యాక్ట్ ప్రకారం తెలంగాణాలో ఆన్‌లైన్ గేమింగ్ బ్యాన్ అయింది.. మొత్తం 108

మిగతా 3 లో..



# ఢిల్లీ హైకోర్టు జడ్జి వర్మ నివాసంలో నోట్ల కట్టలు

### అగ్నిప్రమాద సమయంలో గుర్తించిన సిబ్బంది
### ఐటి అధికారులకు సమాచారం ఇచ్చి కట్టలు స్వాధీనం
### ఆలస్యంగా వెలుగుచూసిన ఘటనపై కొలీజియం విచారణ

న్యూఢిల్లీ,మార్చి21(సాక్ష్యం): ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ అధికార నివాసంలో నోట్లకట్టలు వెలుగు చూడడం కలకలం రేపుతోంది. ఈ క్రమంలో ఆయనను బదిలీ చేయడంతో పాటు అంతర్గత విచారణకు కొలీజియం నిర్ణయించింది. అగ్ని ప్రమాదం సమయంలో వెలుగు చూసినట్లుగా పేర్కొంటున్న భారీ నోట్ల కట్టల ఘటనపై సుప్రీం కోర్టు కొలీజియం శుక్రవారం ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించింది.

జస్టిస్ వర్మ నివాసంలో భారీ అగ్ని ప్రమాదం దరిమిలా భారీగా నగదు కట్టలు బహిర్గత కావడం గురించి ప్రభుత్వ అధికారులు కొందరు సమాచారం అందజేసిన తరువాత సర్వోన్నత న్యాయస్థానం కార్యోన్ముఖం

మిగతా 3 లో..



## తెలంగాణలో వడగళ్ల వానలు

- వాతావరణ కేంద్రం హెచ్చరిక
- పలు జిల్లాల్లో వడగళ్ల వాన
- హైదరాబాద్‌లో భారీగా కురిసిన వాన



హైదరాబాద్,మార్చి21(సాక్ష్యం): తెలంగాణలోని పలు చోట్ల ఉరుములు మెరుపులు, వడగళ్లతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇదే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. ఆదివారం కొన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉండొచ్చని అంచనా వేసింది. కాకపోతే, ఈదురు గాలులు మాత్రం

మిగతా 3 లో..

# సంపాదకీయం

## దక్షిణాధిపథ్య రాజకీయం !

దక్షిణ రాష్ట్రాల్లో పాగా వేయలన్నది బిజెపి ఆశ..దాన్ని డ్డుకోవాలన్నది డిఎంకె తదిర ప్రాంతీయ పార్టీల వ్యూహం. అందుకే తొలుత హిందీ వ్యతిరేకతతో మొదలైన యుద్ధం ఇప్పుడు డీ లిమిటేషన్ వ్యవహారం తెరపైరకి తెచ్చారు. నిజానికి డీ లిమిటేషన్ వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదు. అయితే రాజకీయం కనుక రచ్చ చేయాలన్నదే రాకీయ పార్టీల లక్ష్యం. మొన్న పార్లమెంట్ ఎన్నిల్లో బిజెపి కోరుకున్న 400 మార్కును దాటలేక పోయారు. దీంతో కొత్త వ్యూహాలను అమలు చేసేందుకు సిద్దం అవుతారని అందరికీ తెలుసు. బిజెపిని అధికారం నుంచి తొలగించకుండా పక్కాగా ప్లాన్ చేయడమెలా అన్నది మోడీ ద్వయానికి బాగా తెలుసు. అందుకే వారు దక్షిణాది వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ఉత్తరాదిలో రాముడు రక్షిస్తాడన్న ధీమా వచ్చేసింది. రామనామం ఉత్తరాదిలో ఊపేస్తోంది. అనన్య సాధ్యమైన అయోధ్య సాకారం అయ్యింది. దీంతో ఉత్తరాదిలో బిజెపికి తిరుగులేదన్న విధంగా పరిస్థితులు ఉన్నాయి. కానీ దక్షిణాది పరిస్థితి వేరు. కర్నాటక కూడా చేజారిపోయింది. తెలంగాణలో వచ్చిన అవకాశాన్ని చేజేతులా జారవిడుచుకున్నారు. తెలంగాణలో 17 సీట్ల కోసం పోటీపడి 8సీట్లు సాధించారు. ఇదే తరహాలో మిగతా రాష్ట్రాల్లోనూ గెలవాల్సి ఉంది. ఒడిషాలో అధికారం చేపట్టారు. అందుకే తమిళనాడు, కర్నాటక, కేరళ, తెలంగాణల్లో పట్టు సాధించేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. దక్షిణాదిని గుప్పిట పెట్టుకోవాలని పట్టుదలగా ఉన్నారని కనిపిస్తోంది. తాజాగా కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ దారికొచ్చారు. మోడీని, ఆయన విదేశాంగ విధానాన్ని సమర్థిస్తున్నారు. ఇలా కొందరు నేతలతో బిజెపిని పొగిడించుకోవడం కూడా ఓ ఎత్తుగడే. తమిళనాట అన్నాడిఎంకె దూరమైనా చిన్నాచితక పార్టీలతో జతకట్టారు. గవర్నర్‌గా ఉన్న తమిళసై మళ్లీ రాజకీయ అరంగేట్రం చేసినా ఫలితం దక్కలేదు. అయితే అన్నామలై అక్కడ గట్టిగానే పోరాడుతున్నారు. బిజెపిని ముందునుంచి ప్రజలు ఉత్తరాది పార్టీగానే గుర్తిస్తూ వచ్చారు. అయితే దానిని తిరగరాస్తూ కర్నాటకలో కాలుమోపారు. కానీ స్థానిక నాయకత్వం నిర్లక్ష్యం, అవినీతి కారణంగా గత అసెంబ్లీ మూల్యం చెల్లించుకోక తప్పలేదు. బిజెపి జాతీయవాదానికి దేశవ్యాప్త ఆమోదం కోసం యత్నిస్తోంది. భారతదేశంలో బిజెపి అంతటా విస్తరించిందని చెప్పుకోవడం కూడా అవసరం. అందుకే విజయం కోసం భారతీయ జనతాపార్టీ తీవ్రంగా యత్నిస్తోంది. గత పదేళ్ల బిజెపి పాలనా కాలం తీసుకుంటే అన్ని రాష్ట్రాల్లో విస్తరించేందుకు చేయని ప్రయత్నం లేదు. కేవలం నినాదాలకే పరిమితం కాకుండా అభివృద్ధి, సెంటిమెంట్ ఎజెండాలను కలుపుకుని ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈశాన్యంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధికి పెద్దపీట వేసింది. బెంగాల్ లోను, దక్షిణ రాష్ట్రాల్లో గెలుపు కోసం బూత్‌లెవల్ కార్యాచరణను అమలు చేస్తోంది. క్షేత్రస్థాయి నుంచి పనిచేసుకుంటూ పథకం ప్రకారం బలాన్ని పెంచుకోగలిగిన శక్తిని బీజేపీ ప్రదర్శిస్తోంది. కార్యశీలురైన నాయకులు, కార్యకర్తలు దండిగా ఉన్నారు. ఫలితాలు ఎట్లా ఉన్నా, వారు అలుపెరగకుండా ప్రయత్నాలన్ని చేస్తూనే ఉన్నారు. కర్ణాటక అపజయం బీజేపీకి కొత్తేమీ కాదు. పొత్తులతోనో, ఫిరాయింపులతోనో బీజేపీ కర్ణాటకలో ఒకటి రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు ఒక మైనర్ భాగస్వామిగా అయినా ప్రభుత్వంలో ఉన్నది. తెలంగాణలో తగినంత ఉనికితో ఎప్పటి నుంచో సత్తా చాటుతోంది. గత పార్లమెంటు ఎన్నికలలో 8 స్థానాలతో, సుమారు 20 శాతం ఓట్లతో తన ఉనికిని విస్తరించుకోగలిగింది. కేరళలో 2016లో ఒక ఎమ్మెల్యేను గెలిపించుకున్న బీజేపీ, 2021లో 11 శాతానికి పైగా ఓట్లను సంపాదించింది. అక్కడక్కడా ఉనికిలో ఉన్నప్పటికీ దక్షిణాది ఇంకా పట్టుబడలేదన్న లోటు మాత్రం బీజేపీకి ఉన్నది. దక్షిణాదిలో విస్తరించాలన్న ఆకాంక్ష బీజేపీకి, మోదీకి అంతిమలక్ష్యంగా మారింది. అందుకే దక్షిణాదిపై ఎక్కువగా దృష్టి సారించారు. తమిళనాట చెలరేగుతున్న నిరసలు, ఉద్యమాలను తమకు అనుకూలంగా మలచుకుంటున్నారు. హిందీ వ్యతిరేకతను ప్రజలే ఛీత్కరించుకునేలా చేస్తున్నారు. డీలిమిటేషన్ కారణంగా ఉత్తరాదిలో మరిన్ని సీట్లు పెరిగే అవకాశమున్నట్లు డిఎంకు తదితర పార్టీలు ఆందోళన చెందుతున్నాయి. తమిళనాడు, కేరళల్లో ప్రస్తుతానికి పరిస్థితి ఆశాజనకంగా ఉంది. మోడీ వ్యక్తిగత ఛరిష్మా కూడా పనిచేస్తోంది. ఆ రెండు రాష్ట్రాల్లో గతం కంటే ఓట్లు, సీట్లు పెంచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. కర్ణాటకలో ఇప్పటికే కాంగ్రెస్ పాలన మీద విముఖత కలిగిందన్న ప్రచారం మొదలయ్యింది. గతంలో ఉన్న బలాన్ని నిలుపుకోవడం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, జనసేన, బీజేపీ కూటమి ఏర్పాటు కావడంతో అక్కడ విజయం సాధించడం ద్వారా కొంత పట్టు నిలుపుకుంది. పవన్ కళ్యాణ్ పేరుకు జనసేనానిగా ఉన్నా, ఆయన ఆశలు,ఆశయాలు బిజెపితో పెనవేసుకుంటున్నాయి. ఆయన వీరికి తురుపుముక్కగా ఉంటారనడం లో సందేహం లేదు. ఈ కలయిక దీర్ఘకాలికంగా బీజేపీ విస్తరణ ప్రయత్నాలకు తోడ్పడగలదు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభావం గణనీయంగానే పెరిగింది. ఇప్పుడది ఆ పార్టీకి కీలకమయిన విజయం అవుతుందని భావిస్తోంది. తెలంగాణలో అధికప్రభావం చూపగలిగితే కనుక, బీజేపీ వెంటనే రెండో స్థానానికి, అతి త్వరలో అధికారస్థానానికి చేరుకోగలుగుతుంది. దక్షిణ భారతదేశంలో తమిళనాడుతో పాటు మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో పాగా కోసం బిజెపి అహరహరం అందుకే కృషి చేస్తోంది. డిఎంకె ఎత్తులకు పైఎత్తులు వేస్తోంది. వారు చేసే డీలిమిటేషన్, హిందీవ్యతిరేక ఆందోళనలను తనకు అనుకూలంగా మలచుకుంటోంది. తమిళనాడులో గత బీజేపీకి ప్రస్తుత బీజేపీకి పూర్తిగా తేడా కనిపిస్తోంది. రాష్ట్ర అధ్యక్షుడిగా అన్నామలై బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి క్షేత్రస్థాయిలో పార్టీ బలపడుతూ వస్తోంది. పాదయాత్రలతో పాటు.. డీఎంకే అవినీతిపై ఆయన ఆరోపణలు చేస్తూ.. ఆధారాలు విడుదల చేశారు. దీంతో డీఎంకే సైతం బీజేపీని టార్గెట్ చేయడం మొదలుపెట్టింది. దీంతో డీఎంకే, అన్నాడీఎంకే మధ్య పోరు.. డీఎంకే, బీజేపీగా అన్నామలై మార్చేశారు. ప్రధాని మోదీ సైతం తమిళనాడుపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇలా కేరళలోనూ ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో బిజెపికి కేంద్రంలో అధికారంలో ఉండడం కలసి వస్తోంది.

## సీఎంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల భేటీ

మొదటిపేజీ తరువాయి..

వెంటనే ప్రారంభించాలి కోరాం.. సీఎం వెంటనే వేం నరేందర్ రెడ్డికి ఓ పేపర్ ఇచ్చి చేయమని చెప్పారు.. పద్మారావు రమ్మన్నాడు అని నేను కూడా వెళ్ళాను అని హరీష్ రావు చెప్పుకొచ్చారు. ఇక, డీ లిమిటేషన్ పై కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో పెట్టిన మీటింగ్ ను బహిష్కరించామని హరీష్ రావు తెలిపారు. చెన్నైలో జరిగే మీటింగ్ కాంగ్రెస్ అర్గనైజ్ చేయట్లేదు అని వెల్లడించారు. డీఎంకే పార్టీ వాళ్ళు పిలిచారు అని మేము వెళ్తున్నాం.. డీఎంకే మాకు ఫ్రెండ్లీ పార్టీ అని పేర్కొన్నారు. అయితే, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై పీసీ ఘోష్ కమిటీ నివేదిక గురించి నాకు తెలియదు.. అది ఎప్పుడు వస్తుందో కూడా నాకు గుర్తు లేదు అని తేల్చి చెప్పారు. అలాగే, వీరితో పాటు మాజీ మంత్రి మల్లారెడ్డి ఫ్యామిలీ సైతం సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. మెడికల్ కాలేజీ సీట్ల పెంపు కోసం ముఖ్యమంత్రిని కలిసినట్లు-తెలిపారు.

# ఆర్థిక క్రమశిక్షణ లేకుండా అడ్డగోలు అప్పులు

మొదటిపేజీ తరువాయి..

కూలిపోయిందని అన్నారు. సింగరేణికి రూ.77 వేల కోట్లు బకాయిలు పెట్టిపోయారని, పది సంవత్సరాల్లో ఏ గ్రామంలోనైనా రెండు పడకగదుల ఇళ్లు నిర్మించారా? అని నిలదీశారు. అసెంబ్లీ ఆమోదం లేకుండా రూ.2.30లక్షల కోట్లు ఖర్చు చేసిన విషయాన్ని స్వయంగా కాగ్ వెల్లడించిందని తెలిపారు.గత ప్రభుత్వం ఏనాడూ నిధులను పూర్తిగా ఖర్చు చేయలేదని, భారీగా బడ్జెట్ పెట్టినా నిధులను పూర్తిగా ఖర్చు చేయలేదని భట్టి ఆరోపించారు. 2016-17లో రూ.8వేల కోట్లు, 2018-19లో రూ.40వేల కోట్లు, 2021-22లో రూ.48వేల కోట్లు, 2022-23లో రూ.52వేల కోట్లకు పైగా, 2023-24లో రూ.58,571 కోట్లు ఖర్చు చేయలేదని, ఓఆర్‌ఆర్‌ను రూ.7వేల కోట్లకే 30 సంవత్సరాల కాలానికి అమ్ముకున్నారని, దొడ్డిదారిన ఓఆర్‌ఆర్, ప్రభుత్వ భూములను అమ్ముకున్నారని విమర్శించారు. తరువాత వచ్చే ప్రభుత్వానికి దక్కాల్సిన ఆదాయాన్ని కూడా ముందే తీసుకున్నారని, కేసీఆర్ నెరవేర్చని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రైతు భరోసా కోసం ఈ బడ్జెట్‌లో రూ.18 వేల కోట్లు కేటాయించామని, ఆరు గ్యారంటీలకే రూ.56.80 వేల కోట్లు కేటాయించామని భట్టి గుర్తు చేశారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా గ్రూప్స్ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామని, పేపర్లు లీక్ కాకుండా గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షలను నిర్వహించామని తెలిపారు. ఉద్యోగాలు భర్తీ చేయడంతో స్వయం ఉపాధి పథకాలు అమలు చేస్తున్నామని, స్వయం ఉపాధి పథకాల కోసమే రూ.25 వేల కోట్లు ఖర్చు చేయనున్నామని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు అప్పులు మాత్రమే చేసిందని, గత ప్రభుత్వం చేసిన అప్పులకే ఏడాది కాలంలో రూ.1.59 లక్షల కోట్లు చెల్లించామని, కొత్తగా చేసిన అప్పుల్లో కేవలం రూ.4 వేల కోట్లు మాత్రమే ప్రభుత్వం వాడుకున్నదని, మిగతా డబ్బంతా బీఆర్ఎస్ చేసిన అప్పులకు వడ్డీలు చెల్లింపులకే సరిపోయిందని వివరించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రుణమాఫీని పూర్తి చేయలేదని, పదేళ్లలో చేసిన రుణమాఫీ రూ.28,053 మాత్రమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 4 నెలల్లోనే రూ.27 వేల కోట్లు రుణాలు మాఫీ చేశామని తెలిపారు.“శాసనసభ ఆమోదం లేకుండా రూ.2.30 లక్షల కోట్లు ఖర్చు చేశారు. ఈ విషయాన్ని స్వయంగా కాగ్ వెల్లడించింది. ఆర్థిక క్రమశిక్షణ లేకుండా అడ్డగోలుగా అప్పులు తెచ్చారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం మొత్తం రూ.16.70 లక్షల కోట్లు ఖర్చు చేసింది. రూ.16.70 లక్షల కోట్లు ఖర్చు చేసిన బీఆర్ఎస్ ఏమి నిర్మించిందని అన్నారు.

# అబద్ధాలతో పాలన సాగిస్తున్న రేవంత్ సర్కార్



మొదటిపేజీ తరువాయి..

ఎన్నికలకు ముందు మార్పు పేరిట వాగ్దానాలు ఇచ్చారు. ఎన్నికలు అయ్యాక ఆ వాగ్దానాలనే ఏమార్చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వడ్డీ లేని రుణాలకు సంబంధించి ఈరోజు వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేసింది లేదు. వడ్డీ లేని రుణాల పరిమితిని గత ప్రభుత్వంలో మేం ఇచ్చిన 5లక్షలకు మించి పెంచింది లేదు. ఇదే శాసనసభలో మేము అడిగిన ప్రశ్నకు సమాధానంగా 5లక్షల వరకే వడ్డీ అందుతుందని ప్రభుత్వమే స్పష్టంగా చెప్పింది. 5లక్షల వరకే వడ్డీ లేని రుణాలు అని మీరే అన్నరు. మళ్లీ మీరే తీసుకున్న మొత్తం రుణానికి వడ్డీ లేని రుణం అని ప్రచారం చేసుకుంటున్నరు. నేను భట్టి గారిని సూటిగా అడుగుతున్నా. మహిళా సంఘాలు తీసుకున్న మొత్తం రుణానికి వీఎల్ఆర్ వర్తిస్తుంది అనే ఉత్తర్వులు ఉంటే చూపండి. లేదా ఈ సభను తప్పుదోవ పట్టించినందుకు, మహిళా లోకాన్ని మోసం చేసిందనందుకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నా. ఎకరానికి రూ.15 వేలు చెల్లిస్తామన్న సంకల్పం ఏమైంది. రైతులు, కౌలు రైతులకు రైతు భరోసా, రైతు బీమా ఇస్తామని చెప్పారు. ఇప్పుడు కౌలు రైతులను రైతులే చూసుకోవాలంటున్నారు. ఈసారి బడ్జెట్‌లో అసలు కౌలు రైతుల ప్రస్తావనే లేదు. మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫామ్స్ కుట్టుకూలీ రూ.50 నుంచి రూ.75కు పెంచి ఇచ్చినట్లు చెప్పారు. రూ.75 కుట్టు కూలీ ఇచ్చిన మహిళా సంఘం పేరు చెప్పాలని లేకపోతే క్షమాపణ చెప్పాలి. ఇందిరమ్మ ఇండ్లకు నిధులు కేటాయించినట్లు చెప్పారు. కాంగ్రెస్ పాలనలో 4.5 లక్షల ఇండ్లు కాదు కాదా.. 4 ఇండ్లు కూడా కట్టలేదు. ఎస్సీ, ఎస్టీల ఇండ్లకు రూ.లక్ష అదనంగా కలిపి రూ.6 లక్షలు ఇస్తామన్నారు. ఈ సారి ప్రసంగంలో రూ.లక్ష మాయమైంది. దళిత, గిరిజనులను ప్రభుత్వం మో సం చేశారు. ఫసల్ బీమాకు రూపాయి ఇవ్వలేదని, ఫసల్ బీమా చేయట్లేదు. జాబ్ క్యాలెండర్.. జాబ్‌లెస్ క్యాలండర్ అయింది. ట్రిపుల్ ఆర్ ఉత్తరభాగానికి మా ప్రభుత్వ హయాంలో అనుమతులు తెచ్చామన్నారు. భూసేకరణకు రూ.1,525 కోట్లు పెట్టామని గత బడ్జెట్‌లో చెప్పారు. ఏడాదైనా ఒక్క ఎకరా సేకరింలేదు, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఆరు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తామని గత బడ్జెట్‌లో చెప్పారు, ఎన్ని ప్రాజెక్టులు పూర్తిచేసి.. ఎంత ఆయకట్టుకు నీళ్లిచ్చారో చెప్పాలి. ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు, పంటలకు బోనస్ ఇస్తామని మోసం చేశారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, విద్యార్థులకు భరోసా కార్డు పేరుతో మోసం చేశారు. ఆదాయం పెంచి హామీలు నెరవేరుస్తామని ఎన్నికలకు ముందు చెప్పారు. కాంగ్రెస్ వైఫల్యం వల్ల రాష్ట్ర ఆదాయంపై ప్రభావం పడింది. రాష్ట్ర ఆదాయం క్షీణిస్తున్న సమయంలో ఏం చేయాలో భట్టి విక్రమార్క చెప్పాలి. ప్రభుత్వ వైఫల్యాలు సరిచేసుకోవాలి లేదా రేవంత్‌రెడ్డి ఫార్ములా ప్రకారం భూములు అమ్మాలి. ఎనుముల వారి పాలనలో ఎన్ని భూములు ఖతం పట్టిస్తారో తెలియదు. గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని వేలం చేయడం ద్వారా రూ.30 వేల కోట్లు రాబట్టాలని నిర్ణయించారు. టీజీఐఐసీ భూములు తాకట్టుపెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారు. హెచ్ఎండీఏ భూములు తాకట్టుపెట్టి రూ.20 వేల కోట్లు అప్పు తెస్తామని చెప్పారు. ఆ రోజు ఫార్మాసిటీకి మేము భూములు సేకరిస్తుంటే ఆ రోజు అక్కడ భట్టి విక్రమార్క, సీతక్క పాదయాత్ర చేసి భూములు ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. 15 నెలల్లోనే లక్షా 50వేల కోట్లు అప్పు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు, రాష్ట్రానికి ఏం మేలు చేసిందో చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. అప్పులపై నాటి బీఆర్ఎస్ పార్టీని విమర్శించి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చేస్తున్నదేమిటో అని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు శాసనమండలి ఆవరణలో వినూత్న నిరసన తెలిపారు. అప్పులు ఘనం.. అభివృద్ధి శూన్యం అంటూ ప్లకార్డులతో నిరసన వ్యక్తంచేశారు. అప్పులు ఆకాశంలో, అభివృద్ధి పాతాళంలో అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. రూ. లక్ష 58 వేల కోట్ల అప్పు చేసి ఎంతమంది మహిళలకు రూ.2500 ఇచ్చారని ప్రశ్నించారు. రూ.లక్ష 58 వేల కోట్ల అప్పు చేసి ఎంతమంది వృద్ధులకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారన్నారు. ఎంత మంది ఆడపిల్లలకు స్కూటీలు ఇచ్చారని, తులం బంగారం ఎంతమందికి ఇచ్చారని నినదించారు. 15 నెలల్లో రూ.1.58 లక్షల కోట్లు అప్పుచేసినా అభిమాత్రం సున్నా అని విమర్శించారు. అనంతరం మండలిలో ప్రతిపక్షనేత మధుసూదనాచారి మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. శాసనమండలిలో ప్రశ్నోత్తరాలు రద్దు చేయడం ఖండిస్తున్నామన్నారు. సభలో ప్రజల సమస్యలు చర్చించడం లేదని, కేవలం బిల్లులు ప్రవేశపెట్టడం పాస్ చేయించుకోవడమే జరుగుతున్నదని మండిపడ్డారు. ప్రశ్నోత్తరాల వల్ల ప్రజల సమస్యలు సభ దృష్టికి వచ్చేవన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. తూతూ మంత్రంగా సభను నడిపిస్తున్నరని, పనిగంటలు తగ్గించారన్నారు. సభలో చర్చించే అవకాశం లేకున్నా ప్రజా క్షేత్రంలో పోరాడుతామని స్పష్టం చేశారు. 15 నెలలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రూ.లక్ష 58 వేల కోట్ల అప్పు చేశామని చెబుతున్నారని, 9 ఏంళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు కేవలం 4 లక్షల 17 వేల కోట్లు అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. రేవంత్ రెడ్డి 15 నెలల్లోనే లక్ష 58 వేల కోట్ల అప్పు చేశారని, పదే పదే ప్రజల్లో కేసీఆర్‌ను బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇది సభను, ప్రజలను తప్పు పట్టించడమేనని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రతి అప్పుకు కరెక్ట్ లెక్కలు ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పులు, ఖర్చులపై శ్వేతపత్రం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌పై ఈ రోజు ప్రభుత్వం చేసిన అప్పులను ఎండగడుతామన్నారు.

## రోడ్లపై హరీష్‌రావు గొప్పలు

మొదటిపేజీ తరువాయి..

అన్నారు. దీనికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధీటుగా జవాబిచ్చారు. గజ్వెల్, సిరిసిల్ల, సిద్దపేట తప్ప రాష్ట్రంలో ఎక్కడా రోడ్లు వేయలేదన్నారు. కాంగ్రెస్ హయాంలో వేసినవే తప్ప పదేళ్లలో ఎక్కడా లేవన్నారు. అలాగే ఈ మూడు నియోజకవర్గాల కోసం అన్ని నిధులను వాడారని దుయ్యబట్టారు. ఇదే సందర్భంలో స్పీకర్ ప్రసాదరావు జోక్యం చేసుకుని..వికారబాద్ జిల్లాలో రోడ్లులేక పిల్లలకు పెళ్లిళ్లు కావడం లేదని ముక్తసరిగా అన్నారు. ఈంతో హరీష్ రావుకు దిమ్మతిరిగినంత పనయ్యింది. రోడ్లపై మరోరోజు చర్చకు సిద్దమని చెప్పి తప్పించుకున్నారు. అంతకుముందు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ...గ్రామీణ రోడ్లు, రాష్ట్ర రహదారులకు టోల్ విధించే ఆలోచన లేదని తెలిపారు. కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన 40 శాతం కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. వారికి ఆరు నెలలు లేదా మూడు నెలలకు చెల్లిస్తామన్నారు. ప్రతి గ్రామం నుంచి మండలానికి డబుల్ రోడ్లు వేయిస్తామని తెలిపారు. భారాస హయాంలో సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్‌కే రోడ్లు వేశారని చెప్పారు. ఆ మూడు చోట్ల రోడ్లకు చివరికి సింగరేణి నిధులు కూడా వాడారని పేర్కొన్నారు. ఛాలెంజ్ చేస్తున్నా.. రాష్ట్రమంతా తిరిగి చూద్దామా అని హరీశ్‌రావుకు సవాల్ విసిరారు. కోమటిరెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు హరీశ్‌రావు తెలిపారు. భారాస హయాంలో ఆర్‌అండ్‌బీ పనుల గురించి లెక్కలు తీద్దామన్నారు. రోడ్ల గురించి ఒకరోజు ప్రత్యేకంగా చర్చిద్దామని హరీష్ చెప్పారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా విమర్శలు, ప్రతి విమర్శలు, సవాళ్లతో అసెంబ్లీ దద్దరిల్లింది. బడ్జెట్ చర్చలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన విమర్శలపై అధికార పార్టీ సభ్యులు ఘాటుగా సమర్పించారు. సిఎం భాషపై హరీష్ రావు ప్రతి విమర్శలు చేశారు. దీంతో సభలో లేని నాయకుడిపై విమర్శలు చేయడం సరికాదని స్పీకర్ ప్రసాదరావు సూచించారు. ఒకానొక సందర్భంలో చేసిన వ్యాఖ్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం దారుణమని మంత్రి శ్రీధర్ బాబు ఎదురుదాడి చేశారు. బిఆర్ఎస్ హయాంలో తమకు కనీసం ఐదు నిముషాలు కూడా మాట్లాడనిచ్చేవారు కాదని, ఇప్పటికే హరీష్ రావు రెండుగంటలకు పైగా మాట్లాడారని అన్నారు. సభా నాయకుడిని పట్టుకొని అజ్ఞానం అని మాట్లాడడం సరికాదని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హితవు పలికారు. కాంగ్రెస్ వారికి బుద్ధిమాంద్యం ఉందని మాట్లాడడం సరికాదని, విజ్ఞులైతే స్పీకర్ చెప్పింది విని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌పై శాసన సభలో సాధారణ చర్చ సందర్భంగా హరీష్ రావుకు భట్టి కౌంటర్ ఇచ్చారు. 'సభాపతితో కూడా వాగ్వాదం చేయడం సరికాదు, మాకు బుద్ధి ఉందో మీకు ఉందో లెక్కలు వేసుకుని చెబుతాం, సభా నాయకుడు, ప్రభుత్వ పెద్దల గురించి సరైన భాష వాడాలని సూచించారు. బడ్జెట్ పరిధి దాటి అడ్డగోలుగా మాట్లాడడం సబబుకాదని భట్టి హెచ్చరించారు. ఇకపోతే అదేపనిగా కెసిఆర్‌ను విమర్శించడం మాని పాలనపై దృష్టి పెట్టాలని హరీష్ రావు అన్నారు. భారాస హయాంలో చేసిన మొత్తం అప్పు రూ.4.22 లక్షల కోట్లు అని హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రం దివాళా తీసిందని పదే పదే చెప్పవద్దని.. భారాసపై కోపంతో అప్పుల లెక్క ఎక్కువ చేసి చూపొద్దని కోరారు. ఇది అవాస్తవిక బడ్జెట్.. గాలి మేడల బడ్జెట్ అని తీవ్రంగా విమర్శించారు.కృష్ణా నదీ జలాలపై ఈ బడ్జెట్‌లోనే చర్చ పెట్టాలి. మీ నిర్వాకం వల్ల ఈ ఏడాది 34 శాతం వాడాల్సిన నీళ్లలో.. 24 శాతమే వాడారు. ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పంటలు ఎండుతున్నాయి. నీటిని రాబట్టడంలో ప్రభుత్వం ఎలా విఫలమైందో చర్చించాలి. తెలంగాణకు వరంగా ఉన్న సెక్షన్3ని భారాస సాధించింది. ట్రిబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపించాలి. తెలంగాణకు న్యాయబద్ధమైన 575 టీ-ఎంసీలను రాబట్టాలని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ అప్పు రూ.8.6 లక్షల కోట్లు-గా ఉందని భాజపా శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. రోజుకు రూ.1700 కోట్లకుపైగా కాంగ్రెస్ సర్కారు అప్పు చేస్తోందని విమర్శించారు. బడ్జెట్‌పై శాసనసభలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిమిషానికి రూ.కోటికిపైగా కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేస్తోంది. రాష్ట్రంలో ఒక్కో వ్యక్తిపై రుణభారం రూ.2.27 లక్షలుగా ఉంది. పెద్ద ఎత్తున రుణాలుంటే తెలంగాణ ఎలా అభివృద్ధి చెందుతుందో చెప్పాలి. యూపీఏ కంటే ఎన్డీఏ హయాంలో ఆర్థిక సంఘం నిధులు పెరిగాయి. యూపీఏ హయాంలో రాష్ట్రాలకు కేంద్ర పన్నుల్లో 32 శాతం వాటా ఉండేది. అప్పుడు కేంద్ర పన్నుల్లో వాటా 2-3 శాతం కూడా పెంచలేదు. మోదీ ప్రభుత్వం వచ్చాక కేంద్ర పన్నుల్లో వాటా 10 శాతం పెంచి 42 శాతం చేశారు. పన్నుల్లో వాటా పెంచాక కూడా కేంద్రాన్ని విమర్శించడం సరికాదని ఆయన అన్నారు.

## ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ

మొదటిపేజీ తరువాయి..

పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంబించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా మటంపల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో పూజ అనంతరం సన్నబియ్యం పంపిణీ ప్రారంభిస్తారని తెలిపారు. మటంపల్లి ఆలయంలో పంచాంగ శ్రావణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. కాగా రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల్లో ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీని చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీని మటంపల్లిలోనే సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేలా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. ఇందుకోసం స్థల ఎంపికకు చర్యలు తీసుకున్నామని, అన్ని వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని పేద, దిగువ మధ్య తరగతి వర్గాల కోసం చారిత్రక నిర్ణయం తీసుకునే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో ఆహార భద్రత కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. కుటుంబంలో ఎంత మంది ఉంటే ఒకొక్కరికీ 6 కిలోల చొప్పున అందజేస్తారు. అయితే, ప్రస్తుతం పంపిణీ చేస్తున్న దొడ్డు బియ్యం తినడానికి అనువుగా ఉండడం లేదు. రేషన్‌కార్డుదారుల్లో దాదాపు 85 శాతం మంది ఆ బియ్యాన్ని కిలోకు రూ.10 చొప్పున బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుని, సన్న బియ్యం కొనుక్కుంటున్నారు. ఆ బియ్యాన్ని మరింతగా పాలిష్ చేసి, సన్న బియ్యంగా మార్చడం ద్వారా దళారులు భారీగా లాభపడుతున్నారు. దీంతో రేషన్‌కార్డుదారులకు దొడ్డు బియ్యం బదులుగా సన్న బియ్యం ఇస్తే.. నూటికి నూరు శాతం మంది తినడానికి వినియోగించుకుంటారని ప్రభుత్వం భావిస్తోంది. అది కూడా ఉచితంగా ఇస్తే పేదలకు ఉపయోగకరంగా ఉండడంతోపాటు సర్కార్‌కు మంచి పేరు వస్తుందన్న ఆలోచన చేసింది. ఈ నిర్ణయంతో బహిరంగ మార్కెట్‌లో మేలిమి రకం సన్న బియ్యం ధరలు సైతం దిగొస్తాయని అంచనా వేస్తోంది. ప్రస్తుత వానాకాలంలో పండిన సూపర్ ఫైన్ బియ్యాన్నే రేషన్ షాపుల్లో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

మొదటిపేజీ తరువాయి..

ప్రారంభమయ్యాయి. శుక్రవారం నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరుగనున్నాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఈ ఏడాది మొత్తం 11,547 పాఠశాలల నుంచి 5.09 లక్షల విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. వీరి కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,650 సెంటర్లు ఏర్పాటుచేశారు. 25 మంది విద్యార్థులకు ఒకరి చొప్పున 28,100 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా విద్యార్థులను పరీక్షలకు అనుమతించారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. అధికారుల నిర్లక్ష్యంతో మెయిన్ పరీక్షల్లో కొన్నిసార్లు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈకమ్రంలో పదోతరగతి పరీక్షలు ప్రారంభమైన తొలిరోజే అధికారుల నిర్లక్ష్యం బయటపడింది. ఎగ్జామ్‌సెంటర్ పరీక్ష రాయటానికి కూర్చున్న విద్యార్థులకు ఒక ప్రశ్నా పత్రానికి బదులు మరో ప్రశ్నాపత్రాన్ని ఇవ్వడంతో విద్యార్థులు షాక్‌కు గురయ్యారు. మంచిర్యాల జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాయ్స్ హైస్కూల్ పరీక్ష కేంద్రంలో దాదాపు రెండు గంటలు ఆలస్యంగా పదో తరగతి పరీక్షలు మొదలయ్యాయి. ఉదయం విద్యార్థులంతా పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష హాల్లో తమకు కేటాయించిన సీట్లలో కూర్చుకున్నారు. పరీక్షలు రాసేందుకు సిద్ధమయ్యాయి. అక్కడి ఇన్విజిలేటర్లు ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులకు ఇచ్చారు. అయితే ఆ ప్రశ్నాపత్రాన్ని చూసి విద్యార్థులంతా అవాక్కయ్యారు. ఏంటిది అంటూ ఒకింత భయాందోళనకు గురయ్యారు. ఒక ప్రశ్నాపత్రానికి బదులుగా మరో పేపర్‌ను అధికారులు పంపిణీ చేశారు. విద్యార్థులు దాన్ని గుర్తించి చెప్పడంతో అధికారులు హైరానా పడ్డారు. హడావుడిగా మరో పేపర్ తెప్పించడంతో దాదాపు రెండు గంటలు ఆలస్యంగా విద్యార్థులు పరీక్ష రాశారు. అయితే ప్రశ్నాపత్రం తారుమారైన విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లింది. దీంతో ప్రశ్నాపత్రాల విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం, పరీక్ష ఆలస్యంపై కలెక్టర్ సీరియస్ అయ్యారు. ఒక ప్రశ్నాపత్రం బదులు మరో పేపర్ రావడంతో వెంటనే విచారణ జరిపి నివేదిక అందించాల్సిందిగా డీఈవోకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. పదో తరగతి పరీక్షల ప్రశ్నాపత్రాల విషయంలో అధికారుల నిర్లక్ష్యం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



## తెలంగాణలో ఆన్‌లైన్ గేమింగ్ బ్యాన్

**మొదటిపేజీ తరువాయి..**

ఇల్లీగల్ యూఆర్ఎస్‌లను బ్లాక్ చేశాం.. చైనీస్ యూఆర్ఎల్‌లను ఫాలో కాకుండా అనేక ఇల్లీగల్ పంపుతున్నారు.. ప్రజలకు తమ మొబైల్స్ ద్వారా వచ్చే పాప్ అప్స్ పైనా సైబర్ క్రైమ్ కు ఫిర్యాదు చేస్తే వాటిని బ్లాక్ చేస్తామన్నారు. వేరు వేరు ప్రాంతల నుంచి ఫేక్ జీపీఎస్ ద్వారా జీయో ఫెన్సింగ్ యాక్సెస్ జరుగుతుంది.. స్కిల్ గేమింగ్ అని చెప్పే మాటలు అబద్ధం.. గేమింగ్ ద్వారా నష్టపోయిన ఒక్క గెమింగ్ కంపెనీ లేదని పేర్కొన్నారు. అయితే, గేమింగ్ కంపెనీ ఏర్పాటు- చేసిన సాఫ్ట్ వేర్ వారు పన్నిన పన్నాగం మాత్రమే.. స్కిల్ గేమ్స్, ఆన్‌లైన్ గేమ్స్ కు దూరంగా ఉండాలి అని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అడిషనల్ ఎస్పీ ప్రసాద్ సూచించారు. స్కిల్ గేమ్, నాన్ స్కిల్ గేమ్స్ తో సంబంధం లేదు.. ప్రతి గేమ్ వలన నష్టాలు ఉన్నాయి.. స్కిల్ గేమ్స్, నాన్ స్కిల్ గేమ్స్ పైనా లీగల్ అభిప్రాయాలు తీసుకుని ముందుకు వెళ్తామని చెప్పుకొచ్చారు. భారత చట్టాల ప్రకారం ఇన్‌ఫ్లుయెన్సర్లపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా 15 కేసులు నమోదు చేశారు. ఆయా బెట్టింగ్ యాప్స్ గుర్తించే పనిలో పడ్డారు పోలీసులు. బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులు, ప్రమోటర్లను నిందితులుగా చేర్చనున్నారు. అయితే బెట్టింగ్ యాప్స్ కేసులపై పోలీస్‌శాఖ లీగల్ ఒపీనియన్‌కు వెళ్లబోతుంది. స్కిల్ బేస్డ్ గేమ్స్‌కి మాత్రమే ప్రకటనలు చేశామంటున్నారు విజయ్, రానా. అయితే సెలబ్రిటీల నుంచి కీలక అంశాలు రాబట్టిన పోలీసులు. బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులపైన ఫోకస్ పెట్టారు. ఇప్పటివరకు 108 అక్రమ బెట్టింగ్ వెబ్‌సైట్లు బ్లాక్ చేశారు. మరో 133 బెట్టింగ్ ప్లాట్‌ఫామ్స్‌కు నోటీసులు ఇచ్చారు. బెట్టింగ్ వెబ్‌సైట్లు తెలంగాణలో యాక్సెస్ కాకుండా. జియో-ఫెన్సింగ్ టెక్నాలజీతో చర్యలు తీసుకుంటోంది. కాగా బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో ఇప్పటికే విష్ణుప్రియ, రీతూచౌదరి, తేస్టీ తేజ, కిరణ్‌గౌడ్‌లను పోలీసులు విచారించారు. శ్యామల, అజయ్ సన్నీ, సుప్రీత, సన్నీ సుధీర్‌లను విచారణ కోసం సంప్రదించగా వారి ఫోన్లు స్విచాఫ్ వచ్చినట్లు సమాచారం. అలాగే మరికొందరు ఇన్‌ఫ్లూయెన్సర్లు కూడా ఇంకా అందుబాటులోకి రాలేదని తెలుస్తోంది. విచారణ భయంతో హర్షసాయి, ఇమ్రాన్, భయ్యా సన్నీయాదవ్‌లు పరారీలో ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌తో సినీనటులు, ఇన్‌ఫ్లూయెన్సర్లు భారీగా లబ్ధి పొందారని, అసలు వారికి ఏయే మార్గాల్లో డబ్బు వచ్చిందని పోలీసులు ఆరా తీస్తున్నారు.

## తెలంగాణలో వడగళ్ల వానలు

**మొదటిపేజీ తరువాయి..**

గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని పేర్కొంది. రాగల మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సామాన్యంగా ఉండడంతో పాటు- క్రమంగా పెరిగే అవకాశాలున్నాయని వాతావరణ కేంద్రం సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఇకపోతే ఎండలు మండిపోతున్న వేళ తెలంగాణలోని పలు జిల్లాల్లో అకాల వర్షం అకాల కురిసింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్‌లలో పలుచోట్ల వర్షం కురవగా.. మరికొన్నిచోట్ల వడగళ్లతో పడిన వానలకు పంటలు దెబ్బతిన్నాయి. నిజామాబాద్ జిల్లాలో ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో వర్షం కురిసింది. ధర్పల్లిలోని వాడి గ్రామంలో వడగళ్ల వానకు వరిధాన్యం నేలరాలింది. మెదక్ పట్టణంలోని జంబికుంట వీధిలో ఓ ఇంటిపై పిడుగు పడింది. దీంతో సిద్ధయ్య అనే వ్యక్తి ఇంట్లో సామగ్రి ధ్వంసమైంది. ఆ సమయంలో మనుషులు ఎవరూ ఇంట్లో లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. కరీంనగర్‌లోని చొప్పదండి మార్కెట్లో మొక్కజొన్న తడిసిపోయింది. మెదక్ పట్టణం, మెదక్, పాపన్నపేట మండలాల్లో ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి మామిడికాయలు నేలారాలాయి. సిద్ధిపేట జిల్లాలో దుబ్బాక, మిర్దొడ్డి, తొగుట మండలాల్లో వర్షం కురిసింది. ద్రోణి ప్రభావంతో



హైదరాబాద్‌లో వర్షం దంచి కొట్టింది. గాలి వాన కుమ్మేసింది. పలు చోట్ల వడగళ్లు కూడా పడ్డాయి. ఈ వర్షం కారణంగా హైదరాబాద్ వాతావరణం ఒక్కసారిగా కూల్ అయింది. ఉరుములు మెరుపులతో సడెన్‌గా కురిసిన వర్షానికి అక్కడక్కడ ట్రాపిక్ జామ్ అయింది. కొన్ని చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. వాతావరణ శాఖ ముందు నుంచి చెబుతున్నట్టుగానే శుక్రవారం తెలంగాణ వ్యాప్తంగా అకాల వర్షాలు కుమ్మేశాయి. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, హైదరాబాద్ రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో గాలిన వానలు బీభత్సం సృష్టించాయి. ముఖ్యంగా కూకట్ పల్లి, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ, నిజాంపేట, ప్రగతి నగర్, బాచుపల్లి, మూసాపేట, సికింద్రాబాద్, బోయిన్ పల్లి, తిరుమలగిరిలో కుండపోత వాన కురిసింది. ఒక్కసారిగా కురిసిన వాన నగర ప్రజలను పరుగులు పెట్టించింది. గాలి వానకు చెట్లు విరిగి పడ్డాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. పలు ప్రాంతాల్లో డ్రైనేజీ నీళ్లు పొంగిపొర్లాయి. ట్రాఫిక్ కూడా జామ్ అయింది. అప్రమత్తమైన అధికారులు ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. నీటి నిల్వ ఉన్న ప్రాంతాలకు సిబ్బందిని పంపించి పూడికలు తీశారు. విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. హైదరాబాద్‌లో మరో రెండు రోజులు వాతావరణం ఇలానే ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ప్రజలతం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రెండు రోజుల పాటు ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడతాయని అంటున్నారు. హైదరాబాద్‌లో శనివారం కూడా ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని అధికారులుతెలిపారు. ఉదయం వేళల్లో పొగమంచు ఉంటుందని పేర్కొన్నారు. మధ్యాహ్నం ఎండగా కుమ్మేసిన సాయంత్రానికి ఉరుములు మెరుపులతో కూడిన జల్లులు పలు ప్రాంతాల్లో పడే అవకాశం ఉంది. గరిష్ట ఉష్ణోగ్రతలు 36డిగ్రీలు కనిష్ట ఉష్ణోగ్రత 22 డిగ్రీలు నమోదు కావచ్చని చెబుతోంది. శుక్రవారం గరిష్ట ఉష్ణోగ్రత 35.8 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రత 22.6 డిగ్రీలు నమోదు అయ్యాయి.

## ఢిల్లీ హైకోర్టు జడ్జి వర్మ నివాసంలో
# నోట్ల కట్టలు

**మొదటిపేజీ తరువాయి..**

అయినట్లు తెలుస్తోంది. జస్టిస్ వర్మను బదలీ చేయడమే కాకుండా ఆయనపై కఠిన చర్య తీసుకోవాలని కొలీజియంలోని సీనియర్ సభ్యులు కొందరు కోరినట్లు- తెలుస్తోంది. ఆయన రాజీనామాను కోరాలని, అందుకు నిరాకరిస్తే సర్వోన్నత న్యాయస్థానం తీర్పుల్లో సూచించినట్లుగా అంతర్గత దర్యాప్తు ప్రారంభించాల ని వారు కోరినట్లు- తెలుస్తోంది. జస్టిస్ వర్మ నివాసంలో మార్చి 14న అగ్నిప్రమాదం జరగగా అగ్నిమాపక దళాలు మంటలను ఆర్పారు. అదే సమయంలో వర్మ నివాసంలో భారీగా నడదును గుర్తించి, ఐటి అధికారులకు సమాచారం ఇచ్చారు. అయితే ప్రమాద సమయంలో వర్మ నగరంలో లేరు. ఈ క్రమంలో ఆరోపణలు రావడంతో కొలీజియం విచారణ చేపట్టింది. యశ్వంత్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదలీ చేయాలనే సూచనలు కూడా వచ్చాయి.

ఆ దర్యాప్తు సుప్రీం కోర్టు తీర్పుల్లో సూచించినట్లుగా అంతర్గత విచారణ కాదు. ఆ ఘటనపై ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నుంచి ప్రాథమిక నివేదికను కూడా సుప్రీం కోర్టు కొలీజియం కోరనుంది.. భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా సారథ్యంలోని కొలీజియం వెంటనే కార్యోన్ముఖమై తక్షణ సమావేశం నిర్వహించింది. జస్టిస్ వర్మను తొలుత పని చేసిన అలహాబాద్ హైకోర్టుకు బదలీ చేసే పక్రియకు కొలీజియం శ్రీకారం చుట్టినట్లు- తెలుస్తోంది. ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించడం కేవలం ఒక చర్య అని, కొలీజియం ఈ విషయమై మరింతగా క్రియాశీలం కావచ్చునని తెలుస్తోంది. దేశ రాజధానిలో జస్టిస్ వర్మ అధికార నివాసంలో నగదు కట్టలు కనిపించడానికి సంబంధించిన వివాదం గురించి, ఆ దరిమిలా కొలీజియం సంప్రదింపుల గురించి తొలుత ఒక ప్రముఖ ఆంగ్ల దినపత్రిక తెలియజేసింది. కొలీజియం సిఫార్సును కేంద్రం ఆమోదించిన తదుపరి జస్టిస్ వర్మ ప్రతిపాదిత బదలీ చోటు చేసుకుంటుంది. కొలీజియం తన సిఫార్సును అధికారికంగా ఇంకా పంపవలసి ఉంది. జస్టిస్ వర్మ అధికార నివాసంలో మంటలను ఆర్పివేసేందుకు వెళ్లిన ఢిల్లీ అగ్నిమాపక శాఖ అధికారుల కంట పడినట్లుగా పేర్కొంటున్న అధికారిక నగదు మొత్తం ఇంకా తెలియరావలసి ఉంది. ఢిల్లీ హైకోర్టు వెబ్‌సైట్ సమాచారరం ప్రకారం, జస్టిస్ వర్మ 1992 ఆగస్టు 8న న్యాయవాదిగా నమోదు అయ్యారు. ఆయన 2014 అక్టోబర్ 13న అలహాబాద్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియుక్తుడయ్యారు. ఆయన 2016 ఫిబ్రవరి 1న అలహాబాద్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన ఆ తరువాత 2021 అక్టోబర్ 11న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా నియుక్తుడయ్యారు. ఆయన ప్రస్తుతం అమ్మకం పన్ను, జిఎస్‌టి, కంపెనీ అప్పీళ్లు, ఇతర అప్పీళ్ల కేసులను పరిశీలిస్తున్న డివిజన్ బెంచ్‌కు సారథ్యం వహిస్తున్నారు. ఇది ఇలా ఉండగా, ఢిల్లీ హైకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తుల్లో రెండవ స్థానంలో ఉన్న జస్టిస్ వర్మ శుక్రవారం కోర్టులో బాధ్యతలు నిర్వర్తించలేదు. ఆ విషయాన్ని హైకోర్టు మాస్టర్ న్యాయవాదులకు తెలియజేశారు. కాగా, సీనియర్ న్యాయవాది ఒకరు బెంచ్ ముందు ఈ అంశం ప్రస్తావించినప్పుడు ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి డికె ఉపాధ్యాయ బాధ, దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు.

## రాజకీయ లబ్దికోసమే హిందీ వివాదం

**మొదటిపేజీ తరువాయి..**

ప్రభుత్వంలో మంత్రులుగా ఎలా వ్యవహరిస్తున్నామని ప్రశ్నించారు. ఇంజినీరింగ్, మెడికల్ విద్యను తమిళంలో అందించాలని తమిళనాడు ప్రభుత్వానికి గత రెండేళ్లుగా కోరుతున్నా. దానివల్ల మీ ఆర్థిక ప్రయోజనాలు నెరవేరవని భయపడుతున్నారని డిఎంకెకు చురకలంటించారు. మేం అధికారంలోకి వస్తే మెడికల్, ఇంజినీరింగ్ విద్యను తమిళ భాషలోనే అందిస్తాంమని అమిత్‌షా అన్నారు. తమిళనాడు



అసెంబ్లీకి వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. హిందీ ఏ భాషకూ పోటీ కాదని, అన్ని భాషలకూ సోదర భాష అని పేర్కొనారు. ఈ మేరకు రాజ్యసభలో ఆయన వివిధ అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడారు. తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య జాతీయ విద్యావిధానం, త్రిభాష అంశంపై వివాదం నెలకొన్న వేళ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొన్ని పార్టీలు తమ సొంత రాజకీయ ప్రయోజనాల కోసం భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయి. వారి అవినీతిని దాచుకునే ప్రయత్నిస్తున్నాయి. దేశంలోని అన్ని భాషలూ దేశానికి ఓ నిధి లాంటిది. హిందీ కూడా ఇతర భాషలకు సోదర భాషే అని అమిత్ షా అన్నారు. భాష పేరిట విభజన తీసుకొచ్చేందుకు చేపట్టే చర్యలేవీ ఫలించవన్నారు. మోదీ ప్రభుత్వం రాజ్యభాషా విభాగాన్ని ఏర్పాటు- చేసిందని చేశారు. తెలుగు, తమిళం, పంజాబీ, అస్సామీ.. ఇలా అన్ని భాషలనూ ప్రాచుర్యం కల్పించడం దీని ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఇకపోతే ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం పట్ల కఠిన వైఖరి అనుసరిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. కశ్మీర్‌లో ఇప్పుడు సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయని, అక్కడి యువకులు ఉద్యోగాలు చేసుకుంటు-న్నారని తెలిపారు. సినిమాహాళ్లు నిండుతున్నాయని వెల్లడించారు. గత ప్రభుత్వాల పనితీరుపై మండిపడ్డారు. అవి ఉగ్రవాదుల పట్ల మెతకవైఖరి అనుసరించాయని దుయ్యబట్టారు. జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతంలోని ఉగ్రవాదం, తీవ్రవాదం దేశ వృద్ధికి ఆటంకాలు. వాటి వల్ల 92వేల మంది ప్రాణాలు కోల్పోయారు. మోదీ ప్రభుత్వ పాలనలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం వల్ల మరణాలు 70 శాతం తగ్గాయి. ఉగ్రఘటనలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా 'ఒకే రాజ్యాంగం- ఒకే జెండా' అనే రాజ్యాంగ నిర్మాతల కలను మోదీ ప్రభుత్వం నెరవేర్చింది. ఇప్పుడు కశ్మీర్‌లో సాయంత్రం పూట కూడా సినిమాహాళ్లు తెరిచే ఉంటు-న్నాయి. జీ20 సమావేశాలు జరిగాయి. 2019 నుంచి 2024 వరకు అక్కడి యువతకు 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయి. స్వయం ఉపాధి పొందుతున్న వారి సంఖ్య, పెట్టు-బడులు పెరిగాయన్నారు. ఉరి, పుల్వామా ఘటనలు జరిగిన రోజుల వ్యవధిలో మెరుపు దాడులు, వైమానిక దాడులు చేసిన ఈ ప్రభుత్వం పాకిస్థాన్‌కు గట్టి బదులిచ్చింది. అలాగే మార్చి 31, 2026 నాటికి వామపక్ష తీవ్రవాదం అంతమవుతుంది. రాజకీయ భావజాలం మద్దతున్న ఉగ్రవాదాన్ని విస్తరించకుండా అడ్డుకుంటాం. అలాగే రూ. 1.25 లక్షల కోట్ల విలువైన డ్రగ్స్‌ను సీజ్ చేశామని కేంద్రహోంశాఖ పనితీరుపై చర్చ సందర్భంగా అమిత్ షా వెల్లడించారు.

## బొగ్గు ఉత్పత్తిలో గణనీయమైన ప్రగతి

**వందకోట్ల టన్నుల మైలురాయిని దాటిన భారత్**
**ఇంధనశక్తిలో స్వాలంబనకు నిదర్శనమన్న మోదీ**

న్యూఢిల్లీ,మార్చి21(సాక్ష్యం): ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తిలో 100 కోట్ల టన్నుల మైలురాయిని భారత్ దాటింది. ఇది దేశానికి గర్వ కారణమని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం అభివర్ణించారు. ఇంధన శక్తి భద్రత, స్వావలంబన విషయంలో దేశం నిబద్ధతకు ఇది సూచిక



అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తిలోను, పలు పరిశ్రమల్లో ఇంధనంగా ప్రధానంగా ఉపయోగిస్తుండే బొగ్గు ప్రపంచ ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థకు ప్రధాన ఇంధన వనరుగా ఉంటున్నది. భారత్ 2023-24 సంవత్సరంలో 997.83 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. 'ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 100 కోట్ల టన్నుల మేరకు బొగ్గు ఉత్పత్తి చేయడాన్ని 'భారత్‌కు గర్వకారణం'గా ప్రధాని మోడీ సామాజిక మాధ్యమం 'ఎక్స్' పోస్ట్‌లో అభివర్ణించారు. '100 కోట్ల టన్నుల మైలురాయిని దాటడం గణనీయమైన విజయం. ఇంధన శక్తి భద్రత, ఆర్థిక వృద్ధి, స్వావలంబన పట్ల మన నిబద్ధతకుఇది ప్రతీక' అని ఆయన పేర్కొన్నారు. ఈ రంగంతో సంబంధం ఉన్న వారందరి అంకితభావాన్ని, గట్టి కృషిని ఇది ప్రతిబింబిస్తోందని మోడీ తెలిపారు. ఈ విజయం గురించి ప్రకటనతో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి సామాజిక మాధ్యమంలో చేసిన పోస్ట్‌పై ప్రధాని మోడీ ఆ వ్యాఖ్య చేశారు. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమర్థ విధానాలతో భారత్ ఉత్పత్తిని హెచ్చించడమే కాకుండా సుస్థిర, బాధ్యతాయుత గనుల తవ్వకం జరిగేలా చూసిందని మంత్రి తెలిపారు.'ఈ విజయం పెరుగుతున్న మన విద్యుత్ డిమాండ్లను తీరుస్తుంది, ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తుంది, ప్రతి భారతీయునికి సముజ్వల భవిష్యత్తును సాధ్యం చేస్తుంది' అని కిషన్ రెడ్డి సూచించారు, ప్రధాని నరేంద్ర మోడీ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో భారత్ ప్రపంచ ఇంధన శక్తిలో అగ్రగామి దిశగా పయనిస్తోందని ఆయన అన్నారు. ఈ మైలురాయి సాధనలో బొగ్గు రంగంలో శ్రామిక శక్తి కృషిని కూడా కిషన్ రెడ్డి శ్లాఘించారు. 202425 ఆర్థిక సంవత్సరానికి బొగ్గు మంత్రిత్వశాఖ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 108 కోట్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలన్నది లక్ష్యం.

## లండన్‌లో ఎన్నారైలతో చిరు భేటీ

**వారి ఆప్యాయతకు ముగ్ధుడైన చిరంజీవి**
**తన కుటుంబ సభ్యులతో ఉన్నట్లుగా ఉందని వెల్లడి**

హైదరాబాద్,మార్చి21(సాక్ష్యం): మెగాస్టార్ చిరంజీవికి మరో అరుదైన పురస్కారం లభించిన సంగతి తెలిసిందే. ప్రఖ్యాత లండన్ బ్రిడ్జ్ ఇండియా సంస్థ మెగాస్టార్ కు జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించింది. అంతే కాకుండా యునైటెడ్ కింగ్‌డమ్ హౌస్ ఆఫ్ కామన్స్‌లో అక్కడి ఎంపీలు మినిస్టర్లు, ఇతర ఎన్నారైలు చిరంజీవిని సత్కరించారు. ఈ సందర్భంగా చిరంజీవి లండన్ లో ఉన్న తెలుగు వారితో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. 'మీతో మాట్లాడుతుంటే నా కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్నట్టే ఉంది. మీరంతా ఎప్పుడో ఒక టైమ్ లో నా సినిమాలను లేదా పాటలను విని స్పందించే ఉంటారు. మీ మాటలు నా దాకా చేరుతూనే ఉన్నాయి. ప్రపంచంలో ఉన్న తెలుగు వాళ్లతో కలవాలని ఎప్పుడూ ఎదురు చూస్తుంటాను' అన్నారు. మీరందరూ నా అన్నదమ్ములు, అక్కా తమ్ముళ్ల లాంటి వారు. మీ అందరి ఇంటికి వచ్చి నా చెల్లెమ్మల చేతి వంటలు తినాలని ఉంది. ఆ అవకాశం ఎప్పుడు వస్తుందో తెలియదు. కచ్చితంగా ఆ అవకాశం త్వరలోనే రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు-న్నాను. నాకు భేషజాలాలు లేవు. నేను సినిమాల్లో అనుకున్న స్థాయికి వచ్చాను. నా తమ్ముడు పవన్ కల్యాణ్ రాజకీయాల్లో నా ఆశలను కొనసాగిస్తున్నాడు. అతనికి మనందరి ప్రేమ అవసరం ఉంది. మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం' అంటూ చిరంజీవి చెప్పుకొచ్చారు. గత రెండు రోజులుగా చిరంజీవి యుకెలో పర్యటిస్తుండగా, తెలుగు వారితో, ఫ్యాన్స్‌తో ముచ్చటిస్తూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. ఇక ఇదే సమయంలో ప్రధాని మోదీతో మాట్లాడిన విషయాలని కూడా గుర్తు చేసుకున్నారు.. పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా గెలిచి ప్రమాణ స్వీకారం చేసిన రోజు స్టేజిపై పవన్ మోదీని చిరంజీవి దగ్గరికి తీసుకెళ్లి మాట్లాడించడం మనం చూశాం.



అందుకు సంబంధించిన వీడియోలు తెగ వైరల్ అయ్యాయి. ఆ రోజు చిరు కళ్లలో సంతోషం మనం ఎన్ని వేల కోట్లు- ఇచ్చిన కొనలేనిది.ఇక అదే సందర్భంలో చిరంజీవి, పవన్ కళ్యాణ్ , మోదీ కలిసి మాట్లాడుకున్న విజువల్స్ వైరల్ అయ్యాయి. అయితే తాజాగా యూకే ఫ్యాన్స్ మీట్ లో చిరంజీవి ఆ రోజు మోదీ తనతో ఏం మాట్లాడారో వివరించారు. ఆ రోజు మోదీ గారు మాట్లాడిన మాటలు నాకు ఇంకా గుర్తు ఉన్నాను. ఎమ్మెల్యేగా పవన్ గెలిచి నా ఇంటికొచ్చిన వీడియో మోదీ చూశారట. తమ్ముడిని ఆహ్వానించి, ఆశీర్వదించిన తీరు ఆయన హృదయాన్ని తాకిందని, అది చూసి కన్నీళ్లు కూడా వచ్చాయని మోదీ చెప్పారని చిరంజీవి స్పష్టం చేశారు. అన్నదమ్ములు ఎలా ఉండాలో మీరు చూపించారని ఆయన మెచ్చుకున్నారు అంటూ మెగాస్టార్ తెలిపారు. ఈ విషయాన్ని గతంలో సోషల్ మీడియాలో పంచుకున్న చిరంజీవి ఇప్పుడు యూకే ఫ్యాన్స్ ముందు చెప్పారు.

## తెలంగాణ పరువును ఢిల్లీ బజారులో పెట్టారు

హైదరాబాద్,మార్చి21(సాక్ష్యం): శాసన మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వర్సెస్ మంత్రి సీతక్క మధ్య మాటల యుద్ధం జరిగింది. ముఖ్యమంత్రి రాష్ట్రం పరువు తీస్తున్నారని కవిత చేసిన వ్యాఖ్యలకు మంత్రి సీతక్క ఘాటుగా స్పందించింది. రాష్ట్ర పరువు తీసింది ఎవరని ఎదురు ప్రశ్నించారు. మీ కుటుంబమే రాష్ట్ర పరువు తీసింది.. మాకు డిల్లీ వ్యాపారాలు తెలియవు.. ఢిల్లీ వ్యాపారాలతో రాష్ట్రం పరువు తీసింది మీరు, మీ కుటుంబం అని మండిపడింది. కాంగ్రెస్ పార్టీది త్యాగాల చరిత్ర.. కరప్షన్ కి కేర్ ఆఫ్ అడ్రస్ బీఆర్ఎస్.. మహిళలకు అడుగడుగున అన్యాయం చేసింది టీ-ఆర్ఎస్.. మొదటి ఐదు సంవత్సరాల్లో మంత్రి పదవిలో మహిళలు లేరు, మహిళా కమిషన్ కి సభ్యులు లేరు.. మహిళలు పొదుపు చేసుకున్న 1800 కోట్ల అభయ హస్తం నిధులు ఇవ్వలేదు.. పావలా వడ్డీ ఇవ్వలేదు.. మహిళ సంఘాలకు ఇవ్వాల్సిన రూ. 3700 కోట్ల వడ్డీలు చెల్లించలేదు అని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేసారు. తెలంగాణను మీరు సస్యశ్యామలం చేస్తే, రైతులు ఎందుకు ఇబ్బందులు పడ్డారని మంత్రి సీతక్క ప్రశ్నించింది. మేము పంట కాలువలు మూసివేసినట్లు-గా టీ-ఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుంది.. బీఆర్ఎస్ పార్టీ డీఎన్ఏ లోనే కరప్షన్ ఉంది.. ఇష్టానుసారంగా ఎస్టిమేషన్స్ పెంచి దోచుకుతున్నారు.. మీరు నోటిఫికేషన్లు ఇస్తే నియామకాలను ఎవరు అడ్డుకున్నారు అని అడిగారు. మీరు చేయలేని ఉద్యోగాల భర్తీ మేం చేస్తున్నాం.. 59 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం.. మీరు అన్ని చేస్తే ప్రజలు ఎందుకు ఓడిస్తారు.. టీ-ఆర్ఎస్ పెద్దలు ఆత్మ పరిశీలన చేసుకోవాలని తెలిపింది. మీరు బంఫర్ మెజారిటీ-తో అధికారంలోకి రాలేదు.. మీరు మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు 63 సీట్లతో వచ్చారు అని తెలిపింది. మేము 65 సీట్లతో అధికారులకు వచ్చాం.. 10 ఏళ్లలో ఎన్ని ఇండ్లు ఇచ్చారని అడిగింది. ప్రజలకు ఇండ్లు ఇవ్వలేదు కాబట్టి మిమ్మల్ని ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టారు.. మేము వచ్చి 15 నెలలు అయింది.. అప్పుడే అన్ని కావాలన్నట్టు-గా అక్కసు వేల కక్కుతున్నారు అని మండిపడింది. అయితే, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు దేశం కోసం ప్రాణాలు అర్పించారు.. వారి పేరు స్కీమ్స్ కి పెడితే ఎందుకంత కడుపు మంట అని ఎమ్మెల్సీ కవితను మంత్రి సీతక్క ప్రశ్నించింది. మీరు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇవ్వలేదు.. ఎన్నో హామీలు తుంగలో తొక్కారు.. రాష్ట్రం పరువు తీసింది మీరే.. తప్పుడు ప్రచారం చేయొద్దు.. ఎఫ్ఆర్బీఎం నిబంధనలకు విరుద్ధంగా అప్పుల కోసమే కార్పొరేషన్లను ఏర్పాటు- చేశారు..


ICICI Home Finance | కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా

బ్రాంచ్ ఆఫీస్: పార్ట్ ఏ యొక్క రెండవ అంతస్తు, ఎంఐజి, ధర్మారెడ్డి కాలనీ, జెఎన్‌టియు ఎదురుగా, కెపిహెచ్‌బి, హైదరాబాద్-500072

[రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనను చూడండి]

స్థిరాస్తుల విక్రయానికి నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 అనుసరించి స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ ప్రకటన.
దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాగా/ఛార్జ్ చేయబడిందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది, ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితో ఉందో అది"** అనే వాటిపై విక్రయించబడతాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మని డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేదీ & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (డి) | (సి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | సలాం బిన్ బారిక్ (రుణగ్రహీత) హీన మరియం (సహ రుణగ్రహీత) లోన్ అకౌంట్ నెం. NHKKY00001474312 | ఫ్లాట్ నం. 101 మరియు 102, మొదటి అంతస్తు, బంజారా స్క్వేర్, జిహెచ్ఎంసి నం. 8-2-723/2 & 8-2-723/1, ఖాజానగర్, ఫస్ట్ ల్యాన్సర్, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ | రూ. 78,71,545/- మార్చి 17, 2025 | రూ. 84,74,220/- / రూ. 8,47,422/- | ఏప్రిల్ 02, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | ఏప్రిల్ 09, 2025 మ॥ 02:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | ఏప్రిల్ 08, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | భౌతిక స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in)లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు/ నోటీసుకు ఏప్రిల్ 08, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది. లేనట్లయితే ఈ సెక్యూర్డ్ అసెట్స్ పై షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి.
కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో ఏప్రిల్ 08, 2025 సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ (ఇ) ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో ఏప్రిల్ 08, 2025న సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి.
తనిఖీ, వేలం లేదా టెండర్ల సమర్పణ యొక్క నిబంధనలు మరియు షరతులకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి.
అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.

తేదీ : మార్చి 22, 2025
ప్రదేశం : హైదరాబాద్

అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
CIN Number:- U65922MH1999PLC120106



यूनियन बैंक Union Bank of India (A Govt. of India Undertaking)

24641 సంగారెడ్డి బైపాస్ రోడ్ బ్రాంచ్
(ఇం.నెం. 4-7-33, బైపాస్ రోడ్, సంగారెడ్డి)
ఫోన్ నెం. 9909998242
ఇ-మెయిల్ ఐడి: ubin0912379@unionbankofindia.bank

స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1))
(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బైపాస్ సంగారెడ్డి బ్రాంచ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 06.01.2025** ప్రకారము **రుణగ్రహీత(లు): 1. లేట్ శ్రీ కుంచాల మాధవ తండ్రి కుంచాల సుభా రావ్,** ఇం.నెం. 4-7-25/9/1, బాలాజీ నగర్, సంగారెడ్డి-502001. మరణించిన శ్రీ కుంచాల మాధవ యొక్క ఆస్తి ప్రతినిధిగా చట్టబద్ధ వారసు(లు): **సహ-రుణగ్రహీత(లు): 2. శ్రీ కుంచాల రాజశేఖర్ తండ్రి కుంచాల సుభా రావ్,** ఇం.నెం. 4-7-25/9/1, బాలాజీ నగర్, సంగారెడ్డి-502001. **3.ఎ కుంచాల గౌరి భర్త కుంచాల మాధవ,** ఇం.నెం. 4-7-25/9/1, బాలాజీ నగర్, సంగారెడ్డి-502001 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 14,06,527.92 (రూపాయలు పధ్నాలుగు లక్షల ఆరు వేల ఐదు వందల ఇరవై ఏడు మరియు పైసలు తొంభై రెండు మాత్రమే)** + తదుపరి వడ్డీ + ఏవైన ఇతర చార్జీలు సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీతలు మరియు హామీదారులు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **21 మార్చి, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బైపాస్ సంగారెడ్డి బ్రాంచ్** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 14,06,527.92 (రూపాయలు పధ్నాలుగు లక్షల ఆరు వేల ఐదు వందల ఇరవై ఏడు మరియు పైసలు తొంభై రెండు మాత్రమే)** మరియు వడ్డీ, కమీషన్ మరియు చార్జీల క్రింద వర్తించును.
రుణగ్రహీత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.
**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:** తెలంగాణ, సంగారెడ్డి టౌన్ & జిల్లా, కాల్వకుంట వద్ద సర్వే నెం. 203/5 (పాతది) & 203/3 (కొత్తది)లలో 200 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 51/భాగము/ఎ (65 చ॥గ॥లు), ప్లాట్ నెం. 51/భాగము/బి (135 చ॥గ॥లు) లలోని భూమి మరియు భవనము యావదాస్తి. **సరిహద్దులు:** ఉత్తరం: 33 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 50 & 49, తూర్పు: ప్లాట్ నెం. 52, పడమర: 33 అడుగుల వెడల్పు రోడ్డు.

**తేది: 21.03.2025** అధీకృత అధికారి,
ప్రదేశం: సంగారెడ్డి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



MANAPPURAM HOME FINANCE LTD.

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923K12010PIC039179 యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్ అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబాయి-400093

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కోసం)

అయితే, దిగువ సంతకందారు మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (MAHOFIN) యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ *[యాక్ట్], 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(12) మరియు రూల్ 9 కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని మరియు దానిపై వర్తించే వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేశారు. రుణగ్రహీత పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, కింద సంతకందారు పైన పేర్కొన్న *[యాక్ట్] నియమాలలోని నిబంధన 9తో చదవబడిన సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను వినియోగించి, ఇక్కడ వివరించిన ఆస్తిని వాస్తవ స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు క్రింద పేర్కొన్న విధంగా సంబంధిత ఆస్తులకు మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉంటాయి:

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు/ లోన్ అకౌంట్ నంబర్ / బ్రాంచ్ | ఇంట్రెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించి వివరణ | డిమాండ్ నోటీసు పంపిన తేదీ & బకాయి మొత్తం | స్వాధీనం తేదీ |
|---|---|---|---|---|
| 1 | మేదరి మంగ, మేదరి రాజేందర్ MLAP0109032001/ కరీంనగర్ | తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా, కమాన్‌పూర్ మండలం, పి.ఓ. కమాన్‌పూర్, నాగరం గ్రామంలో పిన్: 505188 డోర్ నెం: 1-81, 200.00 చదరపు గజాల Acc ప్లింత్ ఏరియా విస్తీర్ణం 520 Sq Ft, తూర్పు-మేదరి శ్రీనివాస్ ఇల్లు, పడమర-పంథకాని రవి ఇల్లు, దక్షిణం-రోడ్డు, ఉత్తరం-రోడ్డు. | 18-12-2024 & రూ. 432020/- | 17-03-2025 |
| 2 | సులోచన కొడముంజ, కొడముంజ బాలరాజు MLAP0109012584 / కరీంనగర్ | కాట్కూర్ గ్రామం, అక్కన్నపేట మండలం, సిద్దిపేట జిల్లా, పి.ఓ. కాట్కూర్, తెలంగాణ, పిన్: 505466 H.NO-4 7/9, 43.16 చదరపు గజాలు లేదా 36.08 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, 388.5 sft ప్లింత్ ఏరియా మరియు 172.84 చదరపు గజాల ఖాళీ స్థలం లేదా 144.49 చదరపు మీటర్లు మొత్తం విస్తీర్ణం 216.00 చదరపు గజాలు లేదా 180.57 చదరపు మీటర్లు. తూర్పు-మరపల్లి యాదయ్య ఇల్లు, పడమర -సిసి రోడ్డు, దక్షిణం-మరపెల్లి దేవయ్య ఇల్లు, ఉత్తరం-బొజ్జ వెంకయ్య ఇల్లు. | 18-12-2024 & రూ. 511970/- | 17-03-2025 |
| 3 | మిట్టపల్లి స్వరూప, మిట్టపల్లి గంగరాజు, మిట్టపల్లి అనిల్ MHL01090021698 / కరీంనగర్ | రంగంపల్లి గ్రామం, పెద్దపల్లి టౌన్ అండ్ మండలం, పెద్దపల్లి జిల్లా, P.O పెద్దపల్లి HO, తెలంగాణ, పిన్: 505172 వద్ద బేరింగ్ GP H NO-3 49/8/A, కోడ్ నం-2016012 లోని మొత్తం ఏరియా 82.22 చదరపు గజాలు అంటే 68.75 చదరపు మీటర్లకు సమానం, A.C.C. రూఫ్డ్ ప్లింత్ ఏరియా 414.06 Sq.Feets మరియు A.C.C టాయిలెట్ల ఏరియా 41.25 Sq.Fts, PTIN నం-1172500788 ఆర్.సి.సి. రూఫ్డ్ ఇల్లు యొక్క మొత్తం భూభాగం. తూర్పు-కడారి బాలకృష్ణ ఇల్లు, పడమర-ప్రస్తుత రోడ్డు, దక్షిణం-మిట్టపల్లి వీరేష్‌బాబు ఇల్లు, ఉత్తరం-మచ్చ మహేందర్ ఇల్లు. | 18-12-2024 & రూ. 423821/- | 17-03-2025 |

తేది :22/03/2025, ప్రదేశం : తెలంగాణ
సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

## ప్రారంభమైన పది పరీక్షలు

100శాతం హాజరు



చిట్యాల మార్చి 21 (సాక్ష్యం) పదవ తరగతి పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. చిట్యాల మండలంలో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. తొలి రోజు పరీక్షలకు 433మందికి గాను 433 మంది విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాధికారి పానుగోటి సైదా నాయక్ తెలిపారు. పట్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గ్రీన్ గ్రో హై స్కూల్, న్యూ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ లలో పరీక్షల నిర్వహించారు. ఈనెల 21 నుండి ఏప్రిల్ 4 వరకు జరగనున్నాయి. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద ఇన్చార్జి అధికారులు విద్యార్థులను పూర్తిస్థాయి తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరిగింది.

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



చిట్యాల మార్చి 21(సాక్ష్యం);ఆశా వర్కర్లకు ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల లోనే పద్దెనిమిది వేల రూపాయల ఫిక్స్ డ్ వేతనం నిర్ణయించాలని ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు గంగుల జయమ్మ డిమాండ్ చేశారు.చిట్యాల మండల కేంద్రంలోని పి హెచ్.సి ముందు ఆశా వర్కర్ల యూనియన్ (సిఐటీయు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశా వర్కర్ల లెప్రసీ పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని కోరారు.ఈ ధర్నా కు బిజెపి జిల్లా నాయకులు చికిలమెట్ల అశోక్ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ మండల నాయకులు పోశబోయిన సైదమ్మ, పుష్పలత, బాగ్యమ్మ, లక్ష్మి , రేణుక,నీరజ,సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది వేడుకల కరపత్రం ఆవిష్కరణ

ఆలయ చైర్మన్ గుడు గుంట్ల రంగయ్య



కోదాడ మార్చి 21 (సాక్ష్యం) పట్టణంలోని శ్రీ గుంటి రఘునాథ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఉగాది వేడుకలు, పంచాంగ శ్రవణం నకు సంబంధించి కరపత్రమును ఆలయ చైర్మన్ గుడు గుంట్ల రంగయ్య ఆవిష్కరించారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఉగాది కవి సమ్మేళన కన్వీనర్ ఎస్ఎస్ రావు మాట్లాడుతూ మార్చి 30న ఉదయం 10 గంటలకు గుడి లో ఉగాది కవి సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు కోదాడ పరిసర ప్రాంత కవులు పాల్గొని తమ కవితలను వినిపించాలని కోరారు. ఆలయ అర్చకులు నల్లాన్ చక్రవర్తుల రాఘవాచార్యులు, కోదాడ రచయితల సంఘ అధ్యక్షులు పుప్పాల కృష్ణమూర్తి,భక్తులు పాల్గొన్నారు. గమనిక; కవి సమ్మేళనంలో పాల్గొనే కవులు తమ పేర్లను 94400 33633 సేకు శ్రీనివాసరావుకు ఫోన్ ద్వారా నమోదు చేసుకోగలరు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి..



కోదాడ మార్చి 21 (సాక్ష్యం) మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని యర్రవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లతీఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు హాజరై ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుబ్బారావు, మండల ఉపాధ్యక్షులు ఇర్ల సీతారాంరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటాచారి, అమరనాయిని వెంకటేశ్వరరావు, భాషాబోయిన భాస్కర్, మధు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక





కోదాడ మార్చి 21( సాక్ష్యం) కోదాడ మండల పరిధిలోని రామలక్ష్మి పురం గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ నూతన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గా కొప్పుల సుబ్బారెడ్డి, వైస్ చైర్మన్ అన్నెం నరసింహారెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం



కోదాడ మార్చి 21 (సాక్ష్యం) కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పి స్తూ బిల్లు, ఎస్సీ వర్గీకరణ చేస్తూ అసెంబ్లీలో ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీలకు బీసీ నాయకులు, దళిత సంఘ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడు తూ సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని తెలిపారు. గత 30 ఏళ్లుగా వర్గీకరణ కోసం పోరాడుతున్న మాదిగల కలను నెరవేర్చామన్నారు. బీసీలకు గతంలో ఎన్నడూ లేని విధంగా 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి, అమర్నాయిని వెంకటేశ్వరరావు, జడ వెంకటేశ్వర్లు,బాలే బోయిన ఏడుకొండలు,పులి సులోచన రావు ,పులి రాజారావు , వేనేపల్లి నరసింహారావు, పోతురాజు నరసయ్య, కన్నెబోయిన సింగరయ్య, బలబోయిన రామారావు, ఎలమర్తి వెంకటనారాయణ, కలకొండ గోపాలరావు, కాసాని పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏళ్ల నుండి రంజాన్ కిట్లు ఇస్తున్నది హరీష్ రావు

* రంజాన్ పండుగ ను అధికారికంగా గుర్తింపు ఇచ్చి,తోఫాలను ఇచ్చింది బి అర్ ఎస్ పార్టీ..
* కొన్ని దశబ్దాలుగా మైనార్టీ లను ఓ టు బ్యాంక్ గా వాడుకోవడం కాంగ్రె స్ సంస్కృతి..
* కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రెండో రంజాన్.. కాంగ్రెస్ ప్రభుత్వం రం జాన్ తోఫాను బంజేసింది..
* బి ఆర్ ఎస్ పార్టీ కి వచ్చే పేరును ఓర్వ లేక.. రాజకీయం గా ఎదురు కోలేక కాంగ్రెస్ పార్టీ విమర్శలు..
* పేద ముస్లిం ల,మైనార్టీ అభ్యున్న తికి కృషి చేసింది బిఆర్ఎస్ పార్టీ..
* అధికార అహంకారం తో.. పోలీస్ లను అడ్డు పెట్టుకొని.. మేము పం చె కిట్ల దగ్గరికి వచ్చి ఫోటో లకు ఫోజులు ఇచ్చిన కాంగ్రెస్...
* పోలీస్ అండతో జరగని పెండ్లి కి పత్రికలు పంచి నట్టు... ఫోటో ఫోజు ల కోసం టోకెన్స్ పంచారు.



సిద్దిపేట,సాక్ష్యంన్యూస్: రంజాన్ పర్వదినం పురస్కరించుకొని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గత కొనేళ్లుగా తన మిత్రుల సహకారం తో సిద్దిపేట పేద ముస్లిం లకు తన వం తు సహాయం గా కిట్లని పంపిణి చేస్తు న్నారు.అది ఓర్వ లేని కాంగ్రెస్ పార్టీ నేతలు రాజకీయం చేశారుని సిద్దిపేట బి ఆర్ ఎస్ పార్టీ మైనార్టీ నేతలు మం డి పడ్డారు.సిద్దిపేట లో కౌన్సిలర్ మో హిజ్,మైనార్టీ నాయకులు అతిక్ లు వేరు వేరుగా మాట్లాడారు.సిద్దిపేట నియోజకవర్గం లో హరీష్ రావు ఎన్నో ఏళ్లుగా రంజాన్ కు నిరుపేద ముస్లిం లకు తన వంతు సహాయం గా తన మిత్రుల సహకారం తో రం జాన్ కు నిత్యవసర సరుకులు అందజేస్తున్నార ని,అదే మాదిరిగా ఈ సంవత్సరం అందిచ్చేందుకు మదీనా ఫంక్షన్ హాలో పెట్టమని దాన్ని ఓర్వ లేక కాంగ్రెస్ పార్టీ నేతలు రాజకీయం చేసారన్నారు. హరీష్ రావు నియోజకవర్గ ఎమ్మెల్యే.. తను పేద ప్రజలకు ఏదైనా చేయాలి అనుకుంటారు.అది ప్రభుత్వం ఇచ్చిం ది హరీష్ రావు ఎలా ఇస్తాడు అనడం కాంగ్రెస్ పార్టీ అబద్దపు ప్రచారం చేస్తు న్నారు.హరీష్ రావు స్వంత గా తెస్తే కూడా కాంగ్రెస్ పార్టీ పంచుతా అనడం పోలీస్ లను ప్రజలను తప్పు దోవ పట్టీ యడమే అని మేము ఇచ్చిన టోకెన్స్ పక్కన పెట్టి కాంగ్రెస్ ఫోటో పెట్టుకొని దొంగ టోకెన్స్ ఇచ్చి కార్యకర్తలకు హరీ ష్ రావు,బి ఆర్ ఎస్ పార్టీ తెచ్చిన కిట్ల పంపిణి చేశారు.అధికార అహంకారం, పోలీస్ లను అడ్డుపెట్టుకొని దౌర్జన్యం గా కాంగ్రెస్ కిట్లను పంపిణి చేశారు.

కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి రెం డు ఏళ్ళు అవుతుంది ప్రభుత్వ పరం గా సిద్దిపేట లో కిట్లు ఇచ్చిందా సిద్దిపేట మైనార్టీ లకు కాంగ్రెస్ పార్టీ చేసింది ఏంటి సిద్దిపేట మైనార్టీ అభ్యున్నతికి కృషి చేశారు.పేద ముస్లిం మైనార్టీ లకు అండగ నిలిచారు.రంజాన్ పండుగను అధికారికంగా గుర్తించి పదేళ్ల పాటు ప్రతి యేటా ముస్లిం లకు తోఫా ఇచ్చిన ఏకైక ప్రభుత్వం బి ఆర్ ఎస్ పార్టీ ప్రభు త్వం కెసిఆర్ హరీష్ రావు లు బి ఆర్ ఎస్ పార్టీ కి హరీష్ రావు కి వచ్చే పేరు ను ఓర్వ లేక అధికార అహంకారం తో కాంగ్రెస్ పార్టీ పండగలను కూడా రాజ కీయం చేస్తుందన్నారు. బిఆర్ఎస్ నేతలను విమర్శిస్తున్నారు.దశా బ్దాలుగా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ లను ఓటు బ్యాంక్ గా వాడుకున్న చరిత్ర ఉందని గమనించాలి.

మైనార్టీ ల అభ్యున్నతికి కృషి చేసింది బి ఆర్ ఎస్ పార్టీ మైనార్టీ సంక్షేమం ఫై కాంగ్రె స్ పార్టీ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరా రు.ఈ కార్యక్రమంలో నాయకులు గోరేమియా, గౌస్, అద్న న్, ఆరిఫ్,ఖయ్యుమ్ పాషా,ఫసియుద్దీన్,అల్తాఫ్, జుబెర్, సబల్ తదితరులు పాల్గొ న్నారు.

## నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్




సాక్ష్యం న్యూస్ సదాశివపేట: సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల సహకారముతో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేసు రత్న ప్రసాద్ తెలిపినారు. కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ సహకారముతో నెహ్రూ యువ కేంద్ర సంగారెడ్డి తార కళాశాలలో జిల్లాస్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని ,ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి 18 నుండి 29 సంవత్సరాల మధ్య ఉన్న యువత ఎవరైనా అర్హులని తెలిపినారు. ఈ యువ ఉత్సవంలో ఏడు అంశాలలో యువతకు పోటీలు ఉంటాయని ప్రధానంగా సైన్స్ మేళా, డిక్లమేషన్, పోస్టర్ పెయింటింగ్, ఫోటోగ్రఫీ, గ్రూప్ డాన్స్ లలో పోటీలను నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో పాల్గొనే యువతకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ తో పాటు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన వారికి క్యాష్ ప్రైస్ తో పాటు సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపినారు. సైన్స్ మేళాలో గ్రూప్ గా పాల్గొనే వారికి మరియు గ్రూప్ డాన్స్ లో పాల్గొనే వారికి మొదటి బహుమతి 7000, రెండవ బహుమతి 5000, మూడవ మతి మూడువేలుగా ఉంటుందని తెలిపినారు. గ్రూప్ డాన్స్ లో పాల్గొనేవారు పదిమందికి మించి ఉండరాదని తెలిపినారు. ఫోటోగ్రఫీ, డిక్లమేషన్, పోస్టర్ పెయింటింగ్, స్టోరీ రైటింగ్ లలో పాల్గొనే వారికి మొదటి బహుమతి 3000, రెండవ బహుమతి 1500, మూడో బహుమతి వెయ్యి రూపాయలుగా ఉంటుందని తెలిపినారు. కావున యువత ఎక్కువ మొత్తంలో ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతము చేయాలని కోరినారు.ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర జిల్లా ప్రోగ్రామ్ అధికారి రంజిత్ రెడ్డి, ఎన్వైకె అధికారి కిరణ్, తారా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు, ఎన్ వై కే వాలంటీర్లు సాయిరాం, అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.

### కోర్టు భవనాల ఆస్తి పన్ను బకాయి మొత్తం చెల్లించినందుకు

## జిల్లా జడ్జి లక్ష్మీ శారదకు కృతజ్ఞతలు



మెదక్ జిల్లా ప్రతినిధి 21 మార్చ్ సాక్ష్యం: మెదక్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి జిల్లా గత కొంతకాలంగా కోర్టు భవనాల యొక్క ఆస్తిపన్ను బకాయి ఉండడం వల్ల ఈ విషయాన్ని జిల్లా జడ్జి లక్ష్మి శారద దృష్టికి మున్సిపల్ అధికారులు తీసుకెళ్లగానే తక్షణమే స్పందించి 1, కోటి70 లక్షల,42 వేల,046 రూపాయలు మున్సిపల్ అధికారులకు గురువారం నాడుచెల్లించినారు. బకాయిలు చెల్లించుటకు సహకరించిన కోర్టు సిబ్బందికి,మున్సిపల్ సిబ్బంది వార్డు ఆఫీసర్ ప్రహ్లాద్, ఆర్ఐ భవాని కి మరియు మున్సిపల్ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ న్యాయస్థానం ఆస్తి పన్నుబకాయి2004 నుండి బకాయిలు ఉండడంతో జిల్లా జడ్జి లక్ష్మి శారద దృష్టికి తీసుకెళ్లామని వెంటనే స్పందించి బకాయి మొత్తం కోర్టు చెల్లించిందని తెలిపారు. చెల్లింపులను దృష్టిలో పెట్టుకొని పట్టణ ప్రజలు తమ విధిగా ఆస్తిపన్ను నిర్ణయిత సమయంలో చెల్లించాలని ఆయన కోరా రు కోర్టు భవన బకాయి ఆస్తిపన్ను చెల్లించుటకు సహకరించిన కోర్టు సిబ్బందికి మరియు జిల్లా జడ్జ్ లక్ష్మి శారద స్పందించి ఇంత పెద్ద మొత్తం లో మున్సిపల్ కార్యాలయానికి పన్ను చెల్లించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## టూ టౌన్ ఎస్ఐకి సన్మానం



సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :రోడ్డు ప్రమాదం జరిగి రోడ్డుపై పడిన వ్యక్తిని గమనించి అతని వద్దకు వెళ్లి 108 అంబులెన్స్ పిలిపించి బంధువుల కు సమాచారం అందించి ఆసుపత్రికి పంపించి మానవత్వాన్ని చాటిన టూ టౌన్ ఎస్ఐ రాజేశం కు ప్రమాదం నుం డి కోలుకున్న వ్యక్తి కుటుంబ సభ్యులు శుక్రవారం రోజు కృతజ్ఞత లు తెలిపారు.వివరాల్లోకి వెళ్తే రాజేశం ఎస్ఐ గతంలో దుబ్బాక పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న సమయం లో 1601 2024 రోజు 04:00 సమ యంలో చింత జగదీష్ గ్రామం ముచెర్ల చెందిన వ్యక్తి దుబాక నుండి తన ఉరి కి మోటార్ సైకిల్ పై వెళుతున క్రమం లో దుబ్బాక మండలంలోని చికోడు గ్రామ శివారులో రోడ్ పైన ఒక పశువు అడ్డం రాగ చింత జగదీష్ కి బలమైన గాయాలు తగిలి స్పృహతప్పి కిందపడిపోగ అదే సమయంలో అటు వైపు వేలుచున్న జి.రాజేశం,ఎస్ఐ చూసి అతనికి శ్వాస వచ్చేలా చేసి వెంటనే దుబ్బాక హాస్పిటల్ కి చికిత్స కోసం పంపినారు.అప్పటినుండి చికిత్స పొందు తూ ఈ మధ్యనే సంపూర్ణ ఆరోగ్యవం తుడై హాస్పిటల్ నుండి బయటకు వచ్చినాడు,ఆరోజు ఆ సమయంలో రాజేశం ఎస్ఐ సమయానికి స్పందించి మానవత్వాన్ని చాటి హాస్పిటల్ కి పం పడం వల్లనే ఈరోజు చింత జగదీష్ ప్రాణాలతో హాస్పటల్ నుండి తిరిగి వచ్చాడని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్ ఉపేందర్ సమక్షంలో రాజేశం ఎస్ఐకి కృతజ్ఞతలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంచారు.

## పదవ తరగతి పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పదవ తరగతి పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య హై స్కూ ల్,ఎస్ ఆర్ కే డిజి హై స్కూల్,పారు పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో ఏర్పాటుచేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రశ్న పత్రాలు ఎన్ని గంటలకు పరీక్ష కేంద్రా లకు చేరాయి,ఏమైనా సమస్యలు ఉన్నాయా హాజరు శాతం తదితరు వివరాలను పరీక్షల నిర్వహణ అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్రాగునీరు,విద్యుత్,సెక్యూరిటీ,ఫర్నిచర్,మెడికల్ క్యాంపు తదితర సౌక ర్యాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలం అయినందున పరీక్ష రాసే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కల వకుండా అన్ని పరీక్ష కేంద్రాలలో చల్లని త్రాగునీరు,ఫ్యాను,ఓఆర్ఎస్ ప్యాకెట్ల తోపాటు అవసరమైన ఔషధాలు,మ రుగుదొడ్లు తదితర అన్ని సౌకర్యాలను సమకూర్చాలని,ఎలాంటి మాస్ కాపీ యింగ్ కు అవకాశం లేకుండా పరీ క్షలను పగడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ తొ విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి రామస్వామి ఉన్నారు.

## పశువులను అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తుల అరెస్ట్

* 20 పశువులను చండూరు గోశాలకు తరలించిన పోలీసులు

చిట్యాల మార్చి 21(సాక్ష్యం);అక్రమంగా పశువులను రవాణా చేస్తున్న వ్యక్తులను చిట్యాల పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. ఎస్సై ధర్మ తెలిపిన వివరాలు ప్రకారం చిట్యాల గ్రామ శివార్లలో ఉరుమడ్ల గ్రామ రహదారి వైపు నిందితులు మొహమ్మద్ షరీఫ్, పాషా మియా, సమీరుద్దీన్ లు అక్రమంగా గోవధ మరియు పశువులను రవాణా చేస్తున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై ధర్మ తన సిబ్బందితో అక్కడ చేరుకొని 20పశువులని స్వాధీనం చేసుకొని చండూర్ లోని గోశాలకు తరలించడం జరిగింది. నిందితుల వద్ద నుండి TS05FG3129 నెంబర్ గల స్కూటీని స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితులపై కేసు నమోదు చేసి విచారణ చేయడం జరుగుతుందని ఎస్సై ధర్మ తెలిపారు.

## కాంగ్రెస్ నేతల పరామర్శ...



సాక్ష్యంన్యూస్: జనగామ జిల్లా బ్యూరో జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జ్యోతి భాస్కర్ తల్లి జ్యోతి అంజమ్మ నిన్న కరెంట్ షాక్ తో మరణించగా విషయం తెలుసుకున్న శుక్రవారం రోజున టిపిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి తో కలిసి మృతదేహానికి పూల మాలలు వేసిన అనంతరం భాస్కర్ కుటుంబాన్ని పరామర్శించారు అంజమ్మ మృతి చాల బాధాకరమని కాంగ్రెస్ పార్టీ అంజమ్మ కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జనగాం జిల్లా ప్రధాన కార్యదర్శి మేడ శ్రీనివాస్, గారు జనగాం జిల్లా జాయింట్ సెక్రెటరీ గొలుసులదుర్గేష్, జనగామ పట్టణ మూడో వార్డు అధ్యక్షులు మచ్చ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను చెల్లించని పలు షాపులు, ఇండ్లు, బంక్‌లు సీజ్ చేసిన సబ్ కలెక్టర్

మిర్యాలగూడ మార్చి21 సాక్ష్యం: మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో 2016 నుంచి 2024 25 ఫస్ట్ ఫేస్ వరకు ఇంటి పన్నులు చెల్లించకుండా కాలయాపన చేస్తున్న డిఫాల్టర్ల లిస్టును మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణన్, మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, ఎమ్మార్వో హరిబాబు విడుదల చేశారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణన్ 100 మంది డిఫాల్టర్ల లిస్టును విడుదల చేశారు .అదేవిధంగా వారి బకాయిల వివరాలను కూడా ప్రకటించారు. 2016 నుంచి 2024 25 మొదటి మార్చి నాటికి మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో 2 కోట్ల 78 లక్షల 85892 బకాయిలు ఉన్నట్లు వారు పేర్కొన్నారు. వెంటనే ఆస్తి పనులు చెల్లించాలని లేనిపక్షంలో వారి ఆస్తులకు విద్యుత్తు నీటి సరఫరా వంటివి నిలిపివేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఇప్పటికే గత కొన్ని రోజులుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ భారీ మొత్తంలో బకాయిలు ఉన్న వారి కార్యాలయాలను, భవనాలను సీజ్ చేస్తున్నట్లు వివరించారు.పట్టణ పరిధిలో పలుచోట్ల పలు ఆఫీసులను,బంకు,పలు ఇండ్లను సీజ్ చేసిన అధికారులు. సీజ్ చేసిన సంబంధిత ఇంటికి లేదా కార్యాలయానికి మున్సిపల్ నీరు,కరెంటు నేటి నుంచి బంద్.ఇప్పటికైనా ప్రాపర్టీ టాక్స్ చెల్లించని యాజమాన్యం వెంటనే చెల్లించి రసీదు పొందగలరనీ తెలిపారు.



# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

* ముగ్గురికి తీవ్రగాయలు

చిన్నకోదూరు/సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :చిన్నకోదూరు మండలం కిష్టపూర్ దగ్గర రెండు ద్విచక్ర వాహనములు డీ కొట్టు కోగా ముగ్గురికి తీవ్రగాయలు అయ్యాయి,అంచ సంతోష్ రెడ్డి, పోరె డ్డి ఆనంద్ రెడ్డి,ఇద్దరు సిద్దిపేట నుండి సోమరంపే టకు వెళుతుండగా యెదు రుగా వచ్చిన మోరో బైక్ ను డీ కొట్టు కోగా వీరికి తీవ్ర గాయాలు అయ్యాయి 108లో సిద్ది పేటకు తరలించే క్రమంలో అంచ సంతోష్ రెడ్డి కదుపులో బల మైన గాయాలు కారణంగా అపస్మారక స్థితి లోకి వెళ్ళడు వెంటనే అప్రమతమై న అంబులెన్స్ ఈ ఏం టీ రాజురెడ్డి 108 హెడ్ ఆఫీస్ కి ఫోన్ చేసి డాక్టర్ మౌనిక సలాహలాతో సీపీఆర్ చేస్తు హాస్పిటల్ కి వెళుతుండగా సంతోష్ రెడ్డి కోలుకున్నాడు వీరిని సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ చేసా మనీ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి ఎమర్జెన్సీ డ్యూటీ లో ఉన్న డాక్టర్ మౌనిక రెడ్డి మరియు ఆర్ఏంఒ,పీజీ డాక్టర్లు చిన్న కోడూర్ అంబులెన్స్ సి బ్బంది రాజు రెడ్డి,రవీందర్ ను అభినం దించారు.పేషెంట్ కుటుంబ సభ్యులు మరియు బంధు వులు కూడా అంబు లెన్స్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియ చేశారు.

## ట్రాక్టర్ హైడ్రాలిక్ కేబుల్ ఫెయిల్ అయి యువకుడి మృతి

కొమ్ములవంచ గ్రామవాసి..జాటోత్ రమేష్



సాక్ష్యం న్యూస్ మార్చి 21 దంతాలపల్లి ప్రతినిధి ట్రాక్టర్ యొక్క హైడ్రాలిక్ కేబుల్ ఫెయిల్ అయి ట్రాక్టర్ డబ్బా పైకి లేవగా దానిని రిపేర్ చేసే క్రమంలో ప్రమాదవశాత్తు ఒకేసారి డబ్బా కింద పడి యువకుడు మృతి చెందిన సంఘటన దంతాలపల్లి మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు జాటోత్ రమేష్ (35 సం,లు)దుబ్బతండా కొమ్ములవంచ గ్రామం, నరసింహలపేట మండలానికి చెందిన యువకుడు గురువారము రాత్రి సమయంలో బొడ్లాడ శివారులో తనకి గల వ్యవసాయ భూమిలో పండించిన మొక్కజొన్న పంటను ఇంటికి తరలించేందుకు ట్రాక్టర్ లో లోడ్ చేసే క్రమంలో ట్రాక్టర్ యొక్క హైడ్రాలిక్ కేబుల్ ఫెయిల్ అయి ట్రాక్టర్ డబ్బా పైకి లేవగా దానిని రిపేర్ చేసే క్రమంలో ప్రమాదవశాత్తు ఒకేసారి డబ్బా మృతుని మీద పడడంతో మృతుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడని మృతుని భార్య జాటోత్ నీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పిల్లల రాజు తెలిపారు.

## క్షతగాత్రులను పరామర్శించిన పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

* నర్సింహులపేట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

*కూలీ పనులకు వెళ్తున్న కూలీలపై విషాదం ఒకరు మృతి, 17 మంది గాయాలు



సాక్ష్యం న్యూస్ మార్చి 21 దంతాలపల్లి ప్రతినిధి మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని నాగారం గ్రామ శివారులో శుక్రవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కూలీ పనులకై వెళ్తున్న మిర్చి కూలీల వాహనం నాగారం గ్రామ రోడ్డు వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో తొర్రూర్ మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన గూడెల్లి అరుణ (భర్త సాయిలు) అనే మహిళ దుర్మరణం చెందగా, మరో 17 మంది కూలీలు తీవ్రంగా గాయపడ్డారు.కూలీలంతా చర్లపాలెం మరియు ఫతేపురం గ్రామాలకు చెందినవారు కాగా ఉదయం పనులకు వెళ్లే క్రమంలో ఈ విషాదకర ఘటన చోటుచేసుకుంది. ప్రమాదానికి గురైనవారిని సహచర కూలీలు వెంటనే స్థానికుల సాయంతో మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్కు తరలించారు. ప్రమాద స్థలంలో విషాద వాతావరణం నెలకొంది.విషయం తెలిసిన వెంటనే పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని మృతురాలి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. బాధితులకు తక్షణంగా హార్దికసహాయాలను అందించారు. పరిస్థితిపై డాక్టర్లతో మాట్లాడి, మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ..*రోజూ కూలీకి వెళ్లే సాధారణ ప్రజలపై ఇలాంటి ప్రమాదాలు సంభవించడం ఎంతో దురదృష్టకరం. ప్రతి ఒక్కరూ ప్రయాణాలలో తగిన జాగ్రత్తలు పాటించాలి. మృతురాలి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. బాధితుల సంక్షేమానికి ఎలాంటి సహాయం అవసరమైనా అందించేందుకు సిద్ధంగా ఉన్నాం అని తెలిపారు.

## గంగమ్మ తల్లిని దర్శించుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్



చిన్నకోదూరు/సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :చిన్నకోదూరు మండల కేంద్రంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి గంగమ్మ తల్లి జాతర మహోత్సవనికి కాంగ్రెస్ ఫిషర్మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్,సంఘము సభ్యుల ఆహ్వానం మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ గంగమ్మ తల్లిని ద ర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ గంగమ్మ తల్లి దీవెనలతో చిన్నకో దూరు మండల ప్రజలు ఆయురారో గ్యాలతో సుఖ సంతోషలతో ఉండాలని పాడి పంటలు అభివృద్ధి చెందాలని గంగదేవిని వేడుకున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ చొరవతో ఆల యాన్ని మరింత అభివృద్ధి చేస్తామని గంగపుత్ర సంఘము సభ్యులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఉప అధ్యక్షులు సందబోయిన పర్శ రాం,ఎస్సి సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్,కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి,ఎస్సి సెల్ మండ ల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్,యూత్ కాంగ్రెస్ మండల ఉప అధ్యక్షులు ఉడుత ప్రశాంత్,యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్ నాయకులు మాసం శేషు, ఉడుత వేణు,ఉడుత నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం కష్టపడ్డ వారికే పదవులు మండల మాజీ అధ్యక్షులు ఎండీ ఇమ్రాన్

* కాంగ్రెస్ పార్టీలో ప్రతి కార్యకర్తకు గుర్తింపు

* అదనపు జిల్లా పబ్లిక్ ప్రాసిక్యుటర్ ఆత్మ రాములుకు ఘనసన్మానం

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుం దని,ఎవరికి ఏ పదవి ఎవరికి ఇవ్వాలో అధిష్టానానికి తెలుసని నంగునూర్ మండల మాజీ అధ్యక్షులు ఎండీ ఇమ్రాన్ అన్నారు.శుక్రవారం రోజు నూతనంగా నియామకమైన జిల్లా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాదుల ఆత్మ రాములును కాంగ్రెస్ పార్టీ తరుపున మండల మాజీ అధ్యక్షులు ఎండీ ఇమ్రాన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మా నించారు.ఈ సందర్భంగా మండల మాజీ అధ్యక్షులు ఎండీ ఇమ్రాన్ మా ట్లాడుతూ ఆత్మ రాములు కాంగ్రెస్ పార్టీలో లో క్రియాశీలకంగా పనిచేస్తు న్నారని తెలిపారు.గతంలో ఎన్ఎస్ యూఐ ,యూత్ కాంగ్రెస్,కాంగ్రెస్ పార్టీ లో పని చేశారని గుర్తుచేశారు.న్యాయ వాద వృత్తిని విజయవంతంగా కొనసా గిస్తున్నారనీ,అదే సమయంలో కాంగ్రె స్ కార్యకర్తలకు న్యాయపరమైన సల హాలు ఇచ్చారని తెలిపారు.గతంలో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ కార్యకర్తలపై పెట్టిన అక్రమ తన వాదనలు విని పించి,పార్టీ కార్యకర్తలకు ధైర్యాన్ని చ్చారన్నారు.ఆత్మ రాములు సేవలను పార్టీ అధిష్టానం గుర్తించి అదనపు జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించిందనీ,పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు వస్తుందన్నదానికి ఇదే నిదర్శనమన్నారు.త్వరలోనే అధిష్టానం అన్ని నామినేటెడ్ పద వులు ఇస్తుందని,కష్టపడ్డ ప్రతి కార్యకర్త గుర్తింపు ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయ కులు బోజు రాములు,పోల్ రెడ్డి నగేష్, నవీన్,అభిరామ్,లడ్డు,మహేందర్, శ్రీధ ర్,బొజ్జ గోపి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్లతో ప్రిన్సిపాల్ సెక్రటరీ దాన కిషోర్ సమావేశం






సిద్దిపేట సాక్ష్యం న్యూస్ : ఎల్ఆర్ఎస్ 2020 స్కీమ్ క్రింద ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసు కున్న దరఖాస్తుదారుల కొరకు ప్రభుత్వం 25 శాతం రిబెట్ తో కూడిన చెల్లింపు ద్వారా ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ఫీజును మార్చి నెలాఖరు లోపు చెల్లిస్తే 25 శాతం రిబేటు వర్తిస్తుందని ఈ విషయాన్ని ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు వివరిస్తూ,రిబేట్ సదుపాయం సద్వినియోగం చేసుకు నేలా చూడాలని,ఇప్పటి వరకు ఎంత మంది పెమెంట్ చేశారు.తదితర వాటి పై శుక్రవారం గూగుల్ మీట్ ద్వారా దాన కిషోర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహిం చారు.ఈ గూగుల్ మీ ఇంట్లో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్ అనంతరం జిల్లా అధి కారులతో మాట్లాడుతూ జిల్లాలో మొత్తం మున్సిపల్,పంచాయితి పర ధిలో పెండింగ్ దరఖాస్తులు ఈ నెల 31 లోగా పేమెంట్ చేయాలనీ, గడువులోగా కడితే 25 శాతం రీబెట్ వర్తిస్తుందని,గడువు ముగిసిన తరు వాత 25 శాతం రిబెట్ వర్తించదని అన్నారు.మున్సిపల్,పంచాయితి, మీ సేవలో , ఎల్ఆర్ఎస్ మెయిల్ ద్వారా కూడా కట్టవచ్చని,ఈ అవకాశం కొద్ది రోజులే ఉన్నందున దీనిని సద్విని యోగం చేసుకోవాలని,అందుకు అధి కారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ గూగుల్ మీట్ లో డీపీఓ దేవకీదేవి,మున్సిపల్ కమిష నర్లు,డిటిసీపీఓ సంభందిత అధికా రులు,తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలా బాద్ చే జారీ చేయనైన ది.ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ఫీజును మార్చి నెలాఖరు లోపు చెల్లిస్తే 25 శాతం రిబేటు వర్తి స్తుందని ఈ విషయాన్ని ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుదారులకు వివరిస్తూ,రిబేట్ సదుపాయం సద్వినియోగం చేసుకు నేలా చూడాలని ,ఇప్పటి వరకు ఎంత మంది పెమెంట్ తదితర వాటి పై శుక్ర వారం గూగుల్ మీట్ ద్వారా దాన కిషో ర్ ప్రిన్సిపాల్ సెక్రటరీఅన్ని జిల్లాల కలెక్ట ర్లతో సమావేశం నిర్వహించారు.అనం తరం కలెక్టర్ అధికారులతో మాట్లాడు తూ జిల్లాలో మొత్తం మున్సిపల్,పం చాయితి దరఖాస్తులు 20,381 ఎల్ ఆర్ఎస్ దరఖాస్తుల లో 1584 పే చేయడం జరిగిందని,ఇందులో 620 మందికి ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగిం దని అన్నారు.మిగితా పెండింగ్ దరఖా స్తులు మార్చ్ 31 లోగా పేమెంట్ చే యాలనీ,గడువులోగా కడితే 25 శాతం రీబెట్ వర్తిస్తుందని,గడువు ముగిసిన తరువాత 25 శాతం రిబెట్ వర్తించదని అన్నారు.

మున్సిపల్, పంచాయితి,మీ సేవలో ,ఎల్ఆర్ఎస్ మెయిల్ ద్వారా కూడా కట్టవచ్చని,ఈ అవకాశం కొద్ది రోజులే ఉన్నందున దీనిని సద్విని యోగం చేసుకోవాలని,అందుకు అధి కారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.గూగుల్ మీట్ లో అదన పు కలెక్టర్ శ్యామలాదేవి,ట్రైనీ కలెక్టర్, సంభందిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు కాంప్లెక్స్ నిర్మించడం కోసం స్థల పరిశీలన చేసిన కలెక్టర్,జడ్జి



సిద్దిపేట సాక్ష్యం న్యూస్ : దుబ్బాక పట్టణంలో కొత్తగా కోర్టు కాంప్లెక్స్ నిర్మించడం కోసం కావలసిన స్థల అన్వేషణ జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి తో కలిసి జిల్లా జడ్జి సాయి రమాదేవి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.జిల్లా జడ్జి మరియు జిల్లా కలెక్టర్ సంయుక్తంగా మాట్లాడుతూ సుప్రీంకోర్టు కమిటి మేరకు కోర్టు కంప్లెక్ కి 4 ఎకరాల స్థలం కేటాయిం చాలని దీనివల్ల న్యాయం కోసం వచ్చే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని తెలిపిన విధంగా దుబ్బాక జిల్లా న్యాయ రెవెన్యూ మున్సిపల్ ఆర్ అండ్ బి ఇతర అధికారులందరూ కలిసి ఇదివరకు కేటాయించిన 1.32 ఎకరంలలో చుట్టూ ఉన్న ప్రభుత్వ భవనాలను అవసరమైన మేరకు ఆవరణ లో గల స్థలాన్ని కుదించడమో లేక ఇక్కడ నుండి మార్చడం జరిపి అన్ని విధాల అనుకూలమైన స్థలాన్ని న్యాయస్థానం అధికారులకు అప్పగిం చడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ సర్వే అధికారులు దీనికి సంబంధించిన పూర్తి ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించి మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి శాఖ వారు సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారమే కోర్టు కాంప్లెక్స్ డిజైన్ ను రూపొందించాలని తెలి పారు.అతి త్వరలో స్థలాన్ని సేకరణ పూర్తి చేసి భవన నిర్మాణం ప్రారం భించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ దుబ్బాక పట్టణంలోని పాత తహసి ల్దార్ కార్యాలయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు మరియు దుబ్బాక సమీకృత కార్యాలయ సముదాయా లను పరిశీలించి ఖాళీగా ఉన్న గదు లలో ఇతర కార్యాలయాలకు కేటాయించేందుకు సంబంధిత అధికారు లతో చర్చించాలని తాసిల్దార్ సంజీవ్ కి తెలిపారు.వీరి వెంట ఆర్డిఓ సదానం దం,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తాసిల్దార్ సంజీవ్ ఇతర శాఖల అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ,దాతృత్వం,ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో(సాక్ష్యం న్యూస్) :క్రమశిక్షణ,దాతృత్వం,ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సహృదయ అనాథ వృద్ధాశ్రమ నిర్వాహకులు,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం రాష్ట్ర నాయకులు మహమ్మద్ చోటు బాయ్ ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ ముద్రించిన గోడ ప్రతులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ముస్లింలు చంద్రమాన క్యాలెండర్ ను అనుసరిస్తారని,చంద్రమాన క్యాలెండర్ ప్రకారం వచ్చే 9 వ నెలనే రంజాన్ మాసం.ఈ రంజాన్ మాసంలోనే ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ వ్రాయబడిందని,అందుకుగాను రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదిగా భావిస్తారని అన్నారు.ముస్లిం సోదర సోదరీమణులు రంజాన్ మాసంలో అత్యంత భక్తిశ్రద్ధలతో పవిత్రంగా రోజా ఉంటూ ఉంటారని, రోజా ఉన్న ముస్లింలు రంజాన్ మాసంలో అత్యంత నీతి నియమాలతో నిష్టతో కూడిన ఉపవాస దీక్షలో ఉండి అల్లాను ఆరాధిస్తారని తెలిపారు.ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలో ఉండి ఫిత్రా జకాత్ దానధర్మాలు చేస్తుంటారని,పండుగలు మన జీవన స్రవంతిలో భాగమై మన జాతీయతను,మన సంస్కృతి వికాసానికి దోహదం చేస్తున్నాయని తెలిపారు.పండుగ అనేది ఏ మతానికి సంబంధించినదైన సరే దాని వెనుక ఒక సందేశం దాగి ఉంటుందని,పండుగ మానవాళికి హితాన్ని బోధిస్తుందని అన్నారు.ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుందని అన్నారు.అల్లా ప్రబోధించినట్టుగా చోటు బాయ్ కూడా అత్యంత దాతృత్వంతో సహృదయ అనే అనాధ వృద్ధాశ్రమం నడపడమే కాకుండా ఎన్నో సేవా కార్యక్రమాలు, ఎన్నో దానధర్మాలు చేస్తూ ఎంతో విశ్వాసం నమ్మకంతో ఉండే సహృదయ వృద్ధాశ్రమం నిర్వాహకులు,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ చోటు బాయ్ ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,మాజీ జెడ్పీటీసీ,కొత్తపల్లి మాజీ సర్పంచ్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు తూల్ల రవి,కాజీపేట మండల అధ్యక్షుడు అనిల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ప్రతిబానుప్రసాద్, జిల్లా నాయకులు నాంపెల్లి యాదగిరి,మహిళా నాయకురాలు తీగల సునీత గౌడ్,కర్ర శ్రీనివాస్ రెడ్డి, ఎండీ రషీద్,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి!



జిల్లా రైతు రక్షణ సమితి అధ్యక్షులు అక్క మొల్ల మైసయ్య యాదవ్!!

సాక్ష్యం న్యూస్,శివంపేట. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాసంగి పంటకు ఎండిపోయిన పొలాలకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా శివంపేట మండలం పంబండ ఉసిరిక పల్లి, శంకర్ తండా, గ్రామాలలో వరి ఎండిపోయిన రైతుల పొలాలను పరిశీలించడం జరిగింది.రైతులు వ్యవసాయ మీదనే ఆధారపడి కుటుంబాన్ని పోషించుకుంటున్నారు కాబట్టి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని కోరుచున్నాము. ఒక ఎకరాకు 30000 పెట్టుబడి పెట్టి చేతికి వచ్చిన పంట ఎండిపోవడంతో రైతులు బిక్కుబిక్కుమని ఏడుస్తున్నారు. కుటుంబాన్ని రైతంగం మీదనే ఆధారపడి జీవన గడుపుకునే రైతులకు దిక్కుతోచని స్థితిలో రోడ్డుపైన పడే పరిస్థితి వచ్చింది.

రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు రైతు రుణమాఫీ పూర్తిగా చెల్లించాలని రైతు భరోసా ఇప్పటివరకు మూడు ఎకరాల వరకే చెల్లించగలరని మిగతాది కూడా 10 ఎకరాల వరకు రైతుకు రైతు భరోసావెంటనే అందించాలని తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా కమిటీ సభ్యులు జిల్లా గౌరవ అధ్యక్షులు అక్క మొల్ల మైసయ్య యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు అంతం గారి వెంకటేశం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పంట పొలాలు పరిశీలించడం జరిగింది.ప్రభుత్వం వెంటనే సందేశించి జిల్లా అధికారులకు ఆదేశాలు ఇచ్చి రెండు మూడు రోజుల్లో పంట పొలాల పరిశీలించి ఒక రైతుకు ఎకరానికి 30 వేల నష్టపరిహారం చెల్లించాలని మెదక్ జిల్లా సంఘం తరపున రైతుల తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా కార్యవర్గం సభ్యులు రైతులు ఉన్నారు.ఏర్పుల బాసయ్య నాగన్న మల్లేష్ ఏ నరసింహులు అక్క మొల్ల కుమార్ యాదవ్ నాగనోళ్ల చిన్న మల్లేష్ నాగనోళ్ల ఆంజనేయులు ఉసిరిక పల్లి శంకర్ తండా శంకర్ నాయక్ ఫుల్ సింగ్ నాయక్ ఈరా నాయక్ రైతులు పాల్గొన్నారుసుమారు 20 మంది రైతుల పొలాలు పరిశీలించడం జరిగింది.



## పేకాట స్థావరం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్,పోలీసుల దాడి



* 9,480 వేల రూపాయలు,03 మొబై ల్ ఫోన్లు,స్వాధీనం

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెల్కటూర్ గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టా స్క్ ఫోర్స్ పోలీసులు,త్రీ టౌన్ పోలీ సులు వెళ్లి రైడ్ చేసి నలుగురిని అదు పులోకి తీసుకున్నారు మరో ముగ్గురు పారిపోయినారు.వారి వద్ద నుండి 94 80 వేల రూపాయలు,03 మొబైల్ ఫోన్లు,స్వాధీనం చేసుకున్నారు.త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశో ధన ప్రారంభించారు. పేకాట ఆడిన వారి వివరాలు.... పెరుగు కిష్టయ్య తండ్రి ఐలయ్య, నివాసం వెలికట్ట,లెంకలా కనకయ్య తండ్రి భూపతి,నివాసం పొన్నాల,వల్లపు కనకయ్య తండ్రి కొండయ్య, నివాసం మర్పడుగా,మహమ్మద్ నహీం తండ్రి శఫయుద్దీన్,నివాసం దుద్దెడ. పారిపోయిన వారి వివరాలు రాము,నివాసం నాంచారు పల్లి,కిషన్, గ్రామం వెల్కటూర్,వారి నివాసం సిద్దిపేట.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికా రులు,పోలీసులు మాట్లాడుతూ గ్రామా లలో,పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట,బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్న ట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు స మాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టా స్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712 667445, 8712667446,87126 67447 లకు సమాచారం అందించా లని సూచించారు.సమాచారం అం దించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## మూగ జీవాలను సజీవ దహనం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

మేకల రవి సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి



ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్) : ఖీలా వరంగల్ గ్రౌండ్ సమీపంలో ఉన్న గొర్రెల శాలను గుర్తు తెలియని దుండగులు కాల్చివేసిన స్థలాన్ని పరిశీలించిన సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి అనంతరం మాట్లాడుతూ మూగజీవాలైన సుమారు 400 గొర్రెలను సజీవ దహనం చేయడం ఘోరమైన చర్య గా పేర్కొన్నారు. బాధిత కుటుంబం సుమారు 50 లక్షల వరకు నష్టపోవడం జరిగినది కావున దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే 30 లక్షల ఆర్థిక సహాయం అందించాలని లేకుంటే ఆ కుటుంబం రోడ్డున పడే పరిస్థితి ఉన్నందున ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పనాస ప్రసాద్ సిపిఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి సంగి ఎలేందర్ దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు రాచర్ల రాజేందర్ డిహెచ్పిఎస్ ఖిహెచ్పిఎస్ వరంగల్ మండల కార్యదర్శి మంద నవీన్ డిహెచ్పిఎస్ నాయకులు ఠాకూర్ సునీత తదితరులు పాల్గొన్నారు.


# ఎమ్మెల్యే శ్రీ గణేష్‌కు వినతి పత్రం సమర్పించిన చర్చ్ పాస్టర్స్



సికింద్రాబాద్ కంటోన్మెంట్ మార్చ్ 21 (సాక్ష్యం న్యూస్)సికింద్రాబాద్ సి ఎస్ ఐ వెస్లీ చర్చ్ ప్రాంగంణ లోని పాస్టర్స్ రెసిడెన్షియల్ క్వార్టర్స్ ను పునర్నిర్మించుకోవడం కోసం మున్సిపల్ శాఖ నుంచి అనుమతులు ఇప్పించవలసిందిగా చర్చ్ ప్రతినిధులు ఎమ్మెల్యే శ్రీగణేష్ ను పికెట్ లోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలసి వినతిపత్రం సమర్పించారు. చర్చ్ ప్రతినిధుల వినతి పై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మున్సిపల్ కమీషనర్ తో ఫొన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించాల్సింది సూచించడం జరిగింది. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకువస్తే పూర్తి సహాయం అందిస్తానని ఎమ్మెల్యే చర్చ్ ప్రతినిధులకు హామి ఇవ్వడం జరిగింది. వినతి పత్రం సమర్పించిన వారిలో వెల్సీ చర్చ్ ఫాదర్ దేవ సహాయం తో పాటు ఇతర ప్రతినిధులు సామ్సన్, డి. ఎం. విల్సన్ తదితరులు ఉన్నారు.

## భూలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవంలో పాల్గొన్న సంఘు సేవకులు!

తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!



సాక్ష్యం న్యూస్ ,శివంపేట. శివంపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహిస్తున్న భూలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శివంపేట మండల సంఘు సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ముఖ్య అతిథులుగా హాజరైనారు. అనంతరం భూలక్ష్మి అమ్మవారి జాతర ఉత్సవ కమిటీ సభ్యులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తను ఘనంగా శాలువతోసన్మానించారు. ఈ సందర్భంగా తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ శివంపేట గ్రామ దేవత భూలక్ష్మి అమ్మవారి దయవల్ల గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో పాడిపంటలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు మరియు భూలక్ష్మి అమ్మవారి భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ ను ఢీకొన్న లారీ.. ఇద్దరు మృతి ఒకరికి గాయాలు



శంకర పట్నం సాక్ష్యం న్యూస్: శంకరపట్నం మండలం కేశపట్నం బస్టాండ్ ఎదురుగా జాతీయ రహదారిపై వరంగల్ నుండి కరీంనగర్ వెళ్తున్నటువంటి లారీ కేశపట్నం నుండి మక్తకు వెళుతున్న షేక్ అజీమ్ (35 )అతని కుమారుడు అబ్దుల్ రెహమాన్ (10) లు మోటార్ సైకిల్ పై మక్తకు వెళుతుండగా లారీ ఓవర్ స్పీడ్ గా వచ్చి అజీమ్ ను మరియు అతని కుమారుడు రెహమాన్ ను ఢీకొనడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. వీరితోపాటు రోడ్డు పక్కన ఉన్న మాందాడి శ్రీనివాస్ రెడ్డి 35 కి కుడి భుజము మరియు కుడి కాలు కు దెబ్బ తగిలింది. ఇది చూసిన స్థానికులు 108 కి ఫోన్ చేయడంతో 108 సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి పైలెట్M. గోపికృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులని అంబులెన్స్ లోనికి తీసుకొని ప్రథమ చికిత్స అందిస్తూ హుజురాబాద్ ప్రభుత్వా సుపత్రికి తరలించడం జరిగింది.

## దంతాలపల్లి రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



సాక్ష్యం న్యూస్ మార్చి 21 దంతాలపల్లి ప్రతినిధి దంతాలపల్లి మండలం కేంద్రంలోని రైతు వేదికలో ప్రభుత్వ అధికారులు స్పెషల్ ఆఫీసర్ డిఎఫ్ఓ వీరన్న చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమములో ఏ.ఎమ్.సి తొర్రూర్ వైస్ చైర్మన్ గూగులోత్ భట్టు నాయక్ ఎంపీడీవో,ఎమ్మార్వో,జిల్లా నాయకులు గురుపాల్ రెడ్డి లింగారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్, మండల నాయకులు పోన్నెటి బాలాజీ, బొడ్డుపల్లి వెంకన్న, ఎల్లు శ్రీనివాస్ రెడ్డి, వెలిశాల శంకర్, చర్లపెల్లి శ్రావణ్, నరేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## భూలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.!

పులిమామిడి నవీన్ గుప్తా !!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట. శివంపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహిస్తున్న భూలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరైనారు. అనంతరం భూలక్ష్మి అమ్మవారి జాతర ఉత్సవ కమిటీ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తను ఘనంగా శాలువతోసన్మానించారు. ఈ సందర్భంగా పులిమామిడి నవీన్ గుప్తా మాట్లాడుతూ శివంపేట గ్రామ దేవత భూలక్ష్మి అమ్మవారి దయవల్ల గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో పాడిపంటలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి నవీన్ గుప్తా యువసేన సభ్యులు మరియు భూలక్ష్మి అమ్మవారి భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన పోలీస్ కమిషనర్

* పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు
* పరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ 2023 అమలు



సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :సిద్దిపేట పట్టణంలో ఉన్న పదవ తరగ తి వార్షిక పరీక్ష కేంద్రాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఎస్ ఆర్ కే టెక్నో స్కూల్ తదితర పరీక్ష కేంద్రాలను పరిశీలించి పరీక్షలు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 79 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది అధికా రులు అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు.పరీక్షా కేంద్రాలకు పేపరు వచ్చే టప్పుడు తీసుకొని వెళ్లేటప్పుడు తప్ప కుండా ఎస్కార్ట్ ఉండాలని సూచించా రు.పరీక్షలు జరిగే సమయంలో అధికా రులు పెట్రోలింగ్ నిర్వహించడం జరు గుతుందన్నారు.ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్,టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్,పోలీస్ అధికా రులు సిబ్బంది పాల్గొన్నారు.

## పరీక్షల కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : పదవ తరగతి పరీక్షల కేంద్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు.శుక్రవారం వరంగల్ నగరంలోని ప్లాటినం జూబ్లీ పాఠశాల, గీసుగొండ మండలంలోని గీసుగొండ జెడ్పి హెచ్ ఎస్, ధర్మారం జిల్లా పరిషత్తు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కల్పించిన మౌళిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు.ఎలాంటి మాల్ ప్రాక్టీసుకు అవకాశం ఇవ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్‌వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, వాచీలు, కాలిక్యూలేటర్లు అనుమతించొద్దని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులతో పాటు, సిబ్బందిని నిశిత పరిశీలన తదుపరి తర్వాతనే అనుమతించాలని ఆయన తెలిపారు.పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణాలో పోలీస్ ఎస్కార్ట్ తో చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు.మొదటి రోజు నిర్వహించిన పదవతరగతి పరీక్షకు 9238 మంది విద్యార్థులకు గాను 9223 మంది. 99.8 శాతంతో హాజరు, 15 మంది గైరుహాజరు అయినారనిజిల్లా విద్య శాఖ అధికారి పేర్కొన్నారు.కలెక్టర్ వెంట జిల్లా పరీక్షల సహాయ కమిషనర్ అరుణ, చీఫ్ సూపరింటెండెంట్లు తదితరులు ఉన్నారు.

# పరీక్ష లు బాగా రాయండి

అన్ని కేంద్రాల్లో మౌలిక వసతులు ఉండాలి ఎలాంటి ఇబ్బంది రావద్దు



మెదక్ జిల్లా ప్రతినిధి 21 మార్చ్ సాక్ష్యం కొల్చారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి పరీక్ష కేంద్రాలని పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్ ఈరోజు నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అయిన నేపథ్యంలో శుక్రవారం.కొల్చారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పదవ తరగతి పరీక్ష నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. విద్యార్థులు తొలి రోజంతటి ఉత్సాహంతో మిగిలిన అన్ని పరీక్షలను కూడా సమర్థవంతంగా వ్రాయాలని ఆకాంక్షించారు. అలాగే పరీక్షలు నిర్వహణ నిబంధనలను పకడ్బందీగా పాటించాలని అధికారులను ఆదేశించారు. మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. మిగిలిన పరీక్షలు విద్యార్థులు ఏ విధమైన ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో వ్రాసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో భద్రత, పర్యవేక్షణ, విద్యార్థులకు తాగునీరు, లైటింగ్, ఫర్నిచర్, టాయిలెట్ సదుపాయాల ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈరోజు జిల్లా వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలకు 10402 హాజరు కావాల్సి ఉండగా, 10,373 మంది హాజరయ్యారని, వివిధ కారణాల చేత 29 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ ఫీడ్ బ్యాక్ అందించేలా అవగాహన కల్పించండి



బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజి వాకడే

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : స్వచ్ఛ సర్వేక్షన్2024 యందు ఫీడ్ బ్యాక్ (ప్రజాభిప్రాయం) అందించేలా అవగాహన కల్పించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని థానాజి వాకడే అధికారులను ఆదేశించారు. శుక్రవారం మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ల (సి ఓ)తో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్2024 యందు సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో నగరానికి ఎక్కువ మార్కులు సాధించడానికి ప్రజలను భాగస్వాములను చేసి సమాచారం అందజేయడం వల్ల నగరానికి మంచి స్కోరు లభిస్తుందని అ దిశగా సీవోలు రిసోర్స్ పర్సనల్ ద్వారా ఫీడ్ బ్యాక్ అందించేలా చూడాలని ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 31 తో 25% రిబేట్ ముగుస్తున్నందున పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ఆర్పి లు ఫోన్లు ద్వారా సమాచారం అందించేలా చూడాలని ఈ నెల చివరకు ఆర్థిక సం. ముగుస్తున్నందున బల్దియా కు బకాయి పడి ఉన్న ఇప్పటివరకు ఆస్తి నల్లా పన్నులకు చెల్లించని వారికి మెప్మా విభాగం ద్వారా ఆర్పీలు రెడ్ నోటీసులు అందజేసి పన్నులు చెల్లించేలా కృషి చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ (అడ్మిన్) రాజేశ్వరరావు టి ఎం సి రమేష్ సిఓలు సఫియా శ్రీలత సకినాల రమేష్ స్వాతి అలీ పాల్గొన్నారు.

## అకస్మాత్తుగా రాళ్ల వాన రైతులు తీవ్ర ఆవేదన

తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు పలుచోట్ల వడగళ్లవాన ధాన్యం తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన

తెలంగాణలోని పలు జిల్లాల్లో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఈదురు గాలులతో కురుస్తున్న వానకు మామిడికాయలు రాలిపడ్డాయి. మెదక్ పట్టణం జంబికుంట వీధిలో ఓ ఇంటిపై పిడుగుపాటు పడటంతో సిద్ధయ్య అనే వ్యక్తి ఇంట్లో సామగ్రి ధ్వంసం అయింది. ఆ సమయంలో మనుషులు ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది.ఈదురు గాలి బీభత్సం : మెదక్ పట్టణంతో పాటు, మెదక్ రూరల్, పాపన్నపేట కోల్చారం మండలాల్లో ఉరుముల మెరుపులతో కూడిన వర్షం పడింది. కోల్చారాం మండలం పోతంశెట్టి పల్లి వద్ద సుడిగాలి బీభత్సం సృష్టించింది. రోడ్డు వెంట ఉన్న చెట్లు కూలిపోయి రోడ్డుకు అంతరాయం కలిగించాయి. పోతంశెట్టిపల్లిలో కొన్ని రేకుల షెడ్డులు పునాదులతో సహా తొలగిపోయి 200 మీటర్ల దూరంలో పడ్డాయి. కిరాణ సామాను చిందర వందర అయ్యాయి.పోతంశెట్టిపల్లి వైన్స్ సమీపంలో కరెంటు పోలు విరిగి పడి ఓ వ్యక్తికి రెండు కాళ్లు విరిగాయి. అతన్ని అసుపత్రికి తరించారు. ఏడుపాయలకు వెళ్లే దారిలో రేకుల షెడ్డు అమాంతం పైకి ఎగిరి ఆగి ఉన్న కారుపై పడింది. అందులో ఉన్న ఇద్దరు వ్యక్తులు అదృష్టవశాత్తు తప్పించుకున్నారు. ఏడుపాయల సమీపంలో అన్ని రేకుల షెడ్డులే కావడంతో ఒక్కసారిగా వచ్చిన ఈదురు గాలి బీభత్సం ప్రమాదస్థాయిలో కనిపించాయి. రోడ్డుపై ఆటో పడిపోయింది. ప్రయాణీకులకు ఎలాంటి ప్రమాదం జరుగలేదు. మెదక్ హైదరాబాద్ రోడ్డుపై చెట్టు అడ్డంగా పడడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు చేరుకొని ట్రాఫిక్ క్లీయర్ చేశారు.పలుచోట్ల వడగళ్ల వాన : నిజామాబాద్ జిల్లాలో పలుచోట్ల వర్షం పడింది. ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో వర్షం కురిసింది. ధర్పల్లి మండలం వాడి గ్రామంలో వడగళ్ల వాన పడింది. దీంతో వరి ధాన్యం నేలరాలాయి. వడగళ్లవానకు పలుచోట్ల పంటలు దెబ్బతిన్నాయి.ఏకధాటిగా గంటసేపు వర్షం : జగిత్యాల జిల్లాలో భారీ వర్షం కురిసింది. అక్కడక్కడ రాళ్ల వర్షం కురుసింది. రాళ్ల వానతో అక్కడక్కడ మామిడి కాయలు రాలిపోయాయి. కరీంనగర్ జిల్లాలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. గంటసేపు కురిసిన ఏకధాటి వర్షంతో పలు చోట్ల నష్టం వాటిల్లింది. చొప్పదండి వ్యవసాయ మార్కెట్లో నిలువ చేసిన రైతుల మొక్కజొన్న ధాన్యం కొట్టుకుపోయింది. భారీ వర్షానికి ధాన్యం తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన చెందారు. రామడుగు, గంగాధర మండలాల్లోనూ భారీ వర్షం కురిసింది.రైతుల ఆందోళన : సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం లో ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు తగ్గాయి. మిరుదొడ్డి, దుబ్బాక, దౌల్తాబాద్, తొగుట మండలాలలో వడగండ్ల వానలు కురిసాయి. ఈదురు గాలులతో ఉరుముల మెరుపులతో పలుచోట్ల విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడింది. రైతులు ఆందోళన చెందుతున్నారు.



## ఆనంద నిలయ మును సందర్శించిన కలెక్టర్ ఎం.మనుచౌదరి



సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి కొండపాక లోని ఆనంద నిలయ మును సందర్శించారు. ముందుగా ఆనంద నిలయం సమీపంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని చేరు కోగా ఆలయ పూజారులు స్వాగతం పలికారు అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి కి పూజ లు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు శాలువా,పూల దండతో జిల్లా కలెక్టర్ ను సన్మానించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఆనంద నిలయంలో ఆవాసం ఉంటున్న వృద్ధు ల గదులను,పరిసరాలను,వసతుల ను,డైనింగ్ హాల్ ను పరిశీలించి వృద్ధు లతో సంభాషించి వారు ఆనంద నిల యంలో పొందుతున్న సౌకర్యాలు గు రించి అడిగి తెలుసుకున్నారు.ఆనంద నిర్లయం లోని బాలసధనంలో చిన్నా రులు ఉండడానికి గల సౌకర్యాలను పరిశీలించి చిన్నారులతో సంభాషించి వారు భవిష్యత్తులో ఏం కావాలో అడి గి తెలుసుకుని భవిష్యత్తులో ఏ ఏ రం గాలలో విజయం సాధించాలన్న ఇప్పటినుండి కష్టపడి చదవాలన్నారు.క్రమ శిక్షణ పాటిస్తూ వార్తాపత్రికల పఠనం చేయాలన్నారు. కంప్యూటర్ నాలెడ్జ్ పెంచుకోవాలని అన్నారు.ఒక కంప్యూ టర్ ను విద్యార్థులకు అందిస్తానని తెలిపారు. ప్రధాన రహదారి నుండి ఆనం ద నిలయం వరకు రోడ్డు నిర్మించాలని ట్రస్ట్ సభ్యులు కోరడంతో తాత్కాలిక గ్రావెల్ రోడ్డు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ ఇఇ గజ్వేల్ చిరంజీవికి సూచించారు.ఈ కార్యక్రమంలో కొండపాక తహసిల్దార్ దిలీప్ కుమార్,ఎంపీడీవో,ఆనంద నిలయం ట్రస్టు సభ్యులు తదితరులు ఉన్నారు.

## మోడల్ కామన్ సర్వీస్ సెంటర్స్ ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ కేంద్రాలను ఏర్పాటు



మెదక్ జిల్లా ప్రతినిధి 21 మార్చ్ సాక్ష్యం గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో . కామన్ సర్వీస్ సెంటర్స్ ప్రాజెక్ట్ బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాల జారీచేశారు జిల్లాలో మారుమూల గ్రామాల్లో డిజిటల్ సేవలతో పాటు బ్యాంకింగ్ ఆధార్ సేవలను అనుసంధనిస్తు 100 నిరుద్యోగులకు,రాజీవ్ యువ వికాసం పథకం, మరియు ఇతర ప్రభుత్వ సబ్సిడీ పదకాల కింద 6080% సబ్సిడీతో ఉపాధి అవాకాశం కల్పించడంతో పాటు మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ మహిళ సంఘాల్లో ఆర్థికంగా చేయుటనిస్తూ ఉపాధి కల్పించే లక్ష్యంతో మహిళ శక్తి క్రింద యూనిట్లను మంజూరు చేయనున్నట్లు తెలిపారు.. ఈ ప్రాజెక్ట్ ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలతో పాటుగా గ్రామీణ ప్రాంత ప్రజలకు డిజిటల్ సేవలను అందుబాటులోకి తేవడానికి ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రాజెక్టు మేనేజర్ బేతోజు హరికృష్ణ కుమార్ ,జిల్లా మేనేజర్ అముదాల రాజు మరియు అదికారులు పాల్గొన్నారు.

## జాతర మహోత్సవంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



సాక్ష్యం న్యూస్,శివంపేట. శివంపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహిస్తున్న భూలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొనకంచి సుదర్శన్ గౌడ్ హాజరైనారు. అనంతరం భూలక్ష్మి అమ్మవారి ఉత్సవ కమిటీ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ ను ఘనంగా శాలువాతోసన్మానించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో బసంపల్లి శ్రీనివాస్ , మాజీ ఎంపిటిసి జంగం వెంకటేష్ , సినియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ ,కాముని నాగేష్, యూత్ కాంగ్రెస్ నాయకుడు ఇసుగారి అరుణ్ కుమార్, మధు,, అబ్దుల్ అజీజ్ జరుకుల పాండే నాయక్ ఇసుగారి నరసయ్య శ్రీనివాస్ రమేష్ కుమార్ యాదగిరి వెంకటేష్ వెంకటేష్ మల్లేష్ రాజు పంబాల విటల్ సంతోష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ సభ్యునికి ఆర్థిక సాయం

**మాతృమూర్తి మృతి చెందడంతో ప్రెస్ క్లబ్ అండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్.**

వేములవాడ,మార్చి 21, సాక్ష్యం :
వేములవాడ పట్టణంలోని టీయూడబ్ల్యూజే హెచ్ (143 ) ప్రెస్ క్లబ్



సభ్యుడు బండి హరీష్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందడంతో శుక్రవారం వారి కుటుంబాన్ని టియుడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ప్రెస్ క్లబ్ సభ్యులకి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫిక్ మాట్లాడుతూ యూనియన్ సభ్యుడు హరీష్ మాతృమూర్తి మృతి చెందడం చాలా బాధాకరమని, యూనియన్ తరపున అతనికి అన్ని విధాల అండగా ఉంటామని, ప్రస్తుతం ప్రెస్ క్లబ్ తరపున ఆర్థిక సహాయం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, వేములవాడ ప్రెస్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నర్సయ్య,ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒరగంటి విష్ణు, ప్రచార కార్యదర్శి డెబ్బేట ప్రవీణ్ , సోహైల్, రియాజ్ శ్యామ్ మరియు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పాలమూరు రెడ్డి సేవ సమితి 23వ వార్షికోత్సవం

హైదరాబాద్, మార్చి 21సాక్ష్యం న్యూస్
పాలమూరు రెడ్డి సేవ సమితి 23వ వార్షికోత్సవాన్ని ఆదివారం,23వ తేదీన రాజబహదూర్ రెడ్డి కన్వెన్షన్ సెంటర్ లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు సేవా సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు తూము




ఇంద్రసేనారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు డి.కె. అరుణ, శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి, కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి ఏ.పి. జితేందర్ రెడ్డి, సహకార బ్యాంకు అధ్యక్షులు మావిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి మరియు ఇతర ప్రముఖులు పాల్గొంటున్నారని తెలిపారు. కావున ఉమ్మడి జిల్లా లోని రెడ్డి బంధువులందరూ కార్యక్రమానికి హాజరై సభను విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వేపూరు రాజేందర్ రెడ్డి, కోశాధికారి మల్లు నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు జి. వెంకట్రామిరెడ్డి, ప్రచార కార్యదర్శి సురేందర్ రెడ్డి, కార్యదర్శి కోటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సన్నిత గర్ల్స్ హెూమ్ లో ఉదయం అల్పాహారం వితరణ

బొల్లారం మార్చ్ 21 (సాక్ష్యం న్యూస్)
మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని బొల్లారంలో సేవా పరమో ధర్మ అనేది ఒక ఆధ్యాత్మిక సంస్థ, ఇది వైద్య శిబిరాలు నిర్వహించడం, వృద్ధాప్య గృహాలలో సేవా, అనాథాశ్రమాలలో సేవా, శ్రామదానం, అన్నవితరణ, నిరుద్యోగులకు ఉపాధిని అందించడం ఈ సమస్త చేస్తున్న కార్యక్రమాలు. మార్చ్ 23 ఆదివారం ఉదయం 7 గంటలకు, గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్, నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ తుకారాం గేట్ సికింద్రాబాద్ లో గల సన్నిత గర్ల్స్ హెూమ్ లో ఉన్న అంద, వికలాంగ విద్యార్థినిలకు అల్పాహార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన, సేవ చేయాలనుకున్న, వాలంటీర్లు కు ఆహ్వానిస్తున్నారు సేవ పరమో ధర్మ సంస్థ వారు. అంధ విద్యార్థిని వసతి గృహంలోని 8 నుండి 21 సంవత్సరాల వయస్సు గల బాలికలు ఉన్నారు. వీరికి అవసరమైన సబ్బులు, షాంపూలు, కాస్మటిక్స్, వస్త్రములు, ధన రూపేణా వస్తురూపెణా ఏదైనా విరాళములు ఇవ్వదలిచిన వారు గూగుల్ పే ఫోన్ నెంబర్ 9948052702 ఈ నంబరుకు (సంప్రదించగలరు) చేయగలరు. సమాజంలో ధర్మ సేవ కార్యక్రమాలలో పాల్గొనాలని ధర్మాన్ని అభివృద్ధి చేయడానికి మీ వంతు సహకారాన్ని కోరుతున్నారు సేవా పరమో ధర్మో సంస్థ.



# ఏజెన్సీ ప్రాంతాలలో విచ్చలవిడిగా మొక్కజొన్న నకిలీ విత్తనాల అమ్మకం

### మొక్కజొన్న పంట చేతికి రాకపోవడంతో మనస్థాపానికి గురైన రైతు ఆత్మహత్య
### ఏజెన్సీ ప్రాంతాలలో 1/70 యాక్ట్ కి విరుద్ధంగా నకిలీ విత్తనాల కంపెనీలు అమ్మకాలు
### అధికారుల బాధ్యతారహిత్యం వల్లనే రైతు ఆత్మహత్యలు
### ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్

ములుగు ప్రతినిధి
మార్చి 21 సాక్ష్యం న్యూస్
ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో వెంకటాపురం మండలరైతులు నకిలీ మొక్కజొన్న సీడ్స్ తీసుకుని పంట చేతికి రాకపోవడంతో నకిలీ విత్తనాలుగా తేలడంతో మధు అనే రైతు మనస్తాపానికి గురై నిన్న పురుగుల మందు తీసుకోని మరణించడం జరిగింది అని అన్నారు .ఈ సమస్య పరిష్కారం కొరకు వెంకటాపురం మండల రైతులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ పాల్గొని మొక్కజొన్న రైతులతో మాట్లాడుతూ గత నెల రోజులుగా ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో మొక్కజొన్న నకిలీ విత్తనాలు ఏజెన్సీ ప్రాంతాలలో ఏజెంట్లుగా ఉంటూ నకిలీ విత్తనాలు ఆదివాసి రైతులకు అమ్ముతున్నారని అన్నారు . దీనివల్ల ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న రైతులు ఆ నకిలీ విత్తనాలకు తీసుకొని దాదాపు700 నుండి 1000 ఎకరాలకు పైగా మొక్కజొన్న విత్తనాలు పంట పొలాలలో వేసి మొక్కజొన్న మొక్క పెరిగింది తప్ప మొక్క జొన్న కంకి గింజలు కాలేదని అన్నారు . రైతులు కొన్ని రోజుల



గడిచిన తర్వాత రైతుల పొలాలు మొత్తం మొక్కజొన్న పంట నష్టం కావడం జరిగింది. నకిలీ సీడ్స్ విత్తనాల అయిన సింజంట ,హైటెక్ ,మొంఏంటా మోదలగు కంపెనీకి యజమాన్యాన్ని అడగగా వాళ్ళు ఈ యొక్క సమస్య నుండి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు . మరణించిన వ్యక్తికి కంపెనీ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా 1000 ఎకరాల పంట నష్టం చేసిన మొక్కజొన్న సీడ్స్ విత్తనాల కంపెనీలు అన్ని ప్రతి ఒక్క రైతుకు ఎకరానికి లక్ష రూపాయల చొప్పున పంట నష్టం ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేసి నిందితులను శిక్షించే వరకు వదిలే ప్రసక్తే లేదని అన్నారు. ఒక ఏజెన్సీ ప్రాంతంలో 1/70 ఆక్ట్ అమలులో ఉన్న ఏజెన్సీ ప్రాంతాలలో ఈ విధంగా నకిలీ విత్తనాలు అమ్ముతున్నారు అంటే అది ఏటూర్ నాగారం ఐ టి డి ఏ పి ఓ యొక్క బాధ్యత రహితమే అని అన్నారు. ములుగు జిల్లా అధికారుల యంత్రాంగం ఆదివాసి లపై దృష్టి పెట్టడం లేదని అన్నారు. ఒక విత్తన ఏజెన్సీ ఏటూర్ నాగారం వంటి ఏజెన్సీ ప్రాంతాలలో డిస్టిక్ బ్యాట్ చేస్తున్న కంపెనీలు ఏజెన్సీ ఆక్ట్ ప్రకారం ఐటీడీఏ పీవో అనుమతులతోనే మాత్రమే ఈ యొక్క సీడ్ విత్తన కంపెనీలు రైతులకు అగ్రిమెంటు రూపంలో ఇవ్వడం జరుగుతుందని అన్నారు 1960 మనీ లెండర్ ఆక్ట్ ఏమైందని అన్నారు. ఆదివాసి చట్టాలపై భారత రాజ్యాంగంలో రాయడమే తప్ప ఆదివాసి ఉన్న ఏజెన్సీ ప్రాంతాలలో ఆ యొక్క చట్టాలను అమలు చేయడంలో ములుగు జిల్లా కలెక్టర్ ఐటిడిఏ ఏటూరు నాగారం పీవో అధికారులు విఫలం అయిన అన్నారు పనికిరాని కంపెనీలు అన్నీ అమాయకపు ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసులపై వ్యాపారాలు చేస్తూ కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నారని అన్నారు ఇక్కడున్న అధికారుల యంత్రాంగం రాజకీయాలకు లోబడి భాంచంద్ దొర అనే పరిపాలన చేస్తున్నారని అన్నారు. మా హక్కులు మాకు ఇవ్వండి లేకపోతే ఇక్కడ నుండి వెళ్ళిపొండి అని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎటునగరం మండల అధ్యక్షుడు వినుకోలు చక్రధర్ ములుగు బిజెపి జిల్లా నాయకులు విష్ణు బిజెపి మండల ప్రధానకార్యదర్శి విజయ్ , ఎస్సి మోర్చా మండల అధ్యక్షుడు శ్రీను , యువమోర్చా మండల అధ్యక్షుడు శ్రీ కిషన్ , ఆదివాసి సంఘాలు రైతులు తదితరులు పాల్గొన్నారు

## మావోయిస్టుల ఘాతుకానికి అమాయక ఆదివాసీ యువకుడు బలి

### జిల్లా ఎస్పి డా. శబరిష్.పి ఐపిఎస్

ములుగు ప్రతినిధి మార్చి 21
సాక్ష్యం న్యూస్
ములుగు జిల్లాలోని ఇప్పగూడెం (గ్రామానికి చెందిన బొగ్గుల కృష్ణమూర్తి తండ్రి లక్ష్మయ్య, వయస్సు 35 సం,,లు, కులం ఎస్టీ కోయ వృత్తి కూలీ, గ్రామం ఇప్పగూడెం గ్రామం, వెంకటాపురం మండలం అను అతడు అతనితో పాటు అదే గ్రామానికి చెందిన మరొక ముగ్గురు వ్యక్తులు అయిన కూరసం ఇడుమయ్య, సోడి నరసింహారావు, పూసురి నాగేష్ కలిసి వారి జీవన బృతికై ముత్యాల ధార వాటర్ ఫాల్స్ గుట్టపైన అటవీ సంపద కోసం వెతుకుతూ కాలిబాటలో నడుస్తుండగా అక్కడ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ అమర్చిన మందుపాతర(ప్రెజర్ మైన్) ఉందని తెలియక దాని పై అమాయక గిరిజన యువకుడైన బొగ్గుల కృష్ణమూర్తి అనే వ్యక్తి అడుగువేయటంతో ఒక్కసారిగా పెద్ద శబ్దంతో మందుపాతర ప్రేలి కాలు పాదం పోగొట్టుకున్నాడు. మావోయిస్టులు తమ ఉనికిని చాటుకోవడంలో బాగంగా సాధారణ ప్రజలను, యాత్రికలను, భక్తులను, అటవీ ఉత్పత్తుల సేకరణకి వెళ్లే ఆదివాసీలను సైతం టార్గెట్ చేస్తూ ప్రజలు నిత్యం నడిచే కాలి బాటల వెంబడి మందుపాతరలను అమర్చి వారి ప్రాణాలను బలిగొంట్టున్నారు. కర్రేగుట్టలను గేర్రిల్లా బేస్ గా మార్చే ప్రయత్నంలో బాగంగా మావోయిస్టులు అమాయక ప్రజలను



టార్గెట్ చేస్తు మందుపాతరలు అమర్చుతున్నారు.అదే విధంగా గత సంవత్సరం అటవీ ఉత్పత్తుల సేకరణక కోసం కర్రేగుట్ట అటవీ ప్రాంతంలోని చెలిమెల గ్రామంకి వెళ్తున్న వెంకటాపురం మండలం అంకన్నగూడెం గ్రామానికి చెందిన అమాయక ఆదివాసీ బొగ్గుల నవీన్, వయసు 32 సంవత్సరాలు, మావోయిస్టులు అమర్చిన మందుపాతర ప్రేలి తీవ్ర గాయలపాలు అయినాడు. అదే విధంగా మావోయిస్టులు అమర్చిన మందుపాతరలు ప్రేలి దైవ దర్శనం కోసం కర్రేగుట్ట మీద కి వెళ్లిన వెంకటాపురం మండలం చొక్కాల గ్రామానికి చెందిన దర్ర సునీత తీవ్ర గాయాలుపాలు కాగా, అదే నెలలో కొంగల అటవీ ప్రాంతంలో వంటచేరుకు కోసం వెళ్లిన వాజీడు మండలం, జగన్నాథపురం గ్రామానికి చెందిన ఇల్లందుల ఏసు మరణించినారు ఈ సందర్భంగా వెంకటాపురం, వాజీడు మండలలోని ప్రజలు అటవీలోకి వెళ్ళినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏమైనా అనుమానస్పదంగా మందుపాతరాలు కనిపిస్తే వెంటనే పోలీసుల కి సమాచారము ఇవ్వాలని గౌరవ ములుగు ఎస్పీ ప్రజలకి సూచించినారు. ప్రజలు ఎవరు బయపడవద్దని ములుగు ప్రజల రక్షణ కోసం ములుగు జిల్లా పోలీస్ వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని, బాంబు డిస్పోజల్ తనిఖీ బృందాలతో నిరంతరంగా కర్రేగుట్ట అటవీ ప్రాంతంలో తనిఖీలు చేస్తున్నాయని అని తెలియజేసినారు. ఈలాంటి చట్టవ్యతిరేక పనులకి పాల్పడుతున్న మావోయిస్టులకి ప్రజలు ఎవరు సహకరించవద్దు అని తెలియజేసినారు. ఇటువంటి అమాయక ఆదివాసీల మీద జరుగుతున్న దాడులు పునరావృతం కాకుండా ప్రజా సంఘాలు ఈ సంఘటన పై స్పందించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఐపిఎస్ . కోరారు

## జనగామ జిల్లా పేరు మార్చొద్దు - జనగామ జిల్లా జేఏసీ

**జనగామ జిల్లా పేరు మార్చొద్దని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించిన జనగామ జిల్లా జేఏసీ**

సాక్ష్యం న్యూస్ జనగామ జిల్లా బ్యూరో
జనగామ జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజున అంబేద్కర్ విగ్రహం వద్ద సమావేశమైన జనగామ జిల్లా జేఏసీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన తెలిపి, జనగామ జిల్లా పేరు మార్చే ఉద్యమాలు చేయొద్దని కుల సంఘాలకు విజ్ఞప్తి చేశారు అదేవిధంగా ప్రభుత్వం కూడా పేరు మార్చే చర్యలు చేపట్టొద్దని జనగామ జిల్లా జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు డిమాండ్ చేశారు. జనగామ అనే పేరు ఒక చారిత్రక నేపథ్యం ఉన్న ప్రజా చైతన్యం తీసుకువచ్చే తీరని పేరు అని జనగామ గడ్డపై ఎందరో మహనీయులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, షేక్ బందగి నల్ల నర్సింహులు, చుక్క సత్తయ్య బమ్మెర పోతన పాల్కూరు



సోమనాథుడు ఇంకా ఎందరో గొప్ప నాయకులను కన్న గడ్డగా వీరగడ్డగా జనగామకు ఒక చారిత్రక నేపథ్యంతో కూడిన పేరు కొనసాగుతూ వస్తుంది ఇటువంటి పేరును మార్చడం అంటే తల్లి పేరును మార్చడమే అవుతుంది కాబట్టి మహనీయుల పేర్లు పెట్టడానికి జనగామ జిల్లా అభివృద్ధి చేసి లైబ్రరీకి ఆడిటోరియాలకి చౌరస్తా కి కొత్త మండలాలకి ఇంకా ప్రత్యేకమైన కార్యక్రమాలు ద్వారా జనగామ గడ్డపై పుట్టిన వీరులకు నివాళులు అర్పించారే తప్ప జనగామ జిల్లా పేరు మార్చాలని ఆలోచన ఏ కుల సంఘం కూడా చేయకూడదని జనగామ జేఏసీ పక్షాన చేతులెత్తి విజ్ఞప్తి చేస్తున్నట్లు జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు తెలిపారు ఈ కార్యక్రమంలో టీజీవీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల సురేష్ బీసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఆసర్ల సుభాష్ వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నల్లరావు టీజీవిపి పట్టణ అధ్యక్షుడు వెంపటి అజయ్ మహమ్మద్ ఇమ్రాన్ మహమ్మద్ అప్రోచ్ తదితరులు పాల్గొన్నారు..

## సమాజంలో మార్పుకు యువతే మార్గదర్శులు

### ఝాన్సీ రాజేందర్ రెడ్డి



సాక్ష్యం న్యూస్ జనగామ జిల్లా బ్యూరో
జనగామ జిల్లా: కొడకండ్ల మండలంలోని వివిధ గ్రామాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులతో శుక్రవారం మండల పార్టీ కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు హాజరై మండల స్థాయి యువజన నాయకులతో సమీక్షించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో మార్పు రావాలంటే ముందుగా యువత బలోపేతం కావాలి. యువజన నేతలు తాము ఉన్న గ్రామాల్లో ప్రజల సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి పార్టీ వేదికగా పోరాడాలి. యువతే ఈ దేశ భవిష్యత్తు. అందుకే మీరు నిరంతరం ప్రజలతో మమేకమై ఉండాలి అని సూచించారు..గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం కోసం నిరంతర చైతన్యం అవసరం. ప్రజల మధ్య పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లి, పేద ప్రజలకు మద్దతుగా నిలవాలి. యువజన నాయకులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి. సోషల్ మీడియా వేదికగా పార్టీకి మద్దతు కల్పించేలా ప్రాసక్తికమైన ప్రచారం చేయాలి.. ఈ సమీక్ష సమావేశంలో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు సురేష్ నాయక్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్, మండల యూత్ అధ్యక్షులు యకేష్, కొడకండ్ల మండలంలోని పలు గ్రామాలకు చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యువజన నాయకులు తమ గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను, ప్రజల ఎదుర్కొంటున్న కష్టాలను ఈ సందర్భంగా వివరించారు. పార్టీ కార్యకలాపాల్లో తమ పాత్రను మరింత బలోపేతం చేస్తామని యువత హామీ ఇచ్చారు..సమావేశం ముగింపులో, ఇంచార్జ్ ఝాన్సీ గారు అందరితో కలిసి పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లే విధంగా కార్యాచరణ రూపొందించారు.

## సీఎం సహాయ నిధి చెక్కును అందజేసిన మైనంపల్లి

మల్కాజ్గిరి, గౌతమ్ నగర్ మార్చ్ 21 (సాక్ష్యం న్యూస్):
మల్కాజిగిరి నియోజకవర్గంలోని గౌతమ్ నగర్ 141 డివిజన్ మల్లికార్జున్ నగర్ లో నివాసం ఉంటున్న భాగ్యలక్ష్మి వైఫ్ ఆఫ్ వైనాల కుమార్ కు మల్కాజిగిరి నియోజకవర్గం ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మైనంపల్లి హన్మంతరావు చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన 60 వేల రూపాయల చెక్కు ను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ ప్రెసిడెంట్ వెంకటేష్ యాదవ్, డివిజన్ ప్రెసిడెంట్ వైనల ప్రవీణ్, డివిజన్ కాంగ్రెస్ నాయకులు మోహన్ రాజ్, పార్థు, నరేష్, రాందాస్, సంతోష్, సీనియర్ నాయకుడు బి కే శీను, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## నాసిరకం పనులు చేస్తున్న కాంట్రాక్టర్లపై అధికారులు చర్యలు తీసుకోవాలి

### పేట ప్రజలందరికీ మిషన్ భగీరథ ద్వారా తాగునీటిని అందించాలి.

### నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి..

నారాయణఖేడ్ మార్చ్ 21(సాక్ష్యం న్యూస్ )



పెద్ద శంకరంపేట్... మండల కేంద్రమైన పెద్ద శంకరంపేటలో. అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ చౌరస్తా వరకు చేపట్టిన సిసి రోడ్డు పనులు నాసిరకంగా ఉన్నాయని వీటికి సంబంధించి న ఆర్ అండ్ బి జిల్లా అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి శుక్రవారం పేర్కొన్నారు.. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 80 లక్షల రూపాయలతో అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ చౌరస్తా మీదుగా పాలకేంద్రం వరకు సిసి రోడ్డు నిర్మాణానికి నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పనులు సరిగ్గా చేయకపోవడంతో సిసి రోడ్డు కుంగి పోయిందన్నారు.. దీంతో ఒకలారి సైతం సిసి రోడ్డుపై దిగబడిన సంఘటన జరిగిందన్నారు.. అయినప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వెంటనే సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని నాణ్యమైన సీసీ రోడ్డును నిర్మించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

ముదిరాజులకు అడుగడుగునా అన్యాయమే

## మత్స్యకారులను విస్మరించి సరిపడ బడ్జెట్ కేటాయించని రేవంత్ రెడ్డి

### ముదిరాజులను బిసి ఏలో చేర్చడం ఏమైంది రేవంత్ రెడ్డి ?

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :

మత్స్య శాఖకు సరిపడా బడ్జెట్ కేటాయించకపోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజులను విస్మరిం చడమేనని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీని వాస్ ముదిరాజ్ అన్నారు.మత్స్యకా రులకు సరైన బడ్జెట్ కేటాయించకపో వడంతో శు క్రవారం రోజు పాత బస్టాం డ్ అంబేద్కర్ సర్కిల్లో ముదిరాజులు



ప్రభుత్వంపై నిరసన తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రేవంత్ రెడ్డి ముదిరాజులను చిన్న చూపు చూస్తున్నాడని బీసీ డీ నుండి బీసీ ఏ లోకి మారుస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు గడిచిన నేటికి హామీ నెరవేర్చలేదని అది పోగా నేటి బడ్జెట్లో సరైన బడ్జెట్ కేటాయించకపోవడం మత్స్యకారుల పైన రేవంత్ రెడ్డికి ఏ పార్టీ చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుంద ని గత ప్రభుత్వం మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల్ని ఇస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ యొక్క పథకాన్ని తీసేసి ముదిరాజులకు అన్యాయం చేసిందని ముదిరాజులు కేవలం ఓట్లు వేయడా నికే పనికి వస్తారా రేవంత్ రెడ్డి ఇప్పటి కైనా హామీ నెరవేర్చకుంటే మీకు నీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో ముదిరాజులు కనపడలేదా అని ఆగస్టు 15 లోపు ముదిరాజులకు మంత్రి పదవి ఇస్తానన్న హామీ ఏమైంది అని రేవంత్ రెడ్డి నీ మాటలు అన్నీ గాలి మాటలేనా అని ఆయన అన్నా రు.ఈ కార్యక్రమంలో మేడికాయల వెంక టేశం, తోట్ల పరిసరాములు, పడిగే ప్రశాంత్ ఇట్టబోయిన శ్రీనివాస్, పెండెల బాలయ్య, టైగర్ సత్తి,శిలా పురం రాజు,సోషల్ మీడియా కన్వీనర్ సుతారి రాజు,యాట రాజేష్,సిద్ధర బోయిన శ్రీనివాస్,నాగరాజు,కొంతం శ్రావణ్,పడిగె లింగం,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లిని దర్శించుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్

చిన్నకోడూరు/సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :

చిన్నకోడూరు మండల కేంద్రంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి గంగమ్మ తల్లి జాతర మహోత్సవనికి కాంగ్రెస్ ఫిషర్మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్,సంఘము సభ్యుల ఆహ్వానం మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ గంగమ్మ తల్లిని ద ర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ గంగమ్మ తల్లి దీవెనలతో చిన్నకో దూరు మండల ప్రజలు ఆయురారో గ్యాలతో సుఖ సంతోషలతో ఉండాలని పాడి పంటలు అభివృద్ధి చెందాలని గంగదేవిని వేడుకున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ చొరవతో ఆల యాన్ని మరింత అభివృద్ధి చేస్తామని గంగపుత్ర సంఘము సభ్యులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఉప అధ్యక్షులు సందబోయిన పర్శ రాం,ఎస్సి సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్,కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి,ఎస్సి సెల్ మండ ల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్,యూత్ కాంగ్రెస్ మండల ఉప అధ్యక్షులు ఉడుత ప్రశాంత్,యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్ నాయకులు మాసం శేషు, ఉడుత వేణు,ఉడుత నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# సంకీర్ణ ప్రభుత్వాల ద్వారానే ప్రజల హక్కులకు, ప్రజాస్వామ్యానికి రక్షణ

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ జి.హరగోపాల్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :

దేశంలోని విభిన్న జాతులు, కులాలు, మతాలు, బహుళ సంస్కృతి, సాంప్రదాయాల తో కలిసిమెలిసి






జీవిస్తున్న ప్రజల హక్కులకు, ప్రజాస్వామ్యానికి రక్షణ కేవలం సంకీర్ణ ప్రభుత్వాల ఏర్పాటు ద్వారానే సాధ్యమని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ జి.హరగోపాల్ అన్నారు.శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ సెనేట్ హాల్ లో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "భారత సమాజంలో సంకీర్ణ ప్రభుత్వాలు మరియు ప్రజాస్వామ్యం" అనే అంశంపై జాతీయ సెమినార్ రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ జాతీయ సదస్సుకు ప్రొఫెసర్ జి. హరగోపాల్ కీలకోపన్యాసం చేసి మాట్లాడుతూ నిత్యం ప్రజలు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజల జీవితాల్లో మెరుగైన మార్పులు తెచ్చి సమాజాన్ని శాస్త్రీయంగా విశ్లేషిస్తూ ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడమే రాజకీయ పార్టీల ప్రధాన కర్తవ్యంగా ఉండాలన్నారు. చైతన్యయూతమైన ప్రజలు లేకపోతే ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్ధకంగా మారుతుందన్నారు.

నేటి రాజకీయ పార్టీలు కార్పొరేట్ శక్తుల ధన ప్రలోభాలకు లోనై ఓటర్లను ప్రభావితం చేయటం ప్రజాస్వామ్య ఉనికికి ప్రమాదకరమన్నారు. "ఒకే దేశం – ఒకే ఎన్నిక" భిన్నత్వంలో ఏకత్వంతో కూడిన భారతీయ సమాజానికి నష్టకరమన్నారు. రాజకీయ పార్టీల మ్యానిఫెస్టోలు ఓటర్లను ఆకర్షించడానికి ఉ పయోగపడుతున్నప్పటికి వాటి అమలులో మాత్రం చిత్తశుద్ధి లోపిస్తోదన్నారు.

1960 దశకం చివరి నుండి దేశంలో ప్రభుత్వాల ఏర్పాటులో ప్రాంతీయ పార్టీల ప్రభావం పెరిగిందన్నారు. 1991 నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలు, గ్లోబలైజేషన్ ప్రభావాలతో సమాజంలో మానవీయ సంబంధాలు కనుమరుగై, మార్కెట్ సంబంధాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.నేటితరం విద్యార్థులు సమాజ అభివృద్ధి బాధ్యతను, ప్రశ్నించేతత్వాన్ని, ప్రజాస్వామిక లక్షణాలను పెంపొందించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గుల్బర్గా యూనివర్సిటీ యాక్టింగ్ వి.సి. ప్రొఫెసర్ జి.శ్రీరాములు మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీలతో ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారీగా ఉ ంటాయని, ప్రజల అవసరాల కనుగుణమైన పాలనా అందిస్తేనే ప్రాంతీయ ప్రభుత్వాలకు, సంకీర్ణ ప్రభుత్వాలకు మనుగడ ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా ప్రొఫెసర్ వి.రామచంద్రం (కె.యు. రిజిస్ట్రార్), గౌరవ అతిథులుగా ప్రొఫెసర్ టి.మనోహర్( కె.యు. ప్రిన్సిపాల్), ప్రొఫెసర్ జోష్ జార్జ్ (ముంబై యూనివర్సిటీ), డాక్టర్ జి.కృష్ణయ్య (బి.ఓ.ఎస్. రాజనీతి శాస్త్ర విభాగం)లు పాల్గొని ప్రసంగించారు.ఈకార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ నాగరాజు, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సంజీవ్ ,డాక్టర్ లలిత కుమారి, డాక్టర్ విజయ్, డాక్టర్ భాగ్యమ్మ, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం విజయవంతం

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :

యువ నేతాజీ ఫౌండేషన్హా ఆధ్వర్యంలో ఎంజీఎం నందు శు క్రవారం నిర్వహించినహెరక్తదానం శిబిరం విజయవంతంగి ముగిసింది. స్వతంత్ర సమరయోధులు షహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి పురస్కరించుకొని సంవేదన -2లో భాగంగా నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ ఆక్టివిటీస్ (నిఫా), యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం యం.జి.యం హాస్పిటల్ వరంగల్ లో మెగా రక్తనా శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ యం.జి.యం హాస్పిటల్ సూపరింటెండెంట్ కిషోర్, నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు, సామాజిక వేత్త టీ.వి అశోక్ కుమార్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుంచి దేశాన్ని రక్షించేందుకు ఎన్నో త్యాగాలు చేసిన మహానుభావులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని దేశ సమైక్యత సంస్కృతిక సాంప్రదాయాలను కాపాడేందుకు




ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమం " గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ " సాధించడం కోసం 1,50,000 యూనిట్ల బ్లడ్ ను కలెక్ట్ చేయడం కోసం అంతర్జాతీయ స్థాయిలో 20 దేశాలలో, భారత్ లో 28 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు, 800 జిల్లాలలో, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో ఈ రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.యం.జి.యం హాస్పిటల్ సూపరింటెండెంట్ కిషోర్ బ్లడ్ క్యాంపు ఆర్గనైజ్ చేసిన ఆర్గనైజర్స్ బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ), కొత్తకొండ అరుణ్ కుమార్, బొట్టు కమలాకర్ ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా 105 మంది రక్తదానం చేయడం జరిగింది. రక్తదానం చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ యం.జి.యం హాస్పిటల్ సూపర్ టెండెంట్ కిషోర్, నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు, సామాజిక వేత్త టీ.వి అశోక్ కుమార్, ఆర్.ఎం.ఓ అంబి శ్రీనివాస్, యం.జి.యం బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ ఆశాదేవి, బ్లడ్ బ్యాంక్ మోటివేటర్ మహేష్, వాగ్దేవి ఎన్.ఎస్.ఎస్ వాలంటరీస్, ఎస్.పి.ఎఫ్ ఎస్సై తిరుపతి రెడ్డి, ఏఎస్ఐ ఆదినారాయణ, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, శీలమంతుల అమర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉ పాధ్యాయుదు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, జాన్సన్, సంతోష్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, అనిల్, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, కుమారస్వామి, కృష్ణ, ప్రశాంత్, కిషోర్, రాజేష్, సాయి, సంపత్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతలు పాల్గొన్నారు.

# మానవుల మనుగడకు అడవులే ఆధారం

## అటవీశాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రీనా

నర్సంపేట మార్చి 21 (సాక్ష్యం న్యూస్ ) :

ప్రపంచ అటవీ దినోత్సవంహాసందర్భంగా అటవీశాఖ ,స్వచ్ఛంద సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలోహా ఖానాపురం మండలం లోని పాఖాల చెరువు అడవీ ప్రాంతంలోని




బయోడైవర్సిటీ పార్క్ పరిసరాలలో వనదర్శిని కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగాహా అటవీశాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రీనా , సమాఖ్య అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్ లుహా మాట్లాడుతూహా పారిశ్రామికీకరణ , పట్టణీకరణలతో అడవులు అంతరించి పోతున్నాయన్నారు.కాలుష్యం ఆందోళనకరంగా పెరిగి ఆక్సిజన్ కొరతతో పట్టణాలలో మనుషులంతా ఉక్కిరి బిక్కిరై వాహనాలుహాతిరుగలేని స్థితి వచ్చిందని అన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో ఎంత పకడ్బందీగా అడవుల నరికివేతను కాల్చివేతను ఆపినా మనకు సరిపోయే 33 శాతం అడవులు లేక కేవలం 24 శాతం మాత్రమే మిగిలాయని అన్నారు. ఢీల్లీ లాంటి పట్టణాలలో ఇప్పటికే సరి సంఖ్య బేసి సంఖ్య విధానంతో వాహనాలకు తిరగడానికి పరిమితి విధించారన్నారు. ఇంకా రాబోయే రోజుల్లో ఆందోళనకరంగా పెట్రోలు డీజిల్ లాగా ఆక్సిజన్ బంకుల్లో మనం ఆక్సిజన్ కొనే రోజులు రాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఏ ఎస్ ఆర్ సంస్థ ప్రతినిధి ఎర్రబోయిన రాజశేఖర్ మాట్లాడుతూ అడవులలో ఎంతో అమూల్యమైన అటవీ సంపద ఔషధ మొక్కలు మరియు అటవీలో జీవించే ఎన్నో వన్యమృగాలు నశించిపోతున్నాయని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థులంతా పర్యావరణం పైహా సకల జీవుల ప్రాణానికి ఆధారమైన అడవులను సంరక్షించుటపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లా వినియోగదారుల విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగెల్లి సారంగం మాట్లాడుతూ మనం పీల్చే గాలిలోని కార్బన్ డయాక్సైడ్ ను చెట్లు పీల్చుకుని ఆక్సిజన్హాసకల జీవులకు అందిస్తున్నాయని అందుకే చెట్ల విలువను తెలుసుకొని ప్రతి ఒక్కరు చెట్లనుహానాటాలన్నారు.హాఈ కార్యక్రమంలో అశోక్ నగర్ సైనిక్ స్కూల్ ఎన్ సి సి విద్యార్థులు , పీ ఈ టి వెంకటేష్ , పాఖాల బేస్ క్యాంపు ఇన్చార్జి విజయ్ ,శివ , వెంకట్రామ నరసయ్యహాతదితరులు పాల్గొన్నారు.

## సమర్ధవంతమైన నాయకత్వం గల బీజేపీ పట్ల ప్రజలకు విశ్వాసం

### బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట మార్చి21(సాక్ష్యం న్యూస్ ) :

నర్సంపేట నియోజకవర్గంలో సమర్థవంతమైన నాయకత్వంపై



విశ్వాసంతో బీజేపీ పార్టీలో చేరుతున్నారని బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు.వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్హాఆధ్వర్యంలోహా రాణా ప్రతాప్ రెడ్డిహాసమక్షంలో దస్తగిరి పల్లె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ తాజా మాజీ వార్డ్ మెంబెర్ గుంపుల రాజు తో పాటు బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు గంగారాబోయిన సాగర్ ,ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులు జక్కుల నర్సింహారములు , నల్లబెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎద్దు నరేష్హా భారతీయ జనతా పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డిహా మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో సమర్థమైన నాయకత్వంపై విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో,నియోజకవర్గంలో ప్రత్యామ్నయం ప్రజలు గ్రహించి బీజేపీ పార్టీలో చేరుతున్నారన్నారు. గతంలో ప్రభుత్వలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి మోసం చేస్తున్నా రెండు పార్టీలకు రాబోయే స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబెర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి , బీజేపీ మండల నాయకులు ఊటుకూరి చిరంజీవి ,బత్తిని కుమారస్వామి ,కక్కెర్ల సమ్మయ్య ,మురికి మనోహర్ ,దొమ్మటి శ్రీనుహాపాల్గొన్నారు.

## యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి దంపతులు

నర్సంపేట మార్చి21( సాక్ష్యం న్యూస్ ) :

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామిని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని ఆలయ అర్చకులు



పూర్ణకుంభంతో ఆలయంలోకి స్వాగతం పలికి అనంతరం పూజా కార్యక్రమం నిర్వహించారు.స్వామివారి దర్శనానంతరం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ టీటీడీ తరహాలో వైటిడి ఏర్పాటు చేయడం ప్రత్యేక నిధులు ప్రత్యేక పాలక మండలి ద్వారా దేవాలయ అభివృద్ధి జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం తో పాటు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల లోని భక్తులు ప్రజలందరూ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దర్శనం చేసుకుని రాబోయే రోజుల్లో దేశ ప్రజలను ఆకర్షించే స్థాయిలో యాదాద్రి ఉంటుందన్నారు. ఆ దిశగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు అడుగులు వేస్తుందని అన్నారు.నర్సంపేట నియోజకవర్గ తో పాటు తెలంగాణ రాష్ట్రం ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉ ండాలని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉ ండాలని,ఉంటారని ఆకాంక్షించారు.

## శివాజీ మహారాజ్ విగ్రహానికి 20 వేలు విరాళం అందజేసిన పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి!!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట:

శివంపేటమండల కేంద్రంలోని చిన్న గొట్టుముక్కుల గ్రామంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శివాజీ మహారాజ్ విగ్రహానికి తన సొంత నిధులతో 20,000/-లం విరాళం శివాజీ యూత్ కి అందజే సిన శివంపేట్ మండల్ పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి .



ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు చేపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ సభ్యులు మరియు సివిఆర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా మందులు విక్రయిస్తే చర్యలు తప్పవు

### రూ 6 లక్షల బయో ఉత్పత్తులు సీజ్ ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ

ములుగు ప్రతినిధి మార్చి 21సాక్ష్యం న్యూస్

ఎలాంటి లైసెన్సు మరియు అనుమతులు లేకుండా బయో ప్రోడక్ట్ ఉత్పత్తుల అక్రమ నిల్వలు స్వాధీనం చేసుకొని రూ 6 లక్షల బయో ఉత్పత్తులను సీజ్ చేయడం జరిగిందిని ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ అన్నారు.ఏ ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో




వివరాలు వెల్లడించారు. ఏటూరు నాగారం లో లైసెన్సు మరియు ఎలాంటి అనుమతులు లేకుండా అనధికారికంగా బయో ప్రోడక్ట్ ఉత్పత్తులను రహస్యంగా ఏటూరు నాగారం మండల కేంద్రంలోని మానసపల్లి ఇంటి నెంబర్ 12-364 బోధబోయిన లక్ష్మి ఇంట్లో నివాసం ఉంటున్న రావూరి వెంకటేశ్వరరావు తండ్రి వీరస్వామి. వ్యవసాయ ప్రోడక్ట్ ఉత్పత్తులను అక్రమంగా నిల్వ ఉంచి విక్రయాలు జరుపుతున్న సమాచారం తెలియడంతో ఆకస్మికంగా దాడులు నిర్వహించి సుమారు 6 లక్షల విలువ గల ఉత్పత్తులు 41 లీటర్లు 30 లీటర్లు స్వాధీనం చేసుకొని సీజ్ చేయడం జరిగిందని ఏటూరు నాగారం ఏ ఎస్పీ శివ%శ్% ఉపాధ్యాయ ఐపీఎస్ తెలిపారు.వ్యవసాయ అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రావూరి వెంకటేశ్వరరావు పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా బయో ఉత్పత్తులు ఫర్టిలైజర్ షాపులలో ఇండ్లలో విక్రయాలు జరిపితే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు పురుగుల మందులు ఎరువులు విక్రయాలపై ప్రత్యేక నిఘ పెట్టామని నకిలీ విక్రయ దారులపై ఉక్కు పాదం మోపుతామన్నారు అన్నారు. నకిలీలు లేకుండా చేయడమే పోలీసుల లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో సిఐ అనుముల శ్రీనివాస్ ఎస్సై తాజుద్దీన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శివాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు

ములుగు ప్రతినిధి మార్చి 21సాక్ష్యం న్యూస్

ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో మూడు సీసీ కెమెరాలను సిఐ అనుముల శ్రీనివాస్.ఎస్సై తాజుద్దీన్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.



ఆలయ కమిటీ చైర్మన్ మదుగురి ప్రసాద్ ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ భక్తుల భద్రతను నిర్ధారించేందుకు ఆలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయబడ్డాయని, కెమెరాలు ఆలయంలోని అన్ని ప్రాంతాలను పర్యవేక్షిస్తాయి. అన్నారు అక్రమ కార్యక్రమాలు జరగకుండా సీసీ కెమెరాలు సహాయ పడతాయని అన్నారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన ఎస్సై తాజుద్దీన్ సిఐ శ్రీనివాస్ కి ఆలయ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలుతెలిపారు. ఈ కార్యక్రమంలో శివాలయం డైరెక్టర్లు ఇరవేణి రాంలాల్,ఇర్సవడ్ల కిరణ్,వలస తిరుపతి, కట్కూరి రాధికా, కర్ల అరుణ, దుర్గం కొమరయ్య, సోమంధపు నర్సింహులు, పెద్దబోయిన అర్జున్ ,గార పోషలు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,తాండ్ర శ్రీను,కంపెల్లి భాగ్య, బట్టు ప్రవీణ్, పెద్దబోయిన యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు ప్రతినిధి మార్చి 21సాక్ష్యం న్యూస్

పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని



జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రం ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ, విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్ అనుమతి లేని కారణంగా సెల్ ఫోన్ ను వాహనంలో ఉంచి వెళ్లారు. పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్ తో లోనికి ఎవ్వరిని అనుమతించవద్దని, పరీక్షా విధుల్లో ఉన్న అందరిని, వైద్య శిబిర వైద్య సిబ్బందితో సహా ప్రతి ఒక్కరినీ తనిఖీలు చేసి అనుమతించాలన్నారు.భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. మొదటి రోజు సెంటర్లో విద్యార్థులు పూర్తి గా హాజరు, తొలి రోజంతటి ఉత్సాహంతో మిగిలిన అన్ని పరీక్షలను కూడా సమర్థవంతంగా వ్రాయాలని ఆకాంక్షించారు. అలాగే ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా, నిబంధనలను పకడ్బందీగా పాటించాలని చీఫ్ సూపర్డెంట్ వజ తిరుపతి మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ యాద నాగ ఝాన్సీని సూచించారు.

## నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలి

### కేంద్రాలలోనే రైతులకు ట్రక్ షీట్ అందించాలి: జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

ములుగు ప్రతినిధి,
మార్చి 21(సాక్ష్యం న్యూస్):

జిల్లాలో పండించిన ప్రతి నాణ్యమైన గింజను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కాగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నిర్వహించిన శిక్షణ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రబీ (యాసంగి) ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా జరగాలని, జిల్లాలో దాదాపు 92,113 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 145 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ఉన్న రైతుల వివరాలు, రైతులు సాగు చేసిన భూ విస్తీర్ణం వివరాలు, వచ్చే పంట దిగుబడి వివరాలు ముందస్తుగా తెలుసుకోవాలని, షెడ్యూల్ ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే




విధంగా చూడాలని కలెక్టర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయిలో 145 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17 కంటే తక్కువ తేమ శాతంతో కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, రైతుల ధాన్యం నాణ్యతను వ్యవసాయ విస్తరణ అధికారులు పరిశీలించి ధ్రువీకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన మేర ప్యాడి క్లీనర్లను ఏర్పాటు చేశామని, ధాన్యాన్ని తప్పనిసరిగా ప్యాడి క్లీనర్లతో శుభ్రం చేసిన తర్వాత మాత్రమే కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ట్రక్ షీట్ అందించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కటింగ్ విధించడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో డిజిటల్ వేయింగ్ యంత్రాలను మాత్రమే వినియోగిస్తున్నామని, వాటి పనితీరును జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి తనీఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీల కొరత ఏర్పడితే వెంటనే సమాచారం అందించాలని, సకాలంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చే గన్ని బ్యాగుల నాణ్యతను ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పరిశీలించాలని, ఎం.ఎల్.ఎస్ పాయింట్ వద్ద సైతం గని బ్యాగుల నాణ్యత పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, సమస్య ఏదైనా ఏర్పడితే వెంటనే ఎలక్ట్రిషియన్ అందు బాటులో ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎక్కడ, ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లా లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో వాట్సఅప్ గ్రూపులు తయారు చేశామని, కొనుగోలు ప్రక్రియలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటి కప్పుడు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్యాడ్ క్లీనర్లు పెట్టకపోయినా, వాటిని సరిగా వినియోగించకపోయినా, రైస్ మిల్లుల వద్ద కోత పెట్టినా, ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ట్రక్ షీట్ జారీ చేయకపోయినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మొదటి రోజు నుంచి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్ పి సదానందం, ఆర్డీఓ వెంకటేష్, డి ఎం జి సి సి ప్రతాప్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి షా ఫైజల్ హుస్సేని, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ రాం పతి, జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, రవాణాశాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా రైస్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలు ప్రారంభం

### పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్.. పోలీసుల పటిష్ట బందోబస్

ములుగు ప్రతినిధి మార్చి 21సాక్ష్యం న్యూస్

పదో తరగతి పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. పరీక్షల నిర్వహణకు



ములుగు జిల్లా వ్యాప్తంగా 21 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పది పరీక్షలకు ములుగు జిల్లా వ్యాప్తంగా 112 పాఠశాలకు గానూ 3136 మంది. బాలురు 1161 బాలికలు 1523 మంది 2 విద్యార్థులు. బాలురు .బాలికలు ఉన్నారు.200 తెలుగు మీడియం బాలురు ఇంగ్లీష్ మీడియం బాలురు బాలికలు ఉన్నారు ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభమై. 12.30 ముగిసింది. పరీక్షలు సహజవుగా నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేశారు. 200 మంది ఇన్విజిలేటర్లు 21మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు.21 మంది చీఫ్ సూపర్డెంట్లు.2 ఫ్లయింగ్ స్కాడ్ 4 రూట్ ఆఫీసర్ బృందాలు. ఏర్పాటు చేశారు. పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ 144 సెక్షన్ విధించారు.200 మీటర్ల వరకు గుమ్మిగూడ వద్దని పోలీస్ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రధాన గేటు వద్ద తనిఖీలు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులను తనిఖీ నిర్వహించి పరీక్షాల్లోకి అనుమతించారు. పరీక్షాల్లో సెల్ఫోన్లు ట్యాబులు పెన్ డ్రైవ్ బ్లూటూత్ ఎలక్ట్రానిక్ వాచీలు క్యాలిక్యులేటర్ వాలెట్ లకు అనుమతి లేకుండా నియంత్రించారు.



ములుగు జిల్లా వ్యాప్తంగా 3134 మంది మొదటి రోజు తెలుగు పరీక్షలకు పూర్తిస్థాయిలో హాజరు కావడం జరిగింది. పోలీసుల పట్టిష్టమైన బందోబస్తు ఏటూరు నాగారం జిల్లా పరిషత్ పాఠశాల పదవ తరగతి పరీక్ష కేంద్రం. గురుకుల పాఠశాల పరీక్ష కేంద్రాల వద్ద ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది సిఆర్పిఎఫ్ బలగాలతో పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు.144 సెక్షన్ అమల్లో ఉండడంతో 200 మీటర్ల వరకు గుంపులు గుంపులుగా గుమ్మిగూడ వద్దని. ఇంటర్నెట్ .జిరాక్స్ కేంద్రాలు. మూసి వేయించారూ. పదో తరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా తెలుగు పరీక్ష తొ ప్రారంభమై ప్రశాంతంగా ముగిసాయి.

## సమ్మక్క సరళమ్మల జాతర మహోత్సవం

### హాజరైన యువనేత ధనసరి సూర్య డోలు సన్నాయి తో స్వాగతం పలికిన గ్రామస్తులు

ములుగు ప్రతినిధి మార్చి 21సాక్ష్యం న్యూస్

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి %డ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క సూచనల మేరకు గురు వారం రాత్రి మంగపేట మండల తిమ్మాపూర్ గ్రామం లో నిర్వహిస్తున్న సమ్మక్క సరళమ్మల జాతర కు ముఖ్య అతిధిగా మంత్రి వర్యులు సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ ధనసరి సూర్య హాజరవ్వగా డోలు సన్నాయి తో స్వాగతం పలకి శాలువా తో సత్కరించారు తధానంతరం అమ్మవార్ల కు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదం స్వీకరించారు అదేవిధంగా వాగుడ్డుగూడెం, కట్టిగూడెం, చేరుపల్లి, గ్రామాలలో కళ్యాణం లకు హాజరై పూజ కార్యక్రమం లకు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి తో పాటుగా జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







## మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి కలిసికట్టుగా కృషి

### జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

ములుగు ప్రతినిధి,
మార్చి 21(సాక్ష్యం న్యూస్):



సమాజానికి పెను సవాలుగా మారిన మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధానికి సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్ లో జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై సమావేశంలో చర్చించి, వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు అధికారులు సమన్వయంతో మరింత గట్టిగా పని చేయాలని అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై గట్టి నిఘా పెడుతూ, వాటిని పూర్తి స్థాయిలో అరికట్టేందుకు అంకితభావంతో కృషి చేయాలని హితవు పలికారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రం సరిహద్దు మార్గం ద్వారా వీటిని రవాణా చేసే అవకాశాలు ఉన్నందున అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని, తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఉంచాలని అన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు ఎక్కడి నుండి జిల్లాకు చేరుతున్నాయి, ఏయే ప్రాంతాల్లో ఎవరు వీటిని విక్రయిస్తున్నారు, ఏ ప్రాంతాలకు జిల్లా మీదుగా రవాణా జరుగుతోంది, స్థానికంగా ఎక్కడైనా గంజాయిని అంతర పంటగా సాగు చేస్తున్నారా అనే వివరాలకు పక్కాగా గుర్తిస్తూ, వాటి మూలాలను అడ్డుకోగలిగితే చాలా వరకు మత్తు పదార్థాల వినియోగాన్ని నియంత్రించవచ్చని సూచించారు. ఈ దిశగా పోలీస్, ఎక్సయిజ్, రవాణా తదితర శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని కలెక్టర్ హితవు పలికారు. విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడినట్లు దృష్టి కి వస్తే వెంటనే 1908 టోల్ ఫ్రీ నెంబర్7 కు తెలుపాలని, మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, డిఎస్పి, డి ఎస్ ఆర్ బీ కిషోర్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ పోలీస్ (నార్కోటిక్స్) సైదులు, ఎక్సయిజ్, ప్రోబేషన్ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, వాణిజ్య పన్నుల శాఖ అధికారి దుర్గేశ్వర్, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్, బీసి, మైనార్టీ సంక్షేమ శాఖ ల అధికారి రవీందర్, జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి చంద్రకళ, విద్యాశాఖ కోఆర్డినేటర్ సాంబయ్య, ట్రైబల్ వెల్ఫేర్ డి డి పోచం, కలెక్టరేట్ పర్యవేక్షకులు మహేష్ బాబు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ఉత్తమ ఐసిడిఎస్ సూపర్వైజర్ గా నకిరెకంటి సునీత

చిట్యాల మార్చి 21(సాక్ష్యం):

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల భవనం నల్లగొండలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ శాఖలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు పురస్కారాలు అందజేయడం జరిగింది.అందులో భాగంగా ఐసిడిఎస్ ఉత్తమ సూపర్వైజర్ గా నకిరేకంటి సునీత ఐసిడిఎస్ లో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఆమెకు ఉత్తమ సూపర్వైజర్ గా అవార్డు జిల్లా సంక్షేమ అధికారికి కృష్ణవేణి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిడిపిఓ లావణ్య కుమారి ఏసి డిపో వెంకటమ్మ అంగన్వాడీ టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రేజర్ బాంబు పేలి వ్యక్తి కి తీవ్రగాయాలు

### ముత్యం దారా జలపాతం సమీపంలో ఘటన

ములుగు ప్రతినిధి మార్చి 21 సాక్ష్యం న్యూస్

మావోయిస్టులు అమర్చిన ప్రేజర్ బాంబు పేలి బొగ్గు కట్టెలకు అని అడవిలోకి వెళ్లిన వ్యక్తి తీవ్ర గాయాలైన ఘటన నూగూరు వెంకటాపూరం మండలంలో చోటు చేసుకుంది. భాదితులు తెలిపిన వివరాలు ఇలా నూగూరు వెంకటాపురం మండలం ఇప్పగూడెం గ్రామానికి చెందిన సోడి నరసింగరావు, పూజారి నరేష్, బొగ్గుల కృష్ణమూర్తి, మరోక వ్యక్తి కలిసి నిచ్చేనల కొసం అవసరమైయ్యే కంక బొంగు కర్రల కొసం వెంకటాపురం మండలం వీరభద్ర గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో గల ముత్యం దార జలపాతం వద్దకు వెల్లమని ఇదే క్రమంలో ఏత్తు ప్రాంతంలో ఉన్న కంక కర్ర కోసం బొగ్గు కృష్ణ మూర్తి ముందుకు వెళ్లగా మావోయిస్టులు అమర్చిన ప్రేజర్ బాంబు పేలి కృష్ణ మూర్తికి తీవ్రగాయాలైయ్యాయని భాదితులు తెలిపారు. కాగా గాయాలపాలైన కృష్ణ మూర్తిని కావడి కట్టి వీర భద్రం తీసుకు వచ్చామని అక్కడి నుండి అంబులెన్స్లో వైద్యం కోసం వెంకటాపూరం ప్రభుత్వ అసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు. కాగా తీవ్రగాయాలపాలైన బొగ్గుల కృష్ణ మూర్తిని మెరుగైన వైద్యం కొసం ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.



## ఎస్సీ వర్గీకరణపై ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం

చారిత్రక నిర్ణయమని మందకృష్ణ అభినందన

అమరావతి,మార్చి21(సాక్ష్యం): ఎస్సీ వర్గీకరణపై ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేయడం చారిత్రక విజయమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఏకగ్రీవ తీర్మానంలో చంద్రబాబుదే కీలక పాత్ర అన్నారు. 1997-98లో తొలిసారి తీర్మానం ప్రవేశపెట్టిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ఈ విజయం 30 ఏళ్ల పోరాటంలో అమరులైన వారికి అంకితం చేస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. మా ఉద్యమంలో న్యాయం ఉందనేందుకు ఏకగ్రీవ తీర్మానాలే నిదర్శనం. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా చంద్రబాబు న్యాయం వైపే నిలబడ్డారు. ఇచ్చిన మాట కోసం ఆయన అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 1996లో మహాసభకు వచ్చి ఎస్సీ వర్గీకరణకు తొలిసారి హామీ ఇచ్చారు. ఎస్సీ వర్గీకరణ కోసం చంద్రబాబు చిత్తశుద్ధితో కృషిచేశారు. చంద్రబాబు తల్లి ఆశీస్సులు తీసుకొని 1997లో పాదయాత్ర ప్రారంభించా. మోదీ, అమిత్ షా, వెంకయ్య, కిషన్ రెడ్డి.. మాకు అండగా నిలిచారు. మాదిగల ఉద్యమాన్ని గుర్తుచేస్తూ పవన్ కల్యాణ్ కూడా మద్దతు ఇచ్చారు. జగన్ అధికారంలో ఉంటే గనక ఎస్సీ వర్గీకరణను ఇక చూసేవాళ్లం కాదు. కనీసం వినతిపత్రం ఇచ్చేందుకూ జగన్ మాకు అనుమతి ఇవ్వలేదు. ఎస్సీ వర్గీకరణపై తమ అభిప్రాయాన్ని వైకాపా ఇంకా చెప్పలేదు. చంద్రబాబు చతురత వల్లే తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. ఎస్సీ వర్గీకరణ విషయంలో చంద్రబాబు సామాజిక న్యాయం చేశారని కొనియాడారు.

### ప్రజాప్రతినిధులపై కేసులపై హైకోర్టు విచారణ

హైదరాబాద్,మార్చి21(సాక్ష్యం): ప్రజాప్రతినిధులపై కేసుల విచారణ పురోగతిపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ అంశంపై హైకోర్టు ప్రత్యేక ధర్మాసనం శుక్రవారం విచారించింది. మాజీ ఎంపీ హరిరామజోగయ్య దాఖలు చేసిన ప్రయోప్రయోజన వ్యాజ్యాన్ని కలిపి విచారణ జరిపింది. జగన్‌పై నమోదైన సీబీఐ, ఈడీ కేసులను వేగంగా విచారించాలని హరిరామజోగయ్య గతంలో ఫిర్యాదు చేశారు. తెలంగాణలోని వివిధ కోర్టుల్లో ప్రజాప్రతినిధులపై 309కి పైగా కేసులున్నాయని ఏఏజీ కోర్టుకు తెలిపారు. విచారణలో పురోగతిపై కౌంటర్ దాఖలకు సమయం కోరారు. విచారణ వేగవంతం చేయాలని హైకోర్టు ఆదేశించిందని హరిరామజోగయ్య తరఫు న్యాయవాది తెలిపారు. మార్చి 31వరకు ఉన్న కేసుల పురోగతి తెలపాలని ఏఏజీకి ఆదేశించిన ప్రత్యేక ధర్మాసనం.. అందుకు నాలుగు వారాల సమయం ఇచ్చింది.

### ఎస్సార్ కళాశాలలో పి 4 జిల్లా స్థాయి పోటీలు నిర్వహణ

విజయవాడ,మార్చి21(సాక్ష్యం): ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పేదరిక నిర్మూలన జీరో ప్రవర్తి అనే అంశంపై ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ వారు వ్యాసరచన వకృత్వం, పోస్టర్ మేకింగ్ జిల్లా స్థాయిలో కళాశాల విద్యార్థులకు పోటీలను ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు 10:30 గంటల నుంచి ఒకటిన్నర గంటల వరకు దిగ్విజయంగా జరిగాయని కళాశాల ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ పోటీ-లకు ఎస్ ఆర్ ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పిబి సిద్ధార్థ కళాశాల, విజయ ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ వుమెన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ బాలికల కళాశాల మరియు నర్సింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టిన పి 4 అనే అంశంపై విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జడ్జిలుగా ఎన్టీఆర్ జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కొల్లేటి రమేష్, డాక్టర్ శాంతకుమారి, డాక్టర్ అజయ్ బాబు, డాక్టర్ రాధిక, డాక్టర్ పి ఎల్ అండ్ దాస్ డాక్టర్ భాను ప్రసాద్ వ్యవహరించారు.

### ప్రశాంతంగా పదోతరగతి పరీక్షలు

విజయవాడ,మార్చి21(సాక్ష్యం): జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగుతున్నాయని, పొరపాట్లకు తావులేకుండా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ సూర్యారావుపేటలోని కర్నాటి రామ్మోహన్‌రావు మునిసిపల్ ఉన్నతపాఠశాల పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ఇబ్బందీ లేకుండా విద్యార్థులు పరీక్ష రాసేందుకు పాఠశాలలో చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. వేసవి నేపథ్యంలో తాగునీటికి , ఇతర వసతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. విద్యుత్ సరఫరాలోనూ ఎలాంటి సమస్యలు లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు-చేసిన వైద్య శిబిరాన్ని, ప్రాథమిక చికిత్సకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ. తప్పకుండా పాటించాలని, భద్రతతో పాటు చెక్ లిస్ట్ ప్రకారం అన్ని విషయాల్లోనూ జాగ్రత్తగా ఉండాలని అధికారులను, సిబ్బందికి కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

### పోసానికి గుంటూరు కోర్టు బెయిల్

నేడు విడుదలయ్యే అవకాశం

గుంటూరు,మార్చి21(సాక్ష్యం): వైసీపీ నేత, సినీ నటుడు పోసాని కృష్ణ మురళికి ఊరట లభించింది. పోసానికి గుంటూరు సీఐడీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. చంద్రబాబు, పవన్, లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యల కేసులో పోసాని అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం గుంటూరు జిల్లా జైల్లో జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉన్నారు. ఈనెల 23 వరకు రిమాండ్ విధించారు. అలాగే ఈ కేసులో పోసానిని సీఐడీ అధికారులు ఒకరోజు పాటు- కస్టడీలోకి తీసుకుని విచారించారు. కస్టడీ విచారణ అనంతరం కూడా మరోసారి కస్టడీకి తీసుకునేందుకు సీఐడీ అధికారులు ప్రయత్నించారు. అయితే ఈలోపే పోసానికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది.గతంలో పోసానిపై రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల కేసులు నమోదు అయిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు వైసీపీ నేత మూడు సార్లు అరెస్ట్ అయి రిమాండ్ విధించగా.. మూడు సార్లు కూడా ఆయనకు బెయిల్ లభించింది. జైలు నుంచి బయటకు వస్తారని అందరూ భావించినప్పటికీ అనూహ్యంగా సీఐడీ పీటీ వారెంట్ వేసి పోసానిని అదుపులోకి తీసుకుని గుంటూరు కోర్టులో హాజరుపర్చారు. అందులో భాగంగా గుంటూరు కోర్టు ఆయనకు ఈనెల 23 వరకు రిమాండ్ విధించింది. అంతే కాకుండా ఒకరోజు సీఐడీ కస్టడీకి కూడా కోర్టు అనుమతించింది. ఇప్పుడు తాజాగా గుంటూరు సీఐడీ కోర్టు పోసానికి బెయిల్ మంజూరు చేసింది. అయితే రాష్ట్రంలో పోసానిపై ఇంకా అనేక చోట్ల కేసులు నమోదు అయిన నేపథ్యంలో ఏ జిల్లా నుంచి అయినా పోలీసులు వచ్చి పీటీ- వారెంట్‌తో పోసానిని మరోసారి అదుపులోకి తీసుకుంటారా లేక బెయిల్‌పై విడుదల అవుతారా అనేది దానిపై ఉత్కంఠ నెలకొంది. రేపు (శనివారం) ఉదయం పోసాని విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది.

### నారా దేవాన్ష్ పుట్టినరోజు

శ్రీవారిని దర్శించుకున్న నారా కుటుంబం

తిరుమల,మార్చి21(సాక్ష్యం): టీడీపీ అధినేత చంద్రబాబు మనవడు నారా దేవాన్ష్ పుట్టినరోజు.. సందర్భంగా నారా కుటుంబ సభ్యులు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. నారా లోకేష్, భువనేశ్వరి, బ్రహ్మణి, దేవాన్ష్ శ్రీవారి సేవలో పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాన్ష్ ప్రతి పుట్టిన రోజున తిరుమలలో ఒక్కరోజు అన్న వితరణకు అయ్యే ఖర్చు టిటిడి అన్నప్రసాదం ట్రస్ట్‌కు లోకేష్ విరాళమిచ్చారు. ఉదయం అన్నప్రసాద సముదాయంలో యాత్రికులకు అల్పాహారాన్ని వడ్డించారు. శుక్రవారం ఉదయం చంద్రబాబు కుటుంబంతో కలిసి తిరుమల శ్రీవారి సేవలో పాల్గొన్నారు.

# విశాఖ మహానగర పాలక సంస్థ కొత్త మాస్టర్ ప్లాన్

భోగాపురం విమానాశ్రయానికి కనెక్టివిటీ.. అవసరమైన మేర రోడ్ల విస్తరణ

నెలాఖరులోగా విశాఖ మెట్రో రైలు టెండర్లు పూర్తి

విశాఖ జిల్లా ఎమ్మెల్యేలతో మంత్రి నారాయణ సమీక్ష

అమరావతి,మార్చి21(సాక్ష్యం): నాలుగు నెలల్లో విశాఖ మహానగర పాలక సంస్థ కొత్త మాస్టర్ ప్లాన్ తయారు చేస్తామని ఏపీ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ చెప్పారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ రోడ్ల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు వస్తాయని మంత్రి నారాయణ అన్నారు. ఇందుకోసం రోడ్ల విస్తరణ చేయాల్సి ఉందని అన్నారు. ఈ ప్రాంతాల్లో తాగునీటి సమస్య కూడా ఎక్కువగా ఉందని తెలిపారు. విశాఖ జిల్లా ఎమ్మెల్యేలతో శుక్రవారం మంత్రి నారాయణ సమావేశం నిర్వహించారు. నగర అభివృద్ధి, మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి సమీక్షించారు. అధికారులు కూడా ఇందులో పాల్గొన్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. మే నెలాఖరులోగా విశాఖ మెట్రో రైలు టెండర్లు పూర్తి చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఫైనాన్షియల్ సిటీ విశాఖ మాస్టర్ ఎ÷-లాన్‌పై సమీక్షించినట్లు తెలిపారు. ప్రజలు, నేతల అభిప్రాయాలతో నాలుగు నెలల్లో కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించనున్నట్లు- తెలిపారు. విశాఖ మెట్రో రైల్‌పైనా సమావేశంలో చర్చించామన్నారు. టీడీఆర్ బాండ్ల విషయంలో గతంలో అక్రమాలు జరిగాయని.. విశాఖలో 600కు పైగా టీ-డీఆర్ బాండ్లు పెండింగ్‌లో ఉన్నట్లు- చెప్పారు. వీటిని విశాఖ కలెక్టర్ త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. భోగాపురం విమానాశ్రయానికి ఇబ్బంది లేకుండా రోడ్లు ఏర్పాటు- చేస్తామన్నారు. వైకాపా హయాంలో మాస్టర్‌ప్లాన్‌కు విరుద్ధంగా డీవియేషన్ జరిగిందని మంత్రి తెలిపారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ-, ఇతర ట్రాఫిక్ సమస్యలపై ఈ సమావేశంలో చర్చించారు. గతంలో స్వార్థం కోసం మాస్టర్ ప్లాన్ రూపొందించారని చెప్పారు. ఫైనల్ చేసిన మాస్టర్ ఎ÷-లాన్‌ను ఆన్‌లైన్‌లో ఉంచుతామని మంత్రి నారాయణ అన్నారు. ప్రజల నుంచి అభిప్రాయం తీసుకుని మాస్టర్ ప్లాన్ నాలుగు నెలల్లో ఫైనల్ చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు.

మాస్టర్ ప్లాన్ అంటే రాబోయే 30 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని చేయాలని చెప్పారు. కొన్ని చోట్ల రోడ్ల పరిధిని పెంచడంపై అధికారులతో చర్చించినట్లు- చెప్పారు. మెట్రో రైల్ కూడా మాస్టర్ ఎ÷-లాన్‌లో భాగమేనని తెలిపారు. 8 క్రాస్ రోడ్ల దగ్గర ఫ్లై ఓవర్లు ఉన్నాయని చెప్పారు. ఇక్కడ డబుల్ డెక్కర్ రోడ్లు ప్లాన్ చేసేలా ప్రజా ప్రతినిధులు తమ అభిప్రాయాలను చెప్పారని అన్నారు. టీడీఆర్ బాండ్ల విషయం అందరికీ తెలుసునని చెప్పారు. టీ-డీఆర్ బాండ్లపై అన్ని మున్సిపాలిటీల్లో స్పెషల్ డ్రైవ్ జరుగుతోందని తెలిపారు. త్వరలోనే ఈ సమస్యలు పరిష్కారం అవుతాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు. టౌన్ ప్లానింగ్‌లో తీసుకువచ్చిన సంస్కరణల అమలు, మరిన్ని మార్పులపై మంత్రి నారాయణ చర్చించారు. భవన నిర్మాణాలకు అనుమతులను మరింత సులభతరం చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సమావేశానికి మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యులత, క్రెడాయ్, నరెడ్కో, ఎల్టీపీ అసోసియేషన్ల ప్రతినిధులు హాజరయ్యారు. భవన నిర్మాణాలకు సెట్ బ్యాక్ నిబంధనలు సరళతరం చేసేలా చర్చించినట్లు- మంత్రి నారాయణ తెలిపారు. ఇటీవల తీసుకువచ్చిన సంస్కరణలను పగడ్బందీగా అమలు చేయడంపై మంత్రి నారాయణ పలు సూచనలు జారీ చేశారు. వైజాగ్ అభివృద్ధిపై సమీక్షలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నామని మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ తెలిపారు. గతంలో ఇష్టానుసారంగా మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేశారని అన్నారు.

ప్రజల అభిప్రాయం తీసుకుని మాస్టర్ ప్లాన్ మళ్లీ రూపొందించే ఆలోచన చేశామని చెప్పారు. నాలుగు నెలల్లో మాస్టర్ ఎ÷-లాన్ పక్కగా ఉండేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. 22ఏ భూములు, తాగు నీటి సమస్యలు, బీచ్ క్యారీడర్, ఇలా కొన్ని సమస్యలు ఉన్నాయన్నారు. చాలా కాలంగా అనకాపల్లి, గాజువాక భూ సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వీటి పరిష్కారానికి మంత్రి నారాయణ ఆమోదం తెలిపారని కొణతాల రామకృష్ణ అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష చేయడం మంచిదేనని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. కొన్ని రోడ్లకు పక్కన చిన్న చిన్న స్థలాలు ఉన్నవారు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. వీటికి సంబంధించి ఇబ్బందులు లేకుండా చూడమని మంత్రి నారాయణను కోరామని అన్నారు. అధికారులు మారడం వల్ల అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. మాస్టర్ ఎ÷-లాన్‌పై సమీక్ష విస్తృతంగా చేయాలని చెప్పామని పల్లా శ్రీనివాసరావు అన్నారు. విజన్ 2047పై ఫోకస్ పెట్టినట్లు-గానే వైజాగ్ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెలిపారు. రాష్ట్రంలో మున్సిపల్ శాఖా చాలా కీలకమని అన్నారు. వైజాగ్ మాస్టర్ ఎ÷-లాన్‌లో కొన్ని లొసుగులు ఉన్నాయని చెప్పారు. ఇవన్నీ సెట్ రైట్ చేయాలని కోరామన్నారు. వీఎంఆర్డీఏ నుంచి కార్పొరేట్ ఆస్పత్రికి భూములు ఇచ్చి పదిశాతం వరకు ఉచిత వైద్యం చేయాలని చెప్పామని.. అది జరగడం లేదని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు.



# వైకాపాలో పొమ్మనలేక పొగపెట్టారు

ఓడిని రజనీని పేటకు ఇన్‌ఛార్జ్ చేశారు

త్వరలోనే టిడిపిలో చేరుతానన్న మర్రి రాజశేఖర్

అమరావతి,మార్చి21(సాక్ష్యం): మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత విడదల రజిపై మాజీ ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీలో గుర్తింపు లేదు.. తనను చులకనగా చూశారని ధ్వజమెత్తారు. శుక్రవారం మర్రి రాజశేఖర్ మీడియాతో మాట్లాడుతూ.. రజినీని బలోపేతం చేయడానికి తనను అవమానించారని మండిపడ్డారు. త్వరలో టీడీపీలో చేరుతానని మర్రి రాజశేఖర్ స్పష్టం చేశారు. వైసీపీ నుంచి తాను వెళ్లిపోవడానికి వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి వైఖరీనే కారణమని అన్నారు. తనకు మంత్రి పదవి ఇస్తామని ఇవ్వలేదని మర్రి రాజశేఖర్ చెప్పారు. 2023 చివర్లో ఎమ్మెల్సీ ఇచ్చారని మర్రి రాజశేఖర్ గుర్తుచేశారు.

2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓడిపోయిన రజినీని చిలకలూరిపేట ఇన్‌చార్జ్‌ని చేశారని చెప్పారు. వైసీపీకి మర్రి రాజశేఖర్ రాజీనామా చేయడంపై మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత విడదల రజినీ స్పందించారు. మర్రి రాజశేఖర్ ఆత్మ విమర్శ చేసుకోవాలని విడదల రజనీ అన్నారు. మర్రి కుటు-ంబానికి వైఎస్ కుటు-ంబం ఎంతో గౌరవం ఇచ్చిందని తెలిపారు. మర్రి గెలుపు కోసం వైఎస్సార్ ప్రచారం చేశారని గుర్తుచేశారు. రెడ్‌బుక్ పాలనలో తన వాయిస్ వినిపించి ఉంటే.. మర్రి గౌరవం ఇంకా పెరిగి ఉండేదని అన్నారు. జగన్మోహన్ రెడ్డి చెబితేనే తాను గుంటూరు వెస్ట్ నుంచి పోటీ- చేశానని విడదల రజినీ చైర్మన్‌ను మర్రి రాజశేఖర్ కోరారు. వైసీపీకి రాజీనామా చేసిన ఆయన త్వరలో టీ-డీపీలో (÷ఉ) చేరుతున్నట్లు- ప్రకటించిన విషయం తెలిసిందే. రాజీనామాకు ముందు రాజశేఖర్‌ను



తెలిపారు. మర్రి రాజశేఖర్ రాజీనామా ఏపీ రాజకీయాల్లో ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. ఎమ్మెల్సీకి రాజీనామా చేసిన తర్వాత ఆయన శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజును కలిసి రాజీనామా పత్రాన్ని అందజేశారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని మండలి వైసీపీ అగ్రనేతలు బుజ్జగించేందుకు ప్రయత్నించారు. రాజీనామాను ఉపసంహరించుకోవాలని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ కోరారు. అయితే తాను టీ-డీపీలో చేరడానికి నిర్ణయం తీసుకున్నానని మర్రి రాజశేఖర్ అన్నారు.

## తిరుమల కొండలకు ఆనుకుని నిర్మాణాలు

గత ప్రభుత్వ ఆదేశాలు రద్దు చేస్తూ ఆదేశాలు

తిరుపతి,మార్చి21(సాక్ష్యం): తిరుమల కొండలకు ఆనుకుని ఎలాంటి నిర్మాణాలకు అనుమతి లేదని ప్రభుత్వం తేల్చి చెప్పింది. గతంలో ఇచ్చిన పలు అనుమతులను రద్దు చేసింది. తిరుపతిలోని అలిపిరి వద్ద ఏర్పాటు చేసే ముంతాజ్ హోటల్ నిర్మాణానికి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనుమతి రద్దు చేశారు. ఈ నిర్ణయంపై భక్తులు సర్వత్ర హర్షం వ్యక్తం చేశారు. ముంతాజ్ హోటల్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ అనేక హిందూ సంస్థలు ఆందోళనలు చేసిన విషయం తెలిసిందే. హిందువుల మనోభావాలను అర్థం చేసుకున్న సీఎం చంద్రబాబు అలిపిరి వద్ద ఉన్న 35 ఎకరాల స్థలాన్ని టీటీడీకే కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అలిపిరి వద్ద చంద్రబాబుకు హిందూ సంస్థల ప్రతినిధులు పాదాభివందనం కార్యక్రమం చేపట్టారు. కొబ్బరికాయలు కొట్టి హిందూ సంఘాల ప్రతినిధులు మొక్కులు తీర్చుకున్నారు. నడిచి వెళ్తున్న భక్తులకు స్వీట్లు పంపిణీ చేశారు. చంద్రబాబు తన మనవడి పుట్టినరోజు సందర్భంగా తిరుమలకు వచ్చారు. తిరుమల పర్యటన సందర్భంగా ఈ జీవో రద్దు చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు కూడా హిందూ సంఘాల ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

### నేడు కర్నూలు పర్యటనకు పవన్ కళ్యాణ్

భారీగా ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగం

కర్నూలు,మార్చి21(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ శనివారం రోజు కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు.. కర్నూలు జిల్లా పర్యటనకు ఉదయం 9 గంటలకు ప్రారంభమై.. తిరిగి హైదరాబాద్‌కు చేరుకోవడంతో పవన్ కల్యాణ్ పర్యటన ముగియనుంది.. ఉదయం 9.05 గంటలకు గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో బయల్దేరి ఉదయం 9.45 గంటలకు కర్నూలు ఎయిర్ పోర్ట్ చేరుకోనున్నారు. కర్నూలు ఎయిర్ పోర్ట్ నుంచి రోడ్డు మార్గంలో బయల్దేరి పూడిచెర్ల చేరుకోనున్నారు పవన్..




పూడిచెర్లలో ఫారంపాండ్స్ నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. ఓర్వకల్లు మండలం పూడిచర్లలో రైతు సూర రాజన్న పొలంలో ఫారం పాండ్‌కు భూమి పూజ చేయనున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. అనంతరం బహిరంగ సభలో పాల్గొననున్నారు.. ఇక, పవన్ కల్యాణ్ పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్‌తో కలిసి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు కలెక్టర్. ఈ సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు-, భద్రత గురించి ఎస్పీతో చర్చించారు. సుమారు సభకు 4వేల మంది వరకు హాజరు కానున్నారని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు- చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కాగా, పూడిచర్లలో ఆ కార్యక్రమం ముగిసిన తర్వాత కర్నూలు ఎయిర్ పోర్టు చేరుకొని అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు బయల్దేరి వెళ్లనున్నారు.

# వివేకా హత్య కేసు విచారణలో కీలక పరిణామం

సిబిఐని ప్రతివాదిగా చేర్చాలని సునీత వినతి

కేసు విచారణపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్

హైదరాబాద్,మార్చి21(సాక్ష్యం): మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది.



ఈ కేసు విచారణపై తెలంగాణ హైకోర్టులో వివేకా కుమార్తె సునీత పిటిషన్ దాఖలు చేశారు.

ఇందులో ఆమె సీబీఐని ప్రతివాదిగా చేర్చారు. సీబీఐ కోర్టులో తన తండ్రి హత్య కేసును రోజువారీగా విచారించేలా ఆదేశించాలని పిటిషన్‌లో ఆమె కోరారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు ప్రత్యేక ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రస్తుతం ఈ కేసు సీబీఐ కోర్టులో విచారణలో ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటికే దాదాపు నాలుగేళ్లుగా ఈ కేసు విచారణ కొనసాగుతున్నా.. పురోగతి ఏమీ లేదని సునీత తన పిటిషన్‌లో పేర్కొన్నారు. హైకోర్టులో విచారణ సందర్భంగా సునీత తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. 2019 మార్చి 14న అర్ధరాత్రి ఈ హత్య చోటు-చేసుకుందని.. సీబీఐ అధికారులు విచారణ చేపట్టి ఇప్పటికే రెండు ఛార్జిషీట్‌లు దాఖలు చేశారన్నారు. ఇంకా సీబీఐ కోర్టులోనే విచారణ కొనసాగుతోందని.. దీన్ని ఆరు నెలల్లోగా ముగించేలా కోర్టును ఆదేశించాలని హైకోర్టును కోరారు. సీబీఐ అధికారులు ఇప్పటికే కొన్ని పత్రాలకు సంబంధించి హార్డ్ డిస్క్‌లో ప్రతివాదుల తరఫు న్యాయవాదులకు ఇచ్చారనీ.. అయితే, హార్డ్‌డిస్క్‌లో ఉన్న కాపీలు ఓపెన్ కావడంలేదు గనక నేరుగా ప్రింటింగ్ ప్రతులు కావాలని వారు కోరిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే, లక్షల సంఖ్యలో పేజీలు ఉండటంతో ప్రింటింగ్‌కాపీలు ఇవ్వడం కుదరదు గనక హార్డ్ డిస్క్‌లను ఓపెన్ చేయాలని సీబీఐ అధికారులు చెబుతుండటంతో.. దాదాపు 15 నెలలుగా విచారణ ముందుకు సాగడంలేదని సునీత న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే, సునీత ప్రధానంగా సీబీఐ అధికారులతో పాటు- తన తండ్రి హత్య కేసులో నిందితులుగా ఉన్నవారందరినీ ప్రతివాదులుగా చేర్చారు. ఈ అంశంపై విచారణ జరిపిన ప్రత్యేక ధర్మాసనం సీబీఐతో పాటు- ఈ కేసులో నిందితులందరికీ నోటీ-సులు వ్యక్తిగతంగా నోటీ-సులు ఇచ్చేందుకు సునీత న్యాయవాదికి అనుమతి ఇచ్చింది. ఈ కేసు తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.



# ఉప్పల్ స్టేడియం మ్యాచ్ కోసం భారీ బందోబస్తు

## పలు వస్తువులపై నిషేధం విధింపు

ఐపీఎల్ 2025కు వేళైంది. మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ లో డిఫెండింగ్ ఛాంపియన్ కేకేఆర్ వర్సెస్ ఆర్సీబీ మధ్య పోరు జరగగా.. రెండో రోజు ఉప్పల్ స్టేడియం వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ రాజస్థాన్ రాజయల్స్ మధ్య జరగనుంది. దీంతో హైదరాబాద్ రాచకొండ పోలీసులు.. ఉప్పల్ స్టేడియం మ్యాచ్ కోసం భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.మొత్తంగా 2700 మంది పోలీస్ సిబ్బందిని మొహరించబోతున్నట్లు తెలిపారు. అలానే ఉప్పల్ స్టేడియంలో 450 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. స్టేడియం లోనే ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఏసీపీ సారథ్యంలో భద్రతను పర్యవేక్షించనున్నారు. అలానే స్టేడియం ఎంట్రన్స్ దగ్గర స్నిపర్ డాగ్స్, బాంబ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేయనున్నారు. మహిళల కోసం మహిళా భద్రతా విభాగం బృందాలను కూడా ఏర్పాటు చేయనున్నారు. క్రికెట్ అభిమానుల కోసం ఐదు చోట్ల ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. స్టేడియంలోకి వాటర్ బాటిల్స్ తో పాటు అగ్గిపెట్టెలు, ల్యాప్‌టాప్ సహా ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను నిషేధించారు. అలానే ఐపీఎల్ మ్యాచ్ ఉన్న సమయంలో నగరంలో అర్ధరాత్రి వరకు మెట్రో రైళ్లు నడవనున్నాయి.



# ఈసారి కూడా టైటిల్ మాదే

## కేకేఆర్ విజయవకాశాలపై వరుణ్ చక్రవర్తి

రీసెంట్‌గా ఇంగ్లాండ్ టీ20, వన్డే సిరీస్‌తో పాటు ఛాంపియన్స్ ట్రోఫీలో అద్భుంగా రాణించిన వరుణ్ చక్రవర్తి.. ఇప్పుడు ఐపీఎల్ సమరానికి సిద్ధమవుతున్నాడు. తన స్పిన్ మాయాజాలంతో ప్రత్యర్థులను ఉక్కిరిబిక్కిరి చేసే అతడు.. కేకేఆర్ తరపున బరిలోకి దిగబోతున్నాడు. గత సీజన్ లోనూ కేకేఆర్ విజయంలో కీలకంగా వ్యవహరించిన అతడు.. ఈ సీజన్ లోనూ కీలకంగా వ్యవహరిస్తాడని అంతా ఆశిస్తున్నారు. ఐపీఎల్ 2025 ఓపెనింగ్ మ్యాచ్ లో కేకేఆర్ వర్సెస్ ఆర్సీబీ తలపడనున్నాయి. ఈ నేపథ్యంలో వరుణ్.. కేకేఆర్ విజయవకాశాలపై మాట్లాడాడు. "ఇందులో ప్రత్యేకమైన కారణమంటూ ఏమీ లేదు. ఆయా మ్యాచ్‌ల పరిస్థితులు మాత్రమే నాకు వికెట్లు తీయడంలో సాయపడ్డాయి. ఆ మ్యాచ్‌లలో పరిస్థితులు మాకు పూర్తిగా అనుకూలంగా ఉండటంతో, నేను ఉత్తమ ఫలితాన్ని సాధించగలిగాను."''మా జట్టు బలంగా కనిపిస్తోంది. విజయానికి అవసరమైన వ్యూహాన్ని అర్థం చేసుకుని, ఉత్తమమైన ప్లేయింగ్ %శX%తో స్థిరమైన ప్రదర్శన ఇవ్వగలగడం చాలా కీలకం. మొదటి మూడు మ్యాచ్‌ల్లో మేం కోర్ సెట్ చేయగలిగితే, ఈ సీజన్‌లో మాకు విజయ అవకాశాలు మరింత మెరుగ్గా ఉంటాయి." "ప్రధానంగా నేను స్థిరతం (నిలకడగా రాణించడం) పెంచుకోవడంపై దృష్టి పెడుతున్నాను. ఎందుకంటే ఇది పూర్తిగా నేర్చుకోవడం చాలా కష్టమైన విషయం. దీని కోసం నేను నిరంతరం కష్టపడుతున్నాను. అంతేకాకుండా, కొన్ని కొత్త బంతులపై కూడా సాధన చేస్తున్నాను. అవి రాబోయే మ్యాచ్‌ల్లో మంచి ఫలితాన్ని ఇవ్వాలని ఆశిస్తున్నాను."

### బీసీసీఐ రూల్స్‌ను ఉల్లంఘించిన ఆర్సీబీ ఆటగాళ్లు

క్రికెట్ అభిమానులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తోన్న మెగా పండగ ఐపీఎల్ 2025 వచ్చేసింది. తొలి మ్యాచ్ ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరగనుండగా.. ఇప్పటికే ఆర్సీబీ వర్సెస్ కేకేఆర్ జట్లు మైదానానికి చేరుకుని ప్రాక్టీస్ సెషన్ ను మొదలు పెట్టేశాయి. అయితే ఈ మ్యాచ్‌కు ముందు ఇప్పుడు ఆర్సీబీ ప్లేయర్స్ చిక్కుల్లో పడే అవకాశం కనిపిస్తోంది. అందుకు కారణం బీసీసీఐ రూల్స్‌ను బెంగళూరు జట్టు ఆటగాళ్లు ఉల్లంఘించడమే.రీసెంట్‌గా బీసీసీఐ.. 10 పాయింట్లతో నియమావళిని రూపొందించి, ఆటగాళ్లు పాటించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. అందులో ఒకటి.. ఏ మ్యాచ్ కోసమైనా స్టేడియానికి జట్టు ఆటగాళ్లంతా ఒకే బస్సులో ప్రయాణించి, తిరిగి అదే బస్సులో అందరూ కలిసి వెళ్ళడం. ఎవరూ కూడా వ్యక్తిగత వాహనాల్లో ప్రయాణించకూడదు. ఐపీఎల్ టీమ్ క్రికెటర్స్ కు కూడా ఇదే వర్తిస్తుందని సమాచారం. కానీ తాజాగా జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్ లో అలా జరగలేదు.ఈ ప్రాక్టీస్ మ్యాచ్ లో కోహ్లీని చూసేందుకు జనం ఎగబడ్డారు. దీంతో అతడు మ్యాచ్ అయ్యాక బయటకు వెళ్లేందుకు కష్టపడాల్సి వచ్చింది. ఓ దశలో అతడు టీమ్ బస్ కాకుండా, వ్యక్తిగత కారులో మైదానం వీడుతాడని కూడా వార్తలు వచ్చాయి. కానీ విరాట్ చివరికి జట్టుతోనే కలిసి బస్సులో ప్రయాణించాడు. ఆ సమయంలో తన అభిమానులకు ఆటోగ్రాఫ్ లు కూడా ఇచ్చాడు. అయితే ఆర్సీబీ ప్లేయర్స్ కృనాల్ పాండ్య, భువనేశ్వర్ కుమార్, హెజిల్‌వుడ్ బీసీసీఐ రూల్స్ ను ఉల్లంఘించారని తెలిసింది. వాళ్లు తిరిగి బయలుదేరేటప్పుడు టీమ్ బస్సులో కాకుండా కారులో వెళ్లారట. ఇది కాస్త కెమెరా కంటికి చిక్కింది. దీంతో వీరిపై ఇప్పుడు బీసీసీఐ ఏమైనా చర్యలు తీసుకుంటుందా అని క్రికెట్ అభిమానుల మదిలో ప్రశ్నలు మెదులుతున్నాయి.



# ఘనంగా జరగనున్న ఐపీఎల్ ప్రారంభోత్సవం

### శ్రేయా ఘోషల్, దిశా పటానీ పాల్గొనే చాన్స్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 18వ ఎడిషన్ మార్చి 22న ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌కు ముందు ఐపీఎల్ ప్రారంభోత్సవాన్ని బీసీసీఐ గ్రాండ్‌గా నిర్వహించనుంది. ఈ ఓపెనింగ్ సెర్మనీలో పలువురు బాలీవుడ్ స్టార్స్ సందడి చేయనున్నారు. అలాగే సింగర్స్ తమ గాత్రంతో ఫ్యాన్స్‌ను అలరించనున్నారు.ప్రముఖ రాపర్ కరణ్ ఆజ్లా ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఓపెనింగ్ సెర్మనీలో సందడి చేయనున్నారని బుధవారమే (మార్చి 19న) తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఐపీఎల్ పోస్ట్ చేసింది. ఈ క్రమంలో పోస్టర్‌ను సైతం షేర్ చేసింది. "గొప్ప వైబ్ చెక్ కోసం సిద్ధంగా ఉండండి" అని పోస్ట్‌కు క్యాప్షన్ కూడా ఇచ్చింది. ప్రముఖ సింగర్ శ్రేయా ఘోషల్, బాలీవుడ్ నటి దిశా పటానీ కూడా ఐపీఎల్‌లో సందడి చేయనున్నారు. ఈ మేరకు ఇటీవలే ఐపీఎల్ తన ఎక్స్ హ్యాండిల్‌లో పోస్ట్ చేసింది. శ్రేయా ఘోషల్ ట్యూన్‌లను ఆస్వాదించడానికి సిద్ధమవ్వండని పేర్కొంది. "టాటా ఐపీఎల్ 18వ సీజన్ ప్రారంభోత్సవంలో శ్రేయా ఘోషల్ వేదికపైకి వచ్చినప్పుడు, ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా సింఫొనీ కోసం మిమ్మల్ని మీరు సిద్ధం చేసుకోండి!" అని పోస్ట్‌లో రాసుకొచ్చింది.బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దిశా పటానీ కూడా ఐపీఎల్ ఓపెనింగ్ సెర్మనీలో సందడి చేయనున్నారు. ఈ విషయాన్ని ఐపీఎల్ తన ఎక్స్ హ్యాండిల్ ద్వారా ధ్రువీకరిస్తూ పోస్ట్ చేసింది. 'ఐపీఎల్ 18వ ఎడిషన్ ను గత సీజన్ కంటే గ్రాండ్‌గా జరుపుకోవాలి. వేదికను ఊపేయడానికి దిశా పటానీ కంటే మంచి వ్యక్తి ఎవరు? టాటా ఐపీఎల్ 18 ప్రారంభోత్సవ వేడుకను మిస్ అవ్వకండి.' అని రాసుకొచ్చింది.

# మరో కొత్త అవతారమెత్తనున్న కేన్ మామ

### కామెంటేటర్ గా సందడి చేసే అవకాశం

**ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అనగానే వార్నర్ తో పాటు టక్కున గుర్తొచ్చే పేరు కేన్ విలియమ్సన్. అయితే విలియమ్సన్.. ఐపీఎల్ 2025 మెగా ఆక్షన్‌లో అన్‌సోల్డ్‌గా మిగిలిపోయిన సంగతి తెలిసిందే. దీంతో తెలుగు క్రికెట్ అభిమానులంతా నిరాశ వ్యక్తం చేశారు. అయితే ఇప్పుడు అతడు అన్ సోల్డ్‌గా మిగిలిపోయినప్పటికీ.. 18వ సీజన్ లో సందడి చేసేందుకు సిద్ధం కానున్నాడు.అయితే ఈ సారి ఆటగాడిగా కాకుండా, కేన్ మామ మరో కొత్త అవతారమెత్తనున్నాడు.**

కామెంటేటర్ గా క్రికెట్ అభిమానులకు కనిపించనున్నాడు. ఈ విషయాన్ని బ్రాడ్ కాస్టర్ స్టార్ స్పోర్ట్స్ అనౌన్స్ చేసింది. తాజాగా స్టార్ స్టడెడ్ కామెంటేటరీ ప్యానెల్ ను ప్రకటించింది స్టార్ స్పోర్ట్స్. ఇందులో కేన్ విలియమ్సన్ పేరు కూడా ఉండటం విశేషం. కాగా, కేన్ విలియమ్సన్.. రెండు సార్లు ఐపీఎల్ విన్నింగ్ టీమ్ లో భాగస్వామిగా ఉన్నాడు. 2016లో డేవిడ్ వార్నర్ నాయకత్వంలో గెలిచిన సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టులో ఉండగా.. 2022లో ట్రోఫీని ముద్దాడిన గుజరాత్ టైటాన్స్ టీమ్ లో ఉన్నాడు. వీరేంద్ర సెహ్వాగ్, శిఖర్ ధావన్, హర్భజన్ సింగ్, అనిల్ కుంబ్లే, సురేశ్ రైనా, కేన్ విలియమ్సన్, ఏబీ డివిలియర్స్, ఆరోన్ ఫించ్, రాబిన్ ఉతప్ప, అంబటి రాయుడు, మహ్మద్ కైఫ్, పీయూష్ చావ్లా, సునీల్ గావస్కర్, నవజ్యోత్ సింగ్ సిద్ధూ, ఆకాశ్ చోప్రా, సంజయ్ మంజ్రేకర్ చోప్రా, మైఖేల్ క్లార్క్, మ్యాథ్యూ హేడెన్, మార్క్ బౌచర్, ఆర్పీ సింగ్, షేన్ వాట్సన్, సంజయ్ బంగర్, వరుణ్ ఆరోన్, ప్రజ్ఞాన్ ఓజా, అజయ్ జడేజా.

# తెలుగు రాష్ట్రాల్లో ఫ్యాన్ పార్క్

## ఐపీఎల్ 2025 సీజన్ కోసం ఏర్పాటు

క్రికెట్ అభిమానులకు కిక్ ఇచ్చే సమయం రానే వచ్చింది. శనివారం నుంచి ప్రతి రోజూ పండగే. రోజంతా అవే ఊసులు. ఆఫీస్ కాంటీనుల్లో బస్టాపుల్లో, సెలూన్ షాపుల్లో ఎక్కడ చూసినా ఇదే డిస్కషన్. సోషల్ మీడియాలో సరే సరే. దీన్ని మరింతగా జనాల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది బీసీసీఐ. అందుకే ప్రత్యేకంగా దేశవ్యాప్తంగా ఫ్యాన్ పార్క్‌లు ఏర్పాటు చేస్తోంది. ఈసారి ఐపీఎల్ ఫ్యాన్ పార్క్‌లను 23 రాష్ట్రాల్లోని 50 నగరాల్లో ఏర్పాటు చేయనున్నారు. %భూా% 2025 ఎడిషన్ మార్చి 22 ప్రారంభమై మే 25 వరకు సాగనుంది. ఈ మ్యాచ్‌లు జరిగే పది వారాల పాటు ఈ ఫ్యాన్ పార్క్‌లు క్రికెట్ అభిమానులను అలరించనున్నాయి. ఈశాన్యంలోని టిన్సుకియా (అస్సాం) నుంచి దక్షిణాన కొచ్చి (కేరళ) వరకు, ఉత్తరాన అమృత్సర్ (పంజాబ్) నుంచి పశ్చిమాన గోవా వరకు ఫ్యాన్స్ పార్క్‌లు ఏర్పాటు చేసింది. ఈ ఫ్యాన్ పార్కుల్లో మ్యాచ్‌ను ప్రత్యక్ష ప్రసారంతోపాటు అనేక ఎంటర్‌టైన్మెంట్ ఈవెంట్స్ ఆకట్టుకోనున్నాయి. సంగీతం, వినోదం, ఫుడ్ కోర్టులు, పిల్లల ఆట జోన్, వర్చువల్ బ్యాటింగ్ జోన్, నెట్స్ ద్వారా బౌలింగ్, ఫేస్-పెయింటింగ్ జోన్‌లు, రెప్లికా డగౌట్‌లు, చీర్-ఓ-మీటర్, 360 డిగ్రీల ఫోటోసహా ఫుల్ ప్యాక్‌తో ఈ ఫ్యాన్‌ప్యార్కులు సిద్ధమయ్యాయి. తొలిసారిగా 2015లో ఈ ఫ్యాన్ పార్క్ కాన్సెప్టును ప్రారంభించారు. అప్పటి నుంచి క్రికెట్ అభిమానులకు అనేక అనుభూతులు పంచుతోంది. దేశంలోని ప్రతి మూలకు ఐపీఎల్ థ్రిల్‌ను తీసుకెళ్లడంలో విజయం సాధించింది. దీన్ని మరింత దూరం తీసుకెళ్లేందుకు ఇప్పుడు మరిన్ని నగరాల్లో విస్తరించింది. ఈ సీజన్‌లో మొదటి ఫ్యాన్ పార్క్‌లు రోహ్‌తక్ (హర్యానా), బికనీర్ (రాజస్థాన్), గ్యాంగ్‌టక్ (సిక్కిం), కొచ్చి (కేరళ), కోయంబత్తూర్ (తమిళనాడు)లలో ప్రారంభమవుతాయి. వారాంతంలో వివిధ రాష్ట్రాల్లోని నగరాల్లో ఈ ఫ్యాన్ పార్క్‌లు ఏర్పాటు చేయనున్నారు. ఎక్కువ మంది అభిమానులతో ఎంగేజ్ అయ్యేలా వీటిని ఏర్పాటు చేస్తున్నారు. తొలిసారిగా ఈ సీజన్‌లో ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడలో ఫ్యాన్ పార్క్ ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఉంది. ఇప్పుడు మరొకటి యాడ్ చేశారు. తెలంగాణలో చూసుకుంటే రెండు ప్రాంతాల్లో ఈ ఫ్యాన్ పార్క్‌లు ఉన్నాయి. ఒకటి నిజామాబాద్‌లో ఉంటే రెండోది వరంగల్‌లో ఉంది. దిమాపూర్ (నాగాలాండ్), కారైకల్ (పుదుచ్చేరి), మంభుం, పురులియా (పశ్చిమ బెంగాల్), రోహ్‌తక్, టిన్సుకియాలలో కూడా తొలిసారి ఐపీఎల్ ఫ్యాన్ పార్క్‌లు ఏర్పాటు చేస్తున్నారు. "ఐపీఎల్ టోర్నమెంట్‌ను భారతదేశంలోని ప్రతి అభిమానికి చేరువ చేసేందుకు %భూా% ఫ్యాన్ పార్కులదే కీలకపాత్ర" అని %భూా% ఛైర్మన్ అరుణ్ సింగ్ ధుమాల్ అన్నారు. దీన్ని వివిధ ప్రాంతాల్లో అచ్చం స్టేడియం అనుభూతి ఇచ్చేలా వీటిని రూపొందించామన్నారు. అక్కడు వచ్చిన అభిమానులు స్టేడియంలో ఉన్న ఫీలింగ్ కలిగించడమే తమ లక్ష్యమని అని అన్నారు. దీని వల్ల దేశవ్యాప్తంగా క్రికెట్ అభిమానులతో ఐపీఎల్ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుంది అభిప్రాయపడ్డారు. గౌరవ కార్యదర్శి దేవజిత్ సైకియా మాట్లాడుతూ... "%భూా% ఫ్యాన్ పార్కులను స్టేడియంలకు మించి అభిమానులను ఆకట్టుకునే చేయాలనే మా నిబద్ధతను నిదర్శనం. 2015లో ప్రారంభించినప్పటి నుంచి లక్షల మంది అభిమానులకు %భూా% థ్రిల్ అందించింది, మరపురాని అనుభవాలు కలిగించింది. ఈ సారి షెడ్యూల్ 50 నగరాలను కవర్ చేస్తున్నాం. %భూా% అనుభవాన్ని మరింత మంది అభిమానుల వద్దకు తీసుకెళ్లడానికి ఉత్సాహంగా ఉన్నాం. క్రికెట్ స్ఫూర్తి, %భూా% మాయాజాలం దేశంలోని ప్రతి మూలకు చేరుకుంటుందని ఆశిస్తున్నాన." అని తెలిపారు.








# నా హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది

బుధవారం (మార్చి 19, 2025) మెగాస్టార్ కీర్తి కిరీటంలో మరో కలికితురాయి చేరింది. యుకె పార్లమెంట్‌లో హౌస్ అ... కామన్స్‌లోని కొందరు పార్లమెంట్ సభ్యులు,మంత్రులు, అండర్ సెక్రటరీ లు, దౌత్యవేత్తలు మెగాస్టార్ చిరంజీవి ని సత్కరించారు. అదే సమయంలో, ఆయనకు బ్రిడ్జి ఇండియా అనే ప్రఖ్యాత యూకేకి చెందిన సంస్థ నుంచి సాంస్కృతిక నాయకత్వం వహిస్తూ ఆయన చేసిన ప్రజాసేవకు గానూ జీవిత సాఫల్య పురస్కారం అందుకున్నారు. బ్రిడ్జి ఇండియా సంస్థ ఒక వ్యక్తికి జీవిత సాఫల్య పురస్కారాన్ని అందజేయడం ఇదే మొదటిసారి కావడం విశేషం. అలాంటి అరుదైన సందర్భంలో చిరంజీవి కి ఆ అవార్డు రావడం నిజంగా ఎంతో ప్రత్యేకమే కాదు.. అసాధారణ గౌరవం కూడా.

ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి తన సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ... ''హౌస్ ఆఫ్ కామన్స్ – యుకె పార్లమెంట్‌లోని కొందరు పార్లమెంట్ సభ్యులు, మంత్రులు, అండర్ సెక్రటరీ లు, దౌత్యవేత్తల చే గౌరవించబడటం గౌరవంగా భావిస్తున్నాను. నా హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది. ఈ క్రమంలో సభ్యులు నాపై గౌరవ భావాన్ని చూపిస్తూ మాట్లాడిన మాటలకు నేను ధన్యుడిని. బ్రిడ్జి ఇండియా బృందం నుండి జీవిత సాఫల్య పురస్కారం అందుకోవటం నన్నెంతగానో ఉత్సాహప రిచింది'' అంటూ చిరంజీవి తనకు దక్కిన ప్రత్యేక గుర్తింపు కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ గౌరవం తనను మరింత ఉత్సాహంగా పనిచేయడానికి ప్రేరేపిస్తుం దని చెబుతూ మెగాస్టార్ చిరంజీవి ఇలా పేర్కొన్నారు. ''మాటలు సరిపోవు. అద్భుతమైన ప్రేమాభిమానాలను చూపించే అభిమానులు, రక్త దాతలు , నా సినీ కుటుంబం, శ్రేయోభిలాషులు, స్నేహితులు, నా కుటుంబ సభ్యులు అందరూ నా ప్రయాణంలో ఎంతగానో సహకరించిన వారు, నేను మానవతా దృక్పథంతో చేపట్టిన కార్యక్రమాల్లో పాల్గొన్న వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ గౌరవం నన్ను మరింత ఉత్సాహంతో పని చేయడానికి ప్రేరేపిస్తుంది. నాపై మీ కున్న ప్రేమ, అభిమానాన్ని చూపిస్తూ అందరూ ఎన్నో అభినందన సందేశాల ను పంపారు. వారందరికీ ప్రేమతో ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను'' అన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, దౌత్యవేత్త లతో సహా అనేక ప్రముఖ వ్యక్తులు హాజరయ్యారు. చిరంజీవి వారందరికీ సోషల్ మీడియా ద్వారా తన కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో హాజరైన వారిలో సర్ స్టీఫెన్ టిమ్స్ (సామాజిక భద్రత, వైకల్యం కోసం రాష్ట్ర మంత్రి), నవేందు మిశ్రా (స్టాక్‌పోర్ట్ నుంచి లేబర్ పార్టీ ఎంపీ), సోజన్ జోసెఫ్ (ఆష్‌ఫోర్డ్ నుంచి లేబర్ పార్టీ ఎంపీ), డేవిడ్ పింటో (హెండన్ నుంచి లేబర్ పార్టీ ఎంపీ), ఉమా కుమారన్ (స్ట్రాట్‌ఫోర్డ్, బో నుండి లేబర్ పార్టీ ఎంపీ), గురిందర్ సింగ్ జోసన్ (స్మెత్‌విక్ నుండి లేబర్ పార్టీ ఎంపీ), బగ్గీ షంకర్ లేదా భగత్ సింగ్ షంకర్ (డెర్బీ సౌత్ నుండి లేబర్ పార్టీ ఎంపీ), డానీ బీల్స్ (అక్స్‌బ్రిడ్జ్ నుంచి లేబర్ పార్టీ ఎంపీ), డీడ్రే కాస్టిగన్ (ఈలింగ్ సౌత్‌ఆల్ నుంచి లేబర్ పార్టీ ఎంపీ), లార్డ్ సహోతా (లైఫ్ పీర్ నుంచి లేబర్ పార్టీ ఎంపీ), బాబ్ బ్లాక్‌మన్ (సీబీఈ – కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ బ్రిటిష్ ఎంపైర్, పద్మశ్రీ అవార్డీ), వీరేందర్ శర్మ (ఈలింగ్ సౌత్‌ఆల్ నుంచి మాజీ లేబర్ పార్టీ ఎంపీ, ఆల్ పార్టీ పార్లమెంటరీ గ్రూప్ ఆన్ ఇండియా మాజీ చైర్మన్ ), ఉదయ్ నాగరాజు (నార్త్ బెడ్‌ఫోర్డ్‌షైర్ నుండి లేబర్ పార్టీ ఎంపీ), గారెత్ విన్ ఓవెన్ (తెలుగు రాష్ట్రాలకు యుకె డిప్యూటీ హై కమిషనర్). సీమా మల్హోత్రా (సమానత్వం, వలసలు & పౌరసత్వం కోసం అండర్ సెక్రటరీ ఆఫ్ స్టేట్) కూడా చిరంజీవి తో సంభాషించి ఆయనను అభినందించారు. చిరంజీవి బ్రిడ్జ్ ఇండియా నుండి ప్రతీక్ దత్తాని, అమన్ ధిల్లాన్‌లకు కూడా తన హృదయ పూర్వక కృతజ్ఞతలను తెలిపారు.

## 'జాక్-కొంచెం క్రాక్' సినిమాలో నవ్విస్తూనే బాధ్యతతో ఉండే పాత్రలో కనిపిస్తాను - హీరో సిద్ధు జొన్నలగడ్డ

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'జాక్ – కొంచెం క్రాక్'. వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటించారు. ఈ మూవీ ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఇప్పటికే రిలీజ్ చేసిన పాటలు, టీజర్ సినిమా మీద పాజిటివ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. తాజాగా ఈ చిత్రం నుంచి కిస్ అంటూ సాగే రొమాంటిక్ సాంగ్‌ను మేకర్స్ గురువారం రోజున విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన ప్రెస్ మీట్‌లో



పాటల రచయిత సనారె మాట్లాడుతూ ''శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌లో పాట రాయటం చాలా ఆనందంగా ఉంది. ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ భాస్కర్ గారికి, మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలిగారికి, నిర్మాతలు బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్, పాటను పాడిన వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు'' అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి మాట్లాడుతూ ''నాకు ఈ సినిమాలో వర్క్ చేసే అవకాశం ఇచ్చిన బొమ్మరిల్లు భాస్కర్ గారికి థాంక్స్. ఇద్దరు సెల్ఫ్ మేడ్ స్టార్స్ తో ఈ సినిమాలో వర్క్ చేసే అవకాశం నాకు కలిగింది. నిర్మాతలు బాపినీడు, బివిఎస్ఎన్ ప్రసాద్ గారికి థాంక్స్'' అన్నారు.

నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ ''సిద్ధు యూత్‌లోనే కాదు.. అన్నీ ఏజ్‌ల వారికి స్టార్ బాయ్‌గా మారారు. 'జాక్' సినిమాను భాస్కర్ చాలా చక్కగా హ్యాండిల్ చేశాడు. గ్యారంటీగా మంచి సినిమా అవుతుందని భావిస్తున్నాను'' అన్నారు. హీరోయిన్ వైష్ణవి చైతన్య మాట్లాడుతూ ''ఇంత మంచి పాటను రాసిన సనారెకి థాంక్స్. యూత్‌కి కనెక్ట్ అయ్యేలా పాటను రాశారు. ఇంత మంచి ట్యూన్ ను అందించిన సురేష్ గారికి. డైరెక్టర్ భాస్కర్ గారికి థాంక్స్. ఏప్రిల్ 10న మా జాక్ మూవీ థియేటర్స్ లోకి వస్తుంది. మీకు సినిమా నచ్చుతుందని ఆశిస్తున్నాను'' అన్నారు.

హీరో సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ ''మూవీకి 'జాక్ – కొంచెం క్రాక్' అనే టైటిల్ పెట్టటానికి కారణం.. రైమింగ్ తో పాటు హీరో క్యారక్టరైజేషన్. సినిమా చూస్తే అర్థమవుతుంది. ప్రతి మనిషి లైఫ్ లో ఓ గోల్ ఉంటుంది. అయితే ఏ పని చేస్తున్నామనే దాంతో పాటు ఆ పనిని మనం ఎలా చేస్తున్నామ నేది కూడా చాలా ఇంపార్టెంట్. ఓ పనిని ఇలానే ఎందుకు చేయాలి.. మరోలా నేను చేస్తానని కొందరు అంటుంటారు. అలాంటి వాడిని చూస్తే మనం క్రాక్ అంటుంటాం. అందుకనే ఈ టైటిల్ పెట్టాం. హీరో క్యారెక్టరైజేషన్ గురించి భాస్కర్ గారు చెప్పగానే నచ్చి సినిమా చేయటానికి ఒప్పుకున్నాను. నేను కూడా రైటర్‌ని కాబట్టి కొన్ని ఇన్‌పుట్స్ ఇచ్చాను.. దాన్ని భాస్కర్‌గారు ఆయన కథకు అనుగుణంగా డెవలప్ చేశారు. ప్రేక్షకులను నవ్విస్తూనే రెస్పాన్సిబుల్‌తో ఉండే పాత్రలో కనిపిస్తాను. ఏప్రిల్ 10న మూవీ రిలీజ్ అవుతుంది'' అన్నారు.

## HIT: ది థర్డ్ కేస్ ఫస్ట్ సింగిల్ ప్రేమ వెల్లువ మార్చి 24న రిలీజ్

'HIT: ది థర్డ్ కేస్' మేకర్స్ ఫస్ట్ సింగిల్ ప్రేమ వెల్లువ రిలీజ్ ని అనౌన్స్ చేయడంతో ఎక్సయిట్మెంట్ మరింతగా పెరిగింది. ఫస్ట్ సింగిల్ ప్రేమ వెల్లువ మార్చి 24న విడుదల కానుంది. ఈ రొమాంటిక్ ట్రాక్ నాని, శ్రీనిధి శెట్టి మధ్య బ్యూటీఫుల్ కెమిస్ట్రీని ప్రజెంట్ చేస్తోంది. ఇది అభిమానులకు సినిమా ఇంటెన్స్ క్రైమ్ థ్రిల్లర్ నెరేటివ్ కి రిఫ్రెషింగ్ ని అందిస్తుంది

ఫస్ట్ సింగిల్ బ్యూటీఫుల్ మెలోడిగా ఉంటుందని హామీ ఇస్తుంది, మిక్కీ జె మేయర్ కంపోజిషన్ పాత్రల అందంగా క్యాప్చర్ చేయనుంది. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రం అత్యంత విజయవంతమైన HIT ఫ్రాంచైజీలో మూడవ భాగం, టీజర్ , పోస్టర్‌లు సినిమాపై భారీ బజ్ ని క్రియేట్ చేశాయి.

సాను జాన్ వర్గీస్ డీవోపీగా పని చేస్తుండగా, కార్తీక శ్రీనివాస్ ఆర్. ఎడిటర్, శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. వాల్ పోస్టర్ సినిమా, నాని యునానిమస్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రశాంతి తిపిర్నేని నిర్మించిన హిట్: థర్డ్ కేస్ మే 1న విడుదల కానుంది.



## 'L2E: ఎంపురాన్' మరచిపోలేని జర్నీ..
# సినిమాలో ఓ మ్యాజిక్ ఉంది

మలయాళ సూపర్‌స్టార్, కంప్లీట్ యాక్టర్ మోహన్‌లాల్, పృథ్వీరాజ్ సుకుమార్ కాంబోలో తెరకెక్కిన భారీ చిత్రం 'L2E: ఎంపురాన్'. చిత్రాన్ని ఆశీర్వాద్ సినిమాస్, శ్రీ గోకులం మూవీస్ బ్యానర్లపై ఆంటోనీ పెరుంబవూర్, గోకులం గోపాలన్ నిర్మించారు. మురళీ గోపి కథను అందించారు. ఈ మూవీ ప్రపంచ వ్యాప్తంగా మార్చి 27న మలయాళంతో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ అవుతుంది. ఈ క్రమంలో గురువారం ఈ సినిమా ట్రైలర్‌ను ఐమ్యాక్స్ ఫార్మేట్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ... కంప్లీట్ యాక్టర్ మోహన్ లాల్ మాట్లాడుతూ '' 'L2E: ఎంపురాన్' జర్నీ అనేది మరచిపోలేని అనుభవం. ఇలాంటి పాన్ ఇండియా సినిమాను రూపొందించటానికి మా ప్రయాణం ఏడేళ్లుగా కొనసాగుతోంది. 'L2E: ఎంపురాన్' వంటి భారీ చిత్రాన్ని గొప్పగా తెరకెక్కించార పృథ్వీరాజ్. తనకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెబుతున్నాను. దీన్ని సినిమా అని చెప్పటం కంటే మా చెమట, రక్తం అని చెప్పొచ్చు. ఇదొక ట్రయాలజీ మూవీ. అందులో ఇప్పటికే లూసిఫర్ సినిమా వచ్చింది. మార్చి 27న 'L2E: ఎంపురాన్' రానుంది. మరో సినిమాను రూపొందించాల్సి ఉంది. సినిమానే మాట్లాడుతుంది. సముద్రంలాంటి సినిమాను రూపొందించాలని అనుకున్నాం. అది దీంతో నేరవేరింది. మనం నమ్మశక్యం కానీ గొప్ప సినిమాలను రూపొందించగలం. మలయాళ సినీ ఇండస్ట్రీ వస్తోన్న తొలి ఐమ్యాక్స్ ఫార్మేట్ మూవీ ఇది. సినిమాకు వస్తోన్న రెస్పాన్స్ చూస్తుంటే ఆశ్చర్యమేస్తుంది. ఈ మూవీలో మ్యాజిక్ ఉంది. ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా సినిమాను చూడటానికి ఎదురు చూస్తున్నారు. ఈ సినిమాను ఆడియెన్స్‌తో కలిసి చూడాలనుకుంటు న్నాను'' అన్నారు. డైరెక్టర్ పృథ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ ''డైరెక్టర్‌గా ఓ సినిమాను తెరకెక్కించటం అనేది సాధారణమైన విషయం కాదు. చాలా పని ఉంటుంది. చాలా నిర్ణయాలను తీసుకోవాల్సి ఉంటుంది. మరి ముఖ్యంగా 'L2E: ఎంపురాన్' వంటి సినిమాలను చేయటం మామూలు విషయం కాదు. లూసిఫర్ చిత్రాన్ని మూడు భాగాలుగా రూపొందించాలను కున్నప్పుడు తొలి భాగం మంచి విజయాన్ని సాధించింది. రెండో భాగానికి సంబంధించిన ఆలోచన మాత్రమే నా మదిలో ఉండింది. దీన్ని కేవలం ఓ మలయాళం సినిమాగా రూపొందించాలనుకోవటం ఛాలెంజింగ్‌గా ఉండింది. కథకు కావాల్సిన కాన్వాస్,సినిమాకు అవసరమైన స్కేల్ అసాధారణంగా ఉండింది. 2022లో మోహన్ లాల్ గారిని ఆయన ఆఫీసులో కలిసి తొలిసారి 'L2E: ఎంపురాన్'కు సంబంధించిన నెరేషన్ ఇచ్చాను. ఆ సమయంలో ఇది జరిగే ఛాన్సులు సగం మాత్రమే ఉన్నాయని నా మనసులో ఆలోచనగా ఉండింది. అయితే మోహన్ లాల్ గారు కథ విని, చాలా బావుంది. ఈ సినిమాను మనం చేస్తున్నాం అన్నారు. ఆ నమ్మకమే నన్ను ఇంత వరకు నడిపించింది. నిర్మాతలు ఆంటోనీ పెరుంబవూర్, గోకులం గోపాలన్ మాకు అండగా నిలిచారు. మా కథను నమ్మి అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మించారు. దేశంలోనే టాప్ డిస్ట్రిబ్యూటర్ అయిన అనీల్ తడాని ముందుకు వచ్చారు. దాని వల్లే ఈ సినిమాను ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులకు గొప్పగా చూపించే అవకాశం కలిగింది. తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని దిల్‌రాజుకు చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ విడుదల చేస్తుండగా ..కర్ణాటకలో ప్రముఖ సంస్థ హోంబలే ఫిల్మ్స్ రిలీజ్ చేస్తోంది. తమిళ నాడులో గోకులం గోపాలన్ కి చెందిన శ్రీ గోకులం మూవీస్ ద్వారా విడుదల చేస్తున్నాం. అద్భుతమైన నటీనటులు, సాంకేతిక బృందం నాకు అండగా నిలబడింది. అందువల్లనే ఈ సినిమాను అనుకున్న దానికంటే గొప్పగా చిత్రీకరించాం. ఈ కార్యక్రమంలో ఏఏ ఫిల్మ్స్ అధినేత అనీల్ తడాని, నిర్మాత గోకులం గోపాలన్, ఇంద్రజీత్, రైటర్ మురళీ గోపి, మంజు వారియర్ తదితరులు పాల్గొన్నారు.



## టర్కిష్ ఐస్‌క్రీమ్ వెండర్‌కు చుక్కలు చూపించిన కీర్తిసురేష్



టర్కిష్ ఐస్‌క్రీమ్ వెండర్లు గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఇండియాలో ప్రతి షాపింగ్ మాల్‌లో లేదా మెట్రో సిటీలలోని విధులలో కనిపిస్తుంటారు. కేవలం ఐస్‌క్రీమ్ అమ్మడం మాత్రమే కాదు, కస్టమర్లతో ఐస్‌క్రీమ్ ఇవ్వకుండా ఒక ఆట ఆడుకుంటారు. ఐస్‌క్రీమ్ కోన్‌ను కస్టమర్‌కు ఇచ్చేలా చేసి, చివరి క్షణంలో దాన్ని తిరిగి లాగేసుకుంటారు. ఐస్‌క్రీమ్‌ను పైకి ఎత్తడం, తిప్పడం, లేదా కోన్‌ను ఖాళీగా ఇచ్చి ఆశ్చర్యపరచడం వంటివి చాలా వరకు వీడియోలలో చూసే ఉంటాము. అయితే టర్కిష్ ఐస్‌క్రీమ్ తిందాం అని షాప్‌కి వెళ్లిన స్టార్ నటి కీర్తి సురేష్‌ని చాలాసేపు ఆటపట్టించాడు ఒక ఐస్‌క్రీమ్ వెండర్. ఐస్‌క్రీమ్ ఇచ్చినట్లే ఇచ్చి తీసుకోవడం. మళ్లీ కోన్ కీర్తి సురేశ్ చేతిలో పెట్టడం చేశాడు. చివరగా కీర్తి చేతిలో ఐస్‌క్రీమ్ పెట్టాడు. అయితే ఐస్‌క్రీమ్ ఇచ్చిన అనంతరం అసలు ఆటను చూపించింది కీర్తి సురేష్. తన వద్ద ఉన్న డబ్బులను తీసుకోమంటూ వాళ్లు వాడిన ట్రిక్ వారిమీదే ప్రయోగించింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

## 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' నుంచి రొమాంటిక్ మెలోడీ సాంగ్

టీవీ యాంకర్ టర్న్డ్ హీరో ప్రదీప్ మాచిరాజు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' వేసవిలో వన్



ఆఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ గా ఏప్రిల్ 11న థియేటర్లలోకి రావడానికి సిద్ధంగా ఉంది. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెడ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ & మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. ఈ రోజు మేకర్స్ థర్డ్ సింగిల్ మొదటిటి చినుకు సాంగ్ రిలీజ్ చేశారు. రధన్ స్వరపరిచిన ఈ రొమాంటిక్ మెలోడీ అద్భుతమైన గ్రామీణ నేపథ్యంలో తొలి ప్రేమలోని అమాయకత్వం మ్యాజిక్ అందంగా చిత్రీకరిస్తుంది. ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ రాసిన సాహిత్యం అద్భుతంగా వుంది. సిద్ శ్రీరామ్ తన మెస్మరైజింగ్ వోకల్స్ తో ట్రాక్ ని నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్ళారు. ప్రదీప్ దీపికల కెమిస్ట్రీ, ఆన్–స్క్రీన్ ప్రేమకథ అద్భుతంగా ప్రజెంట్ చేసింది. కొరియోగ్రాఫర్ విశ్వ రఘు వారి ప్రేమకథను బ్యూటీ ఫుల్ డ్యాన్స్ మూమెంట్స్ చిత్రీకరించారు. ప్రదీప్ తొలి చిత్రం లాగా నే, అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి విడుదలకు ముందే మ్యూజికల్ హిట్‌గా సంచల నాలు సృష్టి స్తోంది.

## "28°C" నుంచి 'చెలియా చెలియా..' లిరికల్ సాంగ్ రిలీజ్

"పొలిమేర" చిత్రం విజయంతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు డా. అనిల్ విశ్వనాథ్. ఆయన దర్శకత్వం వహించిన మొదటి సినిమా "28°C" ఈ నెల 28న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఎమోషనల్ గా సాగే అద్భుతమైన ప్రేమ కథతో తెరకెక్కిన ఈ చిత్రంలో నవీన్ చంద్ర హీరోగా నటించగా..షాలినీ వడ్నికట్టి హీరోయిన్ గా కనిపించనుంది. "28°C" చిత్రాన్ని వీరాంజనేయ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ప్రొడ్యూసర్ సాయి అభిషేక్ నిర్మిస్తున్నారు. ఈ రోజు ఈ సినిమా నుంచి 'చెలియా చెలియా..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు.

'చెలియా చెలియా..' లిరికల్ సాంగ్ ను మ్యూజిక్ డైరెక్టర్ శ్రావణ్ భరద్వాజ్ బ్యూటిఫుల్ గా కంపోజ్ చేయగా...కిట్టు విస్సాప్రగడ మంచి లిరిక్స్ అందించారు. సింగర్ రేవంత్ ఆకట్టుకునేలా పాడారు. 'చెలియా చెలియా..' పాట ఎలా ఉందో చూస్తే – 'నీ నగుమోము కనులారా, చూస్తుంటే క్షణమైనా, కనురెప్ప వాలేనా, నా కనుసైగ నీ వెనకా, వెంటాడే మౌనంగా, వేచిందే నువు రాక, ఊహలలో ఊరిస్తూ, దాగినది చాలుగా, ఊరటగా నా ఎదురు నా జతగా రా, చెలియా చెలియా నిన్ను చూడంగ, చెలియా చెలియా కనులు చాలవుగా..' అంటూ మంచి లవ్ ఫీల్ తో సాగుతుందీ పాట.

మనసును తాకే భావోద్వేగాలతో ఆద్యంతం సాగే అద్భుతమైన ప్రేమ కథా మూవీ ఇదని చిత్ర దర్శకుడు డా. అనిల్ విశ్వనాథ్ తెలిపారు.

ఈ చిత్రంతో హీరో నవీన్ చంద్ర మరోసారి ఎమోషనల్ ప్రేమకథలో తన నటనతో ఆకట్టుకోబోతున్నాడు. లవ్ స్టోరీ మూవీలో ఉండాల్సిన అన్ని ఎమోషన్స్ తో "28°C" సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. టెంపరేచర్ కథలో ఎంత కీ రోల్ ప్లే చేస్తుంది అనేది, ఒక డిఫరెంట్ స్టోరీ స్క్రీన్ ప్లేతో ఈ సినిమా తెరకెక్కింది. "28°C" సినిమా అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణ పొందుతుందని మేకర్స్ నమ్మకంతో ఉన్నారు.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756